సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 22 మార్చి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 150
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. అష్టమి రా.12.34, మూల రా.11.07, వర్జ్యం ఉ.7.54 నుంచి
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.22 నుంచి 7.56 వరకు

## బొగ్గు నిల్వలతో
# భారత్ వృద్ధి

- 1-బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడంపై పిఎం అభినందనలు
- బొగ్గు దొంగతనాలను నిలువరించడం వల్లే ఉత్పత్తి పెరిగింది
- కోల్ ఇండియా నిరంతర కృషి బహు ప్రశంసనీయం
- సమాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ

*చరిత్రలో ఒక మైలురాయిని సృష్టిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారతదేశం రికార్డు స్థాయిలో 1-బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని దాటిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం 10 రోజులు మాత్రమే మిగిలి ఉందని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది.*



6లో

## సహాయక చర్యలు అందించాలి
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



3లో

## ఆనందోత్సహాలతో
# కశ్మీర్



6లో

- కశ్మీర్‌లో ఇప్పుడు సినిమాహాళ్లు నిండుతున్నాయి
- కేంద్ర హోంమంత్రి షా

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5లో

- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు
- సూచీలపై ఐటీ రంగంలోని షేర్ల అమ్మకాల ఒత్తిడి
- ఆచితూచి వ్యవహరిస్తున్న ఇన్వెస్టర్లు

## నాబార్డ్ చైర్మన్‌తో
# రేవంత్‌రెడ్డి భేటీ



2లో

- ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ
- ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని కోరిన సీఎం రేవంత్

## రేవంత్‌తో హరీష్‌రావు భేటీ

- భేటీలో సీతాఫలమండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంపై చర్చ
- కేసీఆర్ కేటాయించిన పనులను రేవంత్ ప్రభుత్వం అర్థాంతరంగా ఆపేసిందని చెప్పిన హరీష్‌రావు



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కాంగ్రెస్ పార్టీది
# త్యాగాల చరిత్ర

- ఢిల్లీ వ్యాపారాలు మాకు తెలియవు
- కరప్షన్‌కి కేర్ ఆఫ్ అడ్రస్ బిఆర్ఎస్
- కవిత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క



2లో

*సీఎం రాష్ట్రం పరువు తీస్తున్నారని శాసనమండలిలో కవిత చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క. రాష్ట్ర పరువు తీసింది ఎవరు? మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టిఆర్ఎస్.*

## కేంద్రం తెలంగాణపై విరుద్ధంగా
# వ్యవహరిస్తోంది



3లో

- తెలంగాణ పట్ల కేంద్రానిది సవతితల్లి ప్రేమ
- నిధుల కేటాయింపుల్లో కేంద్రం వివక్ష చూపుతోంది
- శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

సమామాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, నిధుల కేటాయింపుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం సవతితల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు.

## మూసీ ప్రక్షాళనకు
# నిధులు ఇవ్వండి

- మూసీ మురుగునీటి శుద్ధికి, తాగునీటి కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని పార్లమెంట్‌లో విజ్ఞప్తి
- దేశంలో అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్ గిరి
- కాలనీలు బస్తీలు వేగంగా విస్తరిస్తున్నాయి
- నీటి సమస్య తీవ్రంగా ఉంది పరిష్కరించండి
- పార్లమెంట్‌లో కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన ఎంపీ ఈటల



3లో

*మూసీ ప్రక్షాళనకి, మురుగునీటి శుద్ధికి, శుభ్రమైన తాగునీటి కోసం కేంద్రం నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్లమెంట్‌లో కోరారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు గ్రాంట్ల డిమాండ్లపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ, వేగవంతమైన పట్టణ విస్తరణతో, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయి.*

## అంతా ఇంతే!




సభకు మీరొస్తే గట్టిదా, మెత్తదా తెలిసేది సార్

## ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వ్యవసాయానికి
# అనుసంధానిస్తాం



3లో

- సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

*లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానించి సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో జర్మనీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఫెడరల్ మినిస్ట్రీ ఏషియా హెడ్ రెబెకా రిడ్డర్ ఆధ్వర్యంలో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.*

## ప్రజాపాలనలో బీసీలకు
# అన్యాయం

- ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ3,04,965 కోట్ల బడ్జెట్లో బీసీలకు ఇంత అన్యాయమా ?
- బీసీల బడ్జెట్ రూ.20 వేల కోట్లకు పెంచాలి
- ముఖ్యమంత్రికి లేఖ రాసిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



*బీసీల సంక్షేమానికి ఎన్నికల వాగ్దానానికి విరుద్ధంగా కేవలం రూ.11 వేల కోట్లు మాత్రమే కటాయిందారని దీనికి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రూ.20 వేలకు పెంచుతూ బడ్జెట్ సవరించాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం లేఖ రాశారు. ప్రస్తుతం దేటాయించిన 56 శాతం జనాభా గల బీసీలకు ఏ మూలకు సరిపోదని అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటులో బీసీలకు సంక్షేమానికి 1100 కోట్ల కేటాయించారు. ఇది రాష్ట్రంలోని 56 శాతం జనాభా గల బీసీలకు ఏ మూలకు సరిపోదు. దీనిని 20వేల కోట్లకు పెంచాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి.*

## వృక్షో రక్షతి రక్షిత ః

- చెట్టును మనం కాపాడితే... చెట్టు మనల్ని కాపాడుతుంది
- ఇది జగమెరిగిన సత్యం
- మంత్రి కొండా సురేఖ



2లో

ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా కేబీఆర్ పార్కుల్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా నేను చెట్ల సంరక్షణలో భాగస్వామ్యం అవడం చాలా సంతోషంగా ఉన్నది. మన సంస్కృతి, సాంప్రదాయంలోనే వృక్ష సంరక్షణ ఉన్నది. వృక్షో రక్షతి రక్షితః చెట్టును మనం కాపాడితే... చెట్టు మనల్ని కాపాడుతుంది. ఇది జగమెరిగిన సత్యం. అడవుల పరిరక్షణ ఆవశ్యకత అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో, జనంలో చైతన్యం రావాలని మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించి... ప్రతి ఏటా నిర్వహిస్తుంది.



# రేషన్ కార్డు దారులకు శుభవార్త

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండగలాంటి వార్త చెప్పింది. ఉగాది నుంచి రేషన్ షావులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షావుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షావుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంతడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్కార్డుదారుల్లో దాదావు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది.

# వృక్షో రక్షతి రక్షితః



● చెట్టును మనం కాపాడితే... చెట్టు మనల్ని కాపాడుతుంది
● ఇది జగమెరిగిన సత్యం ● మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా కేబీఆర్ పార్కుల్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు.
అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా నేను చెట్ల సంరక్షణలో భాగస్వామ్యం అవడం చాలా సంతోషంగా ఉన్నది. మన సంస్కృతి, సాంప్రదాయంలోనే వృక్ష సంరక్షణ ఉన్నది. వృక్షో రక్షతి రక్షితః చెట్టును మనం కాపాడితే... చెట్టు మనల్ని కాపాడుతుంది. ఇది జగమెరిగిన సత్యం. అడవుల పరిరక్షణ ఆవశ్యకత అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో, జనంలో చైతన్యం రావాలని మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించి... ప్రతి ఏటా నిర్వహిస్తుంది. పర్యావరణ పరిరక్షణ, జీవజాలం మనుగడకు అడవులే ఆధారం. జీవజాలానికి, వనాలకు విడదీయరాని సంబంధం ఉందని నా అభిప్రాయం
అడవులను ప్రజలు తమ స్వలాభం కోసం నాశనం చేస్తూ... తమ ఉనికిని తామే ప్రశ్నార్థకం చేసుకొంటున్నారు. ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే, మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించాలి మనమంతా. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడంలోనే అర్థవంతమైన జీవితం ఉన్నది. అడవుల ప్రాముఖ్యత, అడవులతో మనిషికి ఉన్న అనుబంధం, అడవుల సంరక్షణకు అనుసరించాల్సిన కార్యాచరణ ఈ సందర్భంగా మనమంతా గుర్తు చేసుకోవాలి.
అడవులను సంరక్షించుకోకపోతే తలెత్తే విపత్కర పరిస్థితులను అటవీ దినోత్సవం సందర్భంగా మనమంతా మననం చేసుకోవాలి. పట్టణీకరణ, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణం, పోడు వ్యవసాయం, గృహాల నిర్మాణం వంటి కారణాలతో అడవులు నానాటికీ అంతరించి పోతున్నాయన్నది మనమంతా ఆవేదన వ్యక్తం చేయాల్సిన అవసరం ఉన్నది.
భూ విస్తీర్ణానికి అనుగుణంగా అడవుల విస్తరణ లేకపోవడంతో గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో కఠిన సమస్యలు ఎదుర్కొంటున్నాం. పర్యావరణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నాం. వన్య ప్రాణులకు ఆవాసాలైన అడవులను కాపాడుకుంటేనే జీవవైవిధ్యం వర్ధిల్లుతుంది.
ప్రభుత్వం చేపట్టే చర్యలకు ప్రజలు కూడా తమవంతు సహకారం అందిస్తేనే అడవుల విస్తీర్ణంలో వృద్ధి నమోదవుతుంది. ఇందు కోసం ప్రజలు అందరూ కలిసి రావాలని ప్రజలకు పిలుపునిస్తున్న అటవీ శాఖ మంత్రిగా అని పేర్కొన్నారు. ఓ వైపు ఉన్న అడవులను సంరక్షించుకుంటూనే, మరోవైపు అటవీ సంపదను పెంచేందుకు సమర్పణ, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. తెలంగాణ ప్రభుత్వం కూడా వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుంది. ఇందు కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నది.
ఈ కార్యక్రమంలో భాగస్వాములైన మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పెస్కోవా, అటవీ శాఖ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సంఘాలు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను మంత్రి కొండా సురేఖ తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర

● ఢిల్లీ వ్యాపారాలు మాకు తెలియవు ● కరప్షన్‌కి కేర్ ఆఫ్ అడ్రస్ బిఆర్ఎస్
● కవిత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రాష్ట్రం పరువు తీస్తున్నారని శాసనమండలిలో కవిత చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క. రాష్ట్ర పరువు తీసింది ఎవరు? మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టిఆర్ఎస్. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు పావలా వడ్డీ ఇవ్వలేదు. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారు. మేము పంట కాలువలు మూసివేసినట్లుగా టిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది. బీఆర్ఎస్ పార్టీ డిఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేసాము. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు. టిఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మీరు బంపర్ మెజారిటీతో అధికారంలోకి రాలేదు. మీరు మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాము. 10 సంవత్సరాల్లో ఎన్ని ఇండ్లు ఇచ్చారు? ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టుగా అక్కసు వేల కక్కుతున్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు. ఎఫ్ ఆర్ బి ఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పుల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని సీతక్క హితవు పలికారు.

# ప్రజాపాలనలో బీసీలకు అన్యాయం



● ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ3,04,965 కోట్ల బడ్జెట్లో బీసీలకు ఇంత అన్యాయమా
● బీసీల బడ్జెట్ రూ.20వేల కోట్లకు పెంచాలి ● ముఖ్యమంత్రికి లేఖ రాసిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీల సంక్షేమానికి ఎన్నికల వాగ్దానానికి విరుద్ధంగా కేవలం రూ.11 వేల కోట్లు మాత్రమే కటాయించారని దీనికి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రూ.20వేలకు పెంచుతూ బడ్జెట్ సవరించాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం లేఖ రాశారు. ప్రస్తుతం డేటాయించిన 56 శాతం జనాభా గల బీసీలకు ఏ మూలకు సరిపోదని అన్నారు.
అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటులో బీసీలకు సంక్షేమానికి 1100 కోట్ల కేటాయించారు. ఇది రాష్ట్రంలోని 56 శాతం జనాభా గల బీసీలకు ఏ మూలకు సరిపోదు. దీనిని 20వేల కోట్లకు పెంచాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. మొత్తం రాష్ట్ర బడ్జెటు 3,04,965 కోట్లు బడ్జెటులో బీసీలకు 11వేల కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. బడ్జెటులో కొత్త స్కీములు ఏమీ లేవు. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్ షిప్ లు, మెస్ చార్జీలు వంచే ప్రస్తావన లేదు. అలాగే కాలేజీ కోర్సులు చదివే విద్యార్థులకు మొత్తం ఫీజులు రియంబర్స్మెంట్ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి బడ్జెట్ కేటాయింవు లేదు. అలాగే ఈ విద్యా సంవత్సరం కొత్తగా 119 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు ఇస్తామని ఇచ్చిన హామీకి బడ్జెట్ కేటాయించలేదు. రాష్ట్రంలో 320 బీసీ కాలేజీ హాస్టళ్లకు 315 బి.సి గురుకులాలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు. స్థలాలు కేటాయించడం లేదు. కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రైవేటు సంస్థలకు, వ్యక్తులకు అధికారులు లంచాలు తిని దారదత్తం చేస్తున్నారు. కానీ చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావలసిన విద్యార్థులను బందెల దొడ్డిలో పశువులను తొలినట్లు ఒక్కొక్క రూంలో 20 నుంచి 50 మందిని వుంచుతున్నారు. విద్యార్థుల భవిష్యత్ దిబ్బ తీస్తున్నారు. ఇదేం న్యాయం? బలహీన వర్గాలను చిన్నచూవు చూస్తారా? అని ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్ కు 12 బి.సి కుల ఫెడరేషన్ కు కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోదని అన్నారు. రాష్ట్రంలో దాదావు 8 లక్షల మంది బీసీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని వేచి చూస్తున్నారు. వీరికి సబ్సిడి రుణాలు ఇవ్వడానికి దాదావు 6వేల కోట్లు కావాలని కోరారు. దీనికి బడ్జెటు పెంచాలని కోరారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకంకు సరిపోను బడ్జెట్ కేటాయించకుండా బీసీలు ఉన్నత విద్యా చదవకుండా అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థులకు పూర్తి ఫీజులు ఇస్తూ కేవలం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. ఎన్నికల వాగ్దానంలో పూర్తి ఫీజులు ఇస్తామని వాగ్దానం చేశాడు. కానీ ఈ వాగ్దానం తగ్గట్లు బడ్జెట్ కేటాయింవు లేదు. ఈ బడ్జెటును సమీక్షించి ఎన్నికల వాగ్దానం ప్రకారం బడ్జెటు పెంచాలని కోరారు.



# రుణమాఫీ అదొక దారుణ విషాద గాథ

● కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్లు 100 శాతం రుణమాఫీ కాలేదు
● ఇంకా చాలా మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు ● బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్లు 100 శాతం రుణమాఫీ కాలేదని, ఇంకా చాలా మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు పేర్కొన్నారు. వాస్తవం ఏమిటంటే, రైతు ఇంటికి, బ్యాంకుకు మధ్య తిరుగుతూనే ఉన్నరు. రుణమాఫీ విషయంలో చివరకు రైతుకు మిగిలింది ఒడువని దు:ఖం, తీరని అప్పు అని హరీశ్రావు పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్పై చర్చ సందర్భంగా హరీశ్రావు మాట్లాడారు. ఇగ రుణమాఫీ అదొక దారుణ విషాద గాథ అని హరీశ్రావు పేర్కొన్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్ల మీటింగ్లో సంపూర్ణ రుణమాఫీకి కావాల్సింది. 49,500 వేల కోట్లుగా చెప్పారు. ఒక్క సంవత్సరం అవినీతి చేయకుండా కడువు కట్టుకుంటే 41 వేల కోట్లు ఒక్క దెబ్బకు మాఫీ చేయొచ్చనిఆరోజు చెప్పారు. భట్టి విక్రమార్క గత బడ్జెట్ ప్రసంగంలో 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఈ బడ్జెట్ లోనేమో 20 వేల కోట్లు ఇచ్చాం అంటున్నరు. కానీ వాస్తవానికి అది 15, 16 వేల కోట్లు కూడాచేరలేదు.
వాస్తవం ఏమిటంటే, రైతు ఇంటికి, బ్యాంకుకు మధ్య తిరుగుతూనే ఉన్నరు. చివరకు రైతుకు మిగిలింది ఒడువని దు:ఖం, తీరని అప్పు అని హరీశ్రావు అన్నారు. అధ్యక్షా ఇంకా బాగా అర్థం కావాలంటే నా సిద్దిపేట నియోజకవర్గంలో పరిస్థితే ఉదాహరణగా చెబుతా బ్యాంకుల్లో అప్పు తీసుకున్న రైతులు 43,363 మంది. రుణమాఫీ అయ్యింది కేవలం 20,514 మంది. రుణమాఫీ కాని రైతులు 22,849. అంటే ఫైనల్ గా రుణమాఫీ అయిన రైతుల సంఖ్య తక్కువ, రుణమాఫీ కాని రైతుల సంఖ్యేఎక్కువ. ఇందులో 2లక్షల లోవు కానివారు 10,212 ఉండటం గమనార్హం. ప్లీజ్ నోట్ దిస్ పాయింట్. రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న వారు మీదున్నది కట్టండి. మిగతాది మాఫీ చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆయన మాటలునమ్మి చాలా మంది రైతులుఅప్పు తెచ్చి పైసలు కట్టిన్రు అధ్యక్షా. మా నియోజకవర్గంలోనిగుర్రాలగొంది గ్రామంలో దమ్మర్ పల్లి శ్రీనివాస్ రెడ్డి అనే రైతు యూబిఐ బ్యాంకులో ఆగస్టు 30, 2024 నాడు రెండు లక్షల మీదున్న 50వేలు కట్టిండు. నారాయణ రావు పేటకు చెందిన జి సత్తి రెడ్డి అనే రైతు 2.60లక్షల రుణం ఉంటే, మిత్తితో కలిపి యూబిఐ బ్యాంకులో మీద 76 వేలు కట్టిండు. బంజేరుపల్లికి చెందిన మరో రైతు అక్తర్ ఖుస్రో 2 లక్షల 600 అప్పు ఉంటే, మిత్తితో కలిపి మీదున్న 10 వేలు కట్టిండు. వారికి ఈరోజు వరకు కూడా రుణమాఫీ కాలేదు, అప్పులే మీద పడ్డయి. ఇట్లాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి అధ్యక్షా అని హరీశ్రావు తెలిపారు. దయచేసి చేతులు జోడించి ప్రార్థిస్తున్నా.. ఈరోజుకూ వారికి రుణమాఫీ కాలేదు, ఎప్పుడు చేస్తారో చెప్పడం లేదు. ఇంత చర్చ ఎందుకు భట్టి గారు.. మీ మధిరకు పోదామా? లేదా మా సిద్దిపేటకు వస్తారా? ఈ రాష్ట్రంలో ఏ ఊరుకు పోదామోమీరే చెప్పండి. సంపూర్ణ రుణమాఫీ జరిగి ఉంటే క్షమాపణలు చెప్పడానికి నేను సిద్ధం? మీరు సిద్ధంగా ఉన్నారా? ఒక్క సంవత్సరం కడువు కట్టుకుంటే రుణమాఫీ అవుతుందన్నారు. ఇవాళ కడువు కట్టుకోనిది ఎవరో, అవినీతికి పాల్పడిందెవరో తెలుస్తున్నది అధ్యక్షా అని హరీశ్రావు పేర్కొన్నారు.

# తెలంగాణ నమూనా ఏంటో అర్థం కావడం లేదు..

● కాంగ్రెస్ వాళ్లు రైజింగ్ అంటున్నారు ● అది వాళ్ల కేబినెట్ లోనే కనిపిస్తుంది..
● 15 నెలల్లో లక్షా 63 వేల కోట్ల అప్పులు చేశారు ● బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్.. ఇచ్చిన హామీలను పాతరేసేలా ఉందని బీజేపీ శాసన సభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని అనుకున్నారు.. కానీ, రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది.. పదేళ్లలో లక్షల కోట్లు అప్పు చేసింది గత ప్రభుత్వం.. గొప్పలకు పోయి గత ప్రభుత్వం నిధులు వృథా చేసింది అని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 మాసాలైన గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై విచారణ జరపడం లేదు అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు వాస్తవం కాదా.. వాస్తవం అయితే ఎందుకు కేసులు పెట్టడం లేదు అని ప్రశ్నించారు. దోచుకున్న సొత్తును రీకవరి చేసి ఆరు గ్యారంటీలకు ఖర్చు చేయాలి అని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటిలకు కేటాయించిన నిధులు సరిపోవు.. ప్రభుత్వ పథకాలకు మంగళం పాడుతున్నారు.. పారదర్శకత, జవాబుదారీతనం అంటే అప్పుల వివరాలను బయట పెట్టకపోవడమేనా? అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అడిగారు. ఇక, ప్రభుత్వ భూములు, లిక్కర్ అమ్మకం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలని చూస్తున్నారని తెలంగాణ బీజేపీ శాసన సభా పక్షనేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ వ్యయం, మూల ధన వ్యయం సమానంగా ఉంది.. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. కాబట్టి తాము అదే దారిలో పోతాం అన్నట్లు ప్రస్తుత ప్రభుత్వ తీరు ఉంది.. సుపరిపాలన, సంక్షేమ ప్రభుత్వం కాదు కమీషన్ల ప్రభుత్వం అని ఆరోపించారు. తెలంగాణ నమూనా అంటే కమిషన్లు, కూల్చివేతలు, హామీల ఎగవేతనా?.. మేనిఫెస్టోలో లేని ఫోర్త్ సిటీని ఏర్పాటు చేస్తానని చెప్పి ఇచ్చిన హామీలను విస్మరిస్తుంది.. ఫోర్త్ సిటీ పేరుతో లంకె బిందెల కోసం పాకులాడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వం రైజింగ్ అంటుంది కానీ పేద ప్రజల్లో రైజింగ్ కనబడటం లేదు.. నలుగురు మంత్రుల మధ్యే రైజింగ్ ఉంది.. ప్రభుత్వం నిమిషానికి కోటి రూపాయల అప్పు చేస్తోంది.. జీఎస్టీ పెంచి చూపించడం 71 వేల కోట్లు అప్పు తీసుకురావడానికి చూపిస్తున్నట్లు ఉంది.. ఆరు గ్యారంటీలకు చట్ట భద్రత కల్పిస్తామన్న ముఖ్యమంత్రి మాట తప్పారు.. ఆరు గ్యారంటీలకు నిధులు కేటాయించకపోవడం ప్రజలను మోసం చేసినట్లు కాదా? అని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. అలాగే, కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించే ఆలోచన ఉందా.. ప్రజలను మోసం చేస్తారా?.. కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని మోసం చేశారు.. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారు.. ఆరోగ్య శ్రీ పథకం కింద ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేర్చుకోవడం లేదు.. పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. రైతు డిక్లరేషన్ పై రాహుల్ గాంధీ మాట తప్పడం గా భావిస్తాం.. భూ భారతి మార్గదర్శకాలు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలని అడిగారు. ధరణి అవకతవకలను ఎప్పుడు బయట పెడుతారు.. 25 వేల ఎకరాలు చేతులు మారాయని చెప్పారు.. 2.5లక్షల అసైన్డ్ భూముల అన్యాక్రాంతంపై ఎందుకు చెప్పడం లేదు.. అన్యాంక్రాంతం అయిన భూములపై సిట్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. విద్యాశాఖకు 15 శాతం నిధులు ఎందుకు కేటాయించలేదు.. ఫీజు రెగ్యులేటరీ కమిటి వేసి ఫీజులు నియంత్రిస్తామని చెప్పారు.. ఎందుకు ఫీజు రెగ్యులేటరీ కమిటి నియమించలేదు.. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే.. 15 నెలలుగా విద్యా శాఖకు మంత్రి లేకపోవడం బాధాకరం అని కమలం పార్టీ శాసన సభ్యులు మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# నాబార్డ్ చైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

● సమావేశంలో తెలంగాణ అభివద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ ● ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని కోరిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రో ఇరిగేషన్కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. కో–ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో–ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చి 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.
నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# రేవంత్‌తో హరీష్‌రావు భేటీ

● భేటీలో సీతాఫలమండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంపై చర్చ ● కేసీఆర్ కేటాయించిన పనులను రేవంత్ ప్రభుత్వం అర్థాంతరంగా ఆపేసిందని చెప్పిన హరీష్‌రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డిని శుక్రవారం అసెంబ్లీలో మాజీమంత్రి హరీశ్రావు, ఎమ్మెల్యే పద్మారావు కలిశారు. అలాగే మాజీమంత్రి మల్లారెడ్డి కుటుంబ సమేతంగా సీఎం రేవంత్ను కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై హరీశ్రావు చర్చించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో హరీశ్రావు మాట్లాడారు. సీతాఫలమండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంలో పద్మారావుతో కలసి సీఎం రేవంత్ను కలిశానని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సీతాఫలమండి కళాశాలకు రూ.32కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. కేసీఆర్ కేటాయించిన పనులను రేవంత్ ప్రభుత్వం అర్థాంతరంగా ఆపేసిందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు బడే భాయ్.. చోటే భాయ్ బంధం అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంతడ్డి బయటపెట్టారని అన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులు ఇవ్వకపోయినా.. తన ప్రసంగంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పల్లెతు మాట అనలేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీకి తాము సమానదూరంగా ఉంటామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీది తెలంగాణ ప్రజల పక్షమని తెలిపారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి కాంగ్రెస్ కంటే.. సభలో బీఆర్ఎస్ను ఎక్కువ టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డిపై తాను మాట్లాడినంత గట్టిగా ఎవరూ మాట్లాడలేదని చెప్పారు. తాను రేవంత్ బట్టలు విప్పితే.. మహేశ్వరరెడ్డి రేవంత్ను కవర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పిలిస్తే పోవటం లేదని డీఎంకే నేతల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెన్నై వెళ్తున్నారని తెలిపారు.దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై మెదట మాట్లాడిందే బీఆర్ఎస్ అని గుర్తుచేశారు. డీలిమిటేషన్పై కాంగ్రెస్ పార్టీకి స్టాండ్ లేదు... క్లారిటీ లేదని హరీశ్రావు విమర్శించారు.

# కేసీఆర్‌ను నిందించడానికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అబద్ధాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: శాసన మండలిలో బడ్జెట్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. కేవలం కేసీఆర్ ని నిందించడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అబద్ధాలు చెబుతున్నారు.. అబద్దాల విషయంలో ముఖ్యమంత్రికి గిన్నిస్ రికార్డు వస్తుందని పేర్కొన్నారు. సీఎం, మంత్రులు అబద్ధాలు చెప్పడం మానకపోతే సభలో ప్రివిలేజ్ నోటీసులు ఇస్తాం.. 420 హామీలు ఇచ్చి, గాంధీ కుటుంబాన్ని తీసుకొచ్చి సంతకాలు పెట్టిచ్చి.. గ్యారంటీలు ఇప్పిచ్చి.. ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ నాయకులు ఓట్లు వేయించుకున్నారు.. ఇంత చేసినా బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీకి ఒక్క శాతం మాత్రమే ఎక్కువ ఓట్లు వచ్చాయని ఎద్దేవా చేసింది. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించలేదన్నారు. రేవంత్ రెడ్డి సచివాలయానికి చుట్టపు లాగా వచ్చిపోతున్నారు.. ప్రజావాణీ వింటానని చెప్పి కేవలం ఒక్కసారి మాత్రమే ఆ కార్యక్రమానికి వచ్చారు.. ప్రజల్ని రోజూ కలుస్తానని చెప్పినా ముఖ్యమంత్రి అసలు ప్రజలను కలవడానికి ఇష్టపడడం లేదు.. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో కూర్చొని రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నారు అని ఎమ్మెల్సీ కవిత మండిపడింది. ఇక, కాంగ్రెస్ పార్టీ మార్కు కరప్షన్ కి, కన్నింగ్ నెస్ కి నిదర్శనం ఈ బడ్జెట్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. అవినీతి కాంగ్రెస్ డిఎన్ఏ లో భాగం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రంగాన్ని కూడా ప్రాధాన్యతగా తీసుకోలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి విజన్ లేదు.. కేవలం కేసీఆర్ ని తిట్టడమే పనిగా పెట్టుకుని పరిపాలన చేస్తుంది.. ఉద్యమ కాలంలో కేసీఆర్ ని లక్షల తిట్లు తిట్టినా అవి ఆశీర్వాదాలుగా మారాయి.. కేసీఆర్ హయాంలో అప్పులపై కాంగ్రెస్ పార్టీ పదే పదే దుష్ప్రచారం చేస్తుంది.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం అబద్ధమని బడ్జెట్ ద్వారా తేలిపోయింది.. 10 ఏళ్ల బీఆర్ఎస్ హయాంలో ఎఫ్ఆర్బీఎం పరిమితికి లోబడి చేసిన అప్పులు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే.. ఆయా కార్పొరేషన్లు తీసుకున్న రుణాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీల మొత్తం కేవలం రూ. లక్షా 21 వేల కోట్లు మాత్రమే అని పేర్కొన్నారు. అంటే మొత్తం బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ. 4 లక్షల 22 వేల కోట్లు మాత్రమే.. ఈ లెక్కలను బడ్జెట్ పత్రాల్లో ప్రభుత్వమే తెలిపింది.. మరి కాంగ్రెస్ పార్టీ అప్పులపై పదేపదే ఎందుకు అబద్ధాలు చెబుతుంది? అని కవిత ప్రశ్నించింది.



# కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోంది

- తెలంగాణ పట్ల కేంద్రానిది సవతితల్లి ప్రేమ
- నిధుల కేటాయింపుల్లో కేంద్రం వివక్ష చూపుతోంది
- శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమామాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, నిధుల కేటాయింపుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం సవతితల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. ఉత్తర్రపదేశ్, బీహార్, గుజరాత్ రాష్ట్రాలకు తదనుగుణంగా నిధులు కేటాయిస్తూ తెలంగాణకు మాత్రం అరకొరగా పన్నుల వాటా పంపిణీ చేస్తున్నదని అన్నారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లిస్తున్న వాటాకు అనుగుణంగా నిధుల కేటాయించకుండా కేంద్రం వివక్ష చూపుతోందని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవనం, కాళేశ్వరం , పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా, ఇతర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

శాసన సభలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా.. మూసీ పునరుజ్జీవనంపై బీజేపీ శాసనసభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి లేవనెత్తిన అంశాలకు పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బదులిచ్చారు. కాలుష్య కాసారంగా మారిన మూసీ నదిని పునరుజ్జీవింపజేయడం తక్షణ అవసరమని, మూసీ దుర్గంధం, దోమల బెడద నుంచి వారిని కాపాడవలసిన అవసరం ఉందని, స్వయంగా నేను కూడా మూసీ బాధితుడినని తెలిపారు. మూసీ నది బాధితుల మెరుగైన జీవనం, పెట్టుబడులను ఆకర్శించడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం, రాష్ట్ర ఆదాయన్ని పెంచడం, టూరిజం ప్రమోషన్ లో భాగంగా పునరుజ్జీవనం చేపట్టామని వివరించారు.

# మూసీ ప్రక్షాళనకు నిధులు కోరిన ఎంపీ ఈటల

- మూసీ మురుగునీటి శుద్ధికి, తాగునీటి కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని పార్లమెంట్‌లో విజ్ఞప్తి
- దేశంలో అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్ గిరి
- కాలనీలు బస్తీలు వేగంగా విస్తరిస్తున్నాయి
- నీటి సమస్య తీవ్రంగా ఉంది పరిష్కరించండి
- నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి
- పార్లమెంట్‌లో కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన ఎంపీ ఈటల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మూసీ ప్రక్షాళనకి, మురుగునీటి శుద్ధికి, శుభ్రమైన తాగునీటి కోసం కేంద్రం నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్లమెంట్‌లో కోరారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు గ్రాంట్ల డిమాండ్లపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ, వేగవంతమైన పట్టణ విస్తరణతో, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ సవాలును గుర్తించి, స్మార్ట్ సిటీస్ మిషన్ మరియు అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్) కింద పారిశుధ్యం, సురక్షితమైన తాగునీటి సౌకర్యాల కోసం వేల కోట్ల రూపాయలను కేటాయించడం ప్రశంసనీయం అని అన్నారు. అదే స్ఫూర్తితో, మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజకవర్గం తెలంగాణలో అతిపెద్ద మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటైన మల్కాజ్గిరి అత్యవసర అభివృద్ధి అవసరాలను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఈ నియోజకవర్గం వివిధ నగరాలు మరియు రాష్ట్రాల నుండి ప్రజలు జీవనోపాధి కోసం వలస వెళ్ళే ప్రధాన పట్టణ కేంద్రంగా మారింది. ఒకప్పుడు ఈ నగరాన్ని సరస్సుల నగరం అని పిలిచేవారు. హుస్సేన్ సాగర్తో సహా దాని నీటి వనరులు అన్ని మురుగునీటి ప్రవాహాల కారణంగా కలుషితమయ్యాయి. ఇది జల పర్యావరణ వ్యవస్థలను నాశనం చేసి, చేపలు మరియు ఇతర జీవవైవిధ్యాన్ని చంపే కాలుష్యానికి దారితీసింది. కలుషితమైన నీరు బయటకు రావడం, భూగర్భ జలలు కాలుష్యానికి గురికావడం వల్ల, నీటి ద్వారా సంక్రమించే వ్యాధులకు వాయు కాలుష్యానికి ఏర్పడుతుందన్నారు.

ఈ సరస్సులను పునరుద్ధరించడానికి, మురుగునీటిని మళ్లించడానికి, ప్రత్యామ్నాయ మురుగునీటి శుద్ధి మౌలిక సదుపాయాల అభివృద్ధికి, శుద్ధి చేసిన నీరు మాత్రమే సరస్సులలోకి వచ్చేలా మురుగునీటి శుద్ధి కర్మాగారాలను బలోపేతం చేయడం వంటి కొన్ని తక్షణ ప్రత్యామ్నాయాలకు తగిన నిధులు కేటాయించాలని నేను గౌరవనీయులైన జలశక్తి మంత్రిని కోరుతున్నాను. ఆధునిక మురుగునీటి నిర్వహణ వ్యవస్థల ద్వారా శుద్ధి చేయని మురుగునీటిని సరస్సుల నుండి దూరంగా మళ్లించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. హైదరాబాద్లోని మూసీ నదిని ప్రభావితం చేస్తున్న తీవ్రమైన కాలుష్య సంక్షోభం పట్ల కూడా నేను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను , ఇది నియంత్రించబడని పారిశ్రామిక వ్యర్థాలు మరియు రసాయన వ్యర్థాల కారణంగా తీవ్రంగా కలుషితమైంది. ఒకప్పుడు ఈ ప్రాంతానికి జీవనాడి అయిన ఈ నది ఇప్పుడు విషపూరిత వ్యర్థాలు, శుద్ధి చేయని మురుగునీటి ప్రవాహాల కారణంగా తీవ్రమైన పర్యావరణ మరియు ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. మూసీ పరిసరాల్లో తీవ్రమైన నీటి కాలుష్యానికి దారితీసింది, నదిని ఏ వినియోగానికి పనికిరాకుండా చేసింది. భూగర్భజల కాలుష్యం కూడా తాగునీటి వనరులను కలుషితం చేస్తుంది. విషపూరిత గాలి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల వాళ్ల అనారోగ్యానికి గురవుతున్నారని పార్లమెంట్ దృష్టి తీసుకొచ్చారు. మంత్రిత్వ శాఖ తగినంత నిధులను కేటాయించాలని నది వెంబడి ఉన్న మురుగునీటి శుద్ధి కర్మాగారాలను మెరుగుపరచడానికి, అప్గ్రేడ్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను. ప్రమాదకరమైన వ్యర్థాలు నదిలోకి ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణ స్థిరత్వం, భూగర్భ జలాల పునరుద్ధరణ మరియు హైదరాబాద్ నివాసితుల మొత్తం శ్రేయస్సు కోసం శుభ్రమైన, పునరుజ్జీవింపబడిన మూసీ నది చాలా అవసరం. అందువల్ల, మీరు త్వరితగతిన చర్య తీసుకోవాలని అవసరమైన నిధుల కేటాయింపు కోసం ఈ విషయానికి ప్రాధాన్యత ఇవ్వాలని నేను మరోసారి మిమ్మల్ని కోరారు. వేగవంతమైన పట్టణీకరణతో కొత్తగా ఏర్పడిన కాలనీలు, బస్తీలు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల తీవ్రమైన తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. జనాభా పెరుగుతున్న కొద్దీ, శుభ్రమైన సురక్షితమైన నీటి కోసం డిమాండ్ పెరుగుతోంది, కానీ తగినంత సరఫరా మరియు భూగర్భజల కాలుష్యం వేలాది మంది ప్రాథమిక అవసరం కోసం ఇబ్బంది పడుతున్నారని పార్లమెంట్ దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వం నీటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు చురుకుగా మద్దతు ఇస్తున్నందున, అందరికీ శుభ్రమైన తాగునీటిని పొందేలా తెలంగాణకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వేగంగా పెరుగుతున్న జనాభా ప్రస్తుత మౌలిక సదుపాయాలపై తీవ్ర ఒత్తిడిని కలిగించింది, దీనివల్ల స్థానిక అధికారులు పెరుగుతున్న డిమాండ్లను తీర్చడం కష్టతరం చేసింది. అందువల్ల, పారిశుద్ధ్య ప్రాజెక్టులకు తాగునీటి సౌకర్యాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని నేను మంత్రిత్వ శాఖను కోరారు. హైదరాబాద్లోని సరస్సులు మురుగునీటితో కలుషితం కావడం వల్ల నగరం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వ్యవసాయానికి
# అనుసంధానిస్తాం

- సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానించి సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో జర్మనీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఫెడరల్ మినిస్ట్రీ ఏషియా హెడ్ రెబెకా రిడ్డర్ ఆధ్వర్యంలో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ తో అన్ని రంగాల పరిశ్రమలను అనుసంధానించేందుకు ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. రాష్ట్రంలో సుమారు 55 శాతం నుంచి 60 శాతం మంది ప్రజలు వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమల పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సాగులో రైతన్నలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు టెక్నాలజీ పరిష్కారం చూపించగలదన్నారు. ఆ దిశగా రైతన్నలకు మేలు జరిగేలా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు.విదేశాల్లో మాదిరిగానే మన దగ్గర కూడా మానవ ప్రమేయం లేకుండా అగ్రి రోబోలే వ్యవసాయం చేసే రోజులు త్వరలో వస్తాయన్నారు. వీటి తయారీకి ఇప్పటికే పరిశోధనలు మొదలయ్యాయని వివరించారు. సాగు వ్యయం తగ్గేలా, రైతన్నలకు మేలు చేసే కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగంపై జర్మనీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో బృంద సభ్యులు డా.సెబాస్టిన్ బోస్, మార్టిన్, స్వెన్, డా.రఘు చాలిగంటి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. జానయ్య, రీసెర్చ్ డైరెక్టర్ డా.బలరాం, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా.రాములు, డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డా.బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ రోడ్లకు టోల్ విధించే ఆలోచన లేదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తెలిపారు. ఈమేరకు శాసనసభలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్ను స్వీకరిస్తున్నట్లు హరీశ్రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్అండ్బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని చెప్పారు.

# సహాయక చర్యలు అందించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉమ్మడి ఆదిలాబాద్ , కరీంనగర్ జిల్లాలలో నేడు కురిసిన వడగళ్ల వాన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు. వడగళ్ళ వాన వలన నెలకొన్న పరిస్థితులను ఆమె అడిగి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయక చర్యలు అందించాలన్నారు. రానున్న 48 గంటలలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని సూచన ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ ఆదేశించారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. అకాల వర్షాల వలన ఏర్పడే నష్టాల అంచనాలను ఏప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు అందించాలన్నారు.

## కాలేజి భవనాల నిధులకై సీ.ఎం.రేవంత్ రెడ్డికి ఎం.ఎల్.ఏ.పద్మారావు వినతి

### సానుకూలంగా స్పందించిన సీఎం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సితాఫలమండీ లో నిర్మిస్తున్న ప్రభుత్వ స్కూల్, కాలేజీ ల కొత్త భవనాల నిర్మాణం పనులకు నిధులను మంజూరు చేసి పనులు చురుకుగా సాగేలా సహకరించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో సీ.ఎం. రేవంత్ రెడ్డిని పద్మారావు గౌడ్ కలిసి ఓ వినతి పత్రాన్ని అందచేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు చిర కాల స్వప్నంగా నిలిచిన జూనియర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటును తన ప్రత్యేక విజ్ఞప్తి మేరకు గత ప్రభుత్వం చేపట్టి సితాఫలమండీ ప్రభుత్వ స్కూల్ ప్రాంగణంలోనే జూనియర్, డిగ్రీ కాలేజీలను నెలకొల్పినట్లు పద్మారావు గౌడ్ వివరించారు. అనంతరం తన అభ్యర్థనకు అనుగుణంగా స్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ కొత్త భవనాల నిర్మాణానికి అనుమతించి రూ.29.75 కోట్ల నిధులను అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్.డీ.ఎఫ్. నుంచి జూనియర్ కాలేజి కి రూ.6.30 కోట్లు, డిగ్రీ కాలీజికి రూ.9 కోట్లు, హై స్కూల్/ప్రైమరీ స్కూల్ కు రూ.14.45 కోట్లు చొప్పున అప్పట్లో రూ.29.75 కోట్లు ఖర్చుకు 2022 సంవత్సరంలో జీ.వో నెంబరు 226 ద్వారా ఆమోదం లభించిందని తెలిపారు. దాంతో కొత్త భవనాల నిర్మాణం పనులను ప్రారంభించామన్నారు. అయితే పనులు ప్రారంభించిన ప్పటికీ నిధులను మంజూరు చేయక పోవడంతో దాదాపు ఏడాదికి పైగా పనులు నిలిచి పోయాయని తెలిపారు. నిధులు సమకూర్చి పనులు వెంటనే పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సి.ఎం. రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, వెంటనే నిధులను కేటాయించేందుకు హామీ ఇచ్చారని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## హరీశ్ రావు 'బుద్ధిమాంద్యం' వ్యాఖ్యలపై
# శాసనసభలో దుమారం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బుద్ధిమాంద్యం వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్న భట్టి విక్రమార్క రేవంత్ రెడ్డి బట్టలూడదీసి కొడతానంటే వారించలేదన్న హరీశ్ రావు బుద్ధిమాంద్యం అంటే తప్పెలా అవుతుందన్న హరీశ్ రావు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు శాసనసభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. హరీశ్ రావు సభలో మాట్లాడుతూ 'బుద్ధిమాంద్యం' అని వ్యాఖ్యానించడంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుండా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తరహాలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అందుకు హరీశ్ స్పందిస్తూ.. బుద్ధిమాంద్యం అనే పదం ఏమైనా తప్పా అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టలూడదీసి కొడతా, బట్టలిప్పి ఊరేగిస్తానని మాట్లాడితే వారిని ఎందుకు వారించలేదని ఆయన స్పీకర్ను అడిగారు. తాను బుద్ధిమాంద్యం అంటే తప్పెలా అవుతుందని, దీనిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హరీశ్ రావు విజ్ఞులైతే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని భట్టివిక్రమార్క సూచించారు. సభాపతితో వాదన సరికాదని ఆయన అన్నారు. హరీశ్ రావు స్పందిస్తూ, స్పీకర్ పట్ల తమకు గౌరవభావం ఉందని అన్నారు. స్పీకర్ అందరికీ పెద్దన్నలాంటి వారని, తమ ఆవేదనను స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

## హరీష్‌రావ్.. సభలో ఇన్ని అబద్ధాలా

### ఎమ్మెల్యే బాలూ నాయక్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పదేళ్ల పాటు మంత్రిగా పని చేసిన హరీశ్ రావు సభలో ఇన్ని అబద్దాలు మాట్లాడుతారని అనుకోలేదని ఎమ్మెల్యే బాలూ నాయక్ కామెంట్ చేశారు. ఆయన బడ్జెట్పై సభలో మాట్లాడుతూ హరీశ్ రావు ప్రసంగంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ప్రసంగం వాస్తవాలకు దూరంగా ఉందని అన్నారు. గతంలో ప్రాజెక్టుల పేరుతో అడ్డగోలుగా బొక్కేయడం కాదు పాలన అంటే అని మండిపడ్డారు. పరీక్ష పేపర్ల లీకేజీతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ను అడ్డగోలు సంపాదన కేంద్రాలుగా మార్చడం కాదు పాలన అంటే అని సెటైర్లు వేశారు. పరివారానికి, సంతానానికి, లిక్కర్ స్కాముల విద్యా నేర్పండం కాదు.. పారిపాలన అంటే అని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళలను మీటింగ్లకు వాడుకోవడం తప్ప సిబ్బంది నిరసనలు తెలిపితే ఉద్యోగాలను తొలగించారని ఫైర్ అయ్యారు. పండుగలకు పంపిణీ చేసిన చీరలు పొలాలకు పరదాలు అయ్యాయని అన్నారు. నాణ్యత లేని చీరలు పంపిణీ చేసి మహిళలను అవమానపరిచారని కామెంట్ చేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో రూ.400 లకే గ్యాస్ సిలిండర్ పంపణీ జరిగిందని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం సిలిండర్ ధరను రూ. 1,250 చేశామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తోందని అన్నారు. కానీ, హరీశ్ రావు ప్రభుత్వాన్ని టార్గెట్గా చేసుకుని పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని బాలూనాయక్ అన్నారు.

## తెలంగాణలో అకస్మాత్తుగా రాళ్ల వాన - రైతులు తీవ్ర ఆవేదన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు – పలుచోట్ల వడగళ్లవాన – ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన

తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉరుములు మెరువులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులతో కురుస్తున్న వానకు మామిడికాయలు రాలిపడ్డాయి. మెదక్ పట్టణం జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగుపాటు పడటంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసం అయింది. ఆ సమయంలో మనుషులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.

**ఈదురు గాలి బీభత్సం :** మెదక్ పట్టణంతో పాటు, మెదక్ రూరల్, పాపన్నపేట కోల్చారం మండలాల్లో ఉరుముల మెరువులతో కూడిన వర్షం పడింది. కోల్చారాం మండలం పోతంశెట్టి పల్లి వద్ద సుడిగాలి బీభత్సం సృష్టించింది. రోడ్డు వెంట ఉన్న చెట్లు కూలిపోయి రోడ్డుకు అంతరాయం కలిగించాయి. పోతంశెట్టిపల్లిలో కొన్ని రేకుల షెడ్డులు పునాదులతో సహా తొలగిపోయి 200 మీటర్ల దూరంలో పడ్డాయి. కిరాణ సామాను చిందర వందర అయ్యాయి.పోతంశెట్టిపల్లి వైన్స్ సమీపంలో కరెంటు పోలు విరిగి పడి ఓ వ్యక్తికి రెండు కాళ్లు విరిగాయి. అతన్ని అసుపత్రికి తరించారు. ఏడుపాయలకు వెళ్లే దారిలో రేకుల షెడ్డు అమాంతం పైకి ఎగిరి ఆగి ఉన్న కారుపై పడింది. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అదృష్టవశాత్తు తప్పించుకున్నారు. ఏడుపాయల సమీపంలో అన్ని రేకుల షెడ్డులే కావడంతో ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలి బీభత్సం ప్రమాదస్థాయిలో కనిపించాయి. రోడ్డుపై ఆటో పడిపోయింది. ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. మెదక్ హైదరాబాద్ రోడ్డుపై చెట్టు అడ్డంగా పడడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు చేరుకొని ట్రాఫిక్ క్లీయర్ చేశారు.



**పలుచోట్ల వడగళ్ల వాన :** నిజామాబాద్ జిల్లాలో పలుచోట్ల వర్షం పడింది. ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లి మండలం వాడి గ్రామంలో వడగళ్ల వాన పడింది. దీంతో వరి ధాన్యం నేలరాలాయి. వడగళ్లవానకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి.

## ఉప్పల్‌లో హైదరాబాద్, రాజస్థాన్
# ఐపీఎల్ మ్యాచ్

- 2,700 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ప్రెస్ మీట్‌లో వివరాలు రాచకొండ సీపీ సుధీర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే హైదరాబాద్ సన్ రైజర్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన 2,700 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తుతో ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియం 39,000 మంది సిట్టింగ్ సామర్థ్యం ఉందని, స్టేడియం పరిసరాల ప్రాంతాల్లో 450 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రజలు పోలీసులు సూచించిన మార్గంలోనే వెళ్లాలన్నారు. ఎవరైనా బ్లాక్ లో టిక్కెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీసీటీవీ కెమెరాలతో నిఘా పెట్టినట్టు ఆయన తెలిపారు. మ్యాచ్ మధ్యలో ఎవరు స్టేడియంలోకి రావద్దని సూచించారు. వాహనాల పార్కింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. బస్సులు, మెట్రో రైళ్ల సమయాల్లో మార్పులు చేశామని సీపీ తెలిపారు. స్టేడియంలోకి లాప్ టాప్స్, బ్యానర్స్, వాటర్ బాటిల్స్, కెమెరాలు, సిగరెట్లు, ఎలక్ట్రానిక్ ఐటమ్స్, హెల్మెట్స్, బ్యాగ్స్, బయటఫుడ్, నిషేధమని సీపీ తెలిపారు.

# భారతీయ ప్రకటనల పరిశ్రమలోకి ఏఐ



ముంబై బ్యూరో, ప్రతినిధి: ముంబైలో జరిగిన ఐసీఏఎస్ గ్లోబల్ డైలాగ్స్ సమ్మిట్ సందర్భంగా జరిగిన గ్లోబల్ అడ్డా కార్యక్రమంలో తన తాజా నివేదిక యాడ్ నెక్స్ట్: ది ఏఐ ఎడిషన్ విడుదల చేసినట్లు అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ) అకాడమీ ప్రకటించింది. ఇది ప్రకటనల పరిశ్రమపై ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావంపై లోతైన అన్వేషణ. ముఖ్యంగా డైనమిక్ భారతీయ మార్కెట్పై దృష్టి సారిస్తుంది. బ్రాండ్లు వినియోగదారులతో అనుసంధానం కావడాన్ని, ప్రచారాలను గరిష్ఠ ప్రయోజనం పొందేలా చేయడం, అనుభవాలను వ్యక్తిగతీకరించడం లాంటి వాటిని ఏఐ ప్రాథమికంగా పునర్నిర్మిస్తున్నందున ఈ నివేదిక ఒక కీలకమైన దశలో వెలువడినట్లయింది.

ఈ అధ్యయనాన్ని డిజైన్ టెక్ సంస్థ పారలల్ హెచ్క్యూ నిర్వహించింది. గూగుల్, గేమ్స్ 247 మద్దతుతో జరిగిన ఈ అధ్యయనం ఏఎస్సీఐ అకాడమీలో ఆలోచనా నాయకత్వ పనిలో భాగం. దీనికి డియాజియో, హిందుస్థాన్ యూనిలీవర్ మోండెలెజ్, నెస్లే, సిప్లా హెల్త్, కోకా-కోలా, కోల్గేట్, పెప్సికో, పిజి, కెన్వ్యూ, బజాజ్ ఆటో, డ్రీమ్ స్పోర్ట్స్ మద్దతు ఇస్తున్నాయి. డిజిటల్ పర్యావరణ వ్యవస్థలోని బ్రాండ్లు, ఏజెన్సీలు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, నియంత్రణ సంస్థలు, సాంకేతిక ఆవిష్కర్తలతో సహా 27 మందికి పైగా భారతీయ ప్రముఖులు, ఆలోచనా నాయకుల దృక్పథాలను ఈ నివేదిక ఒకచోట చేర్చింది. ప్రాథమిక అధ్యయనం, ఫో కస్ గ్రూపులు, ముఖాముఖి ఇంటర్వ్యూలు, ద్వితీయ అధ్యయనం, అభిప్రాయ కథనాల కలయిక ద్వారా, ఈ నివేదిక, ప్రకటనలలో ఏఐ అందించే అవకాశాలు, సవాళ్ల గురించి సూక్ష్మస్థాయి అవగాహనను అందిస్తుం ది. ఏఎస్సీఐ సీఈఓ సెక్రటరీ జనరల్ మనీషా కపూర్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రకటనల పరిశ్రమ మరింత వినూత్నంగా ఉండేందుకు, వినియోగదారులతో మరింత అర్థవంతమైన మార్గాల్లో అనుసంధానం అవడానికి ఏఐ ఆగమనం అపూర్వమైన అవకాశాన్ని అందిస్తుంది. అయితే, ఈ శక్తిని పారదర్శకత, జవాబు దారీతనం, వినియోగదారులలో శాశ్వత నమ్మకాన్ని పెంపొందించడంపై దృష్టి సారించి బాధ్యతాయుతంగా ఉపయోగించాలి. యాడ్ నెక్స్ట్: ది ఏఐ ఎడిషన్ ఈ సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడానికి, ముందుకు సాగడానికి ఒక వనరుగా పనిచేస్తుంది అని అన్నారు. ఏఐ పరిశ్రమలను వేగంగా పునర్నిర్మిస్తోంది. ప్రకటనలు కూడా దీనికి మినహాయింపు కాదు. ఏఐ భవి ష్యత్తులో పెట్టుబడి పెట్టిన డిజైన్ స్టూడియోగా, ఈ పరిశోధనలో భాగస్వామ్యం కావడం అనేది ఏఐ స్వీకర ణ, ప్రభావం, నియంత్రణ సమస్యలను అన్వేషించడానికి ఒక ఉత్తేజకరమైన అవకాశం. బాధ్యతాయుత మైన పరిశ్రమ పద్ధతులను రూపొందించడంలో ఏఎస్సీఐ ఎల్లప్పుడూ ముందుంది. ఈ నివేదికనే దానికి నిద ర్శనం ఏఐని బాధ్యతాయుతంగా మరియు సమర్థవంతంగా స్వీకరించడానికి పరిశ్రమకు ఒక రోడ్మ్యాప్ను ఇది అందిస్తోంది అని పారలల్ వ్యవస్థాపకుడు, సీఈఓ రాబిన్ ధన్వానీ అన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపునకు ఎటువంటి
# ప్రతిపాదనలు లేవు

### విద్యుత్ ఛార్జీల పెంపుపై టిజిఎస్పీడీసిఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపునకుఎటువంటి ప్రతిపాదనలు చేయడం లేదని టిజిఎస్పీడీసిఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ స్పష్టం చేశారు. విద్యుత్ నియంత్రణ భవన్లో ఈఆర్సీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన విచారణ కార్యక్రమంలో చెప్పుకొచ్చారు. టీజీపీఎస్సీ డీసీఎల్ ఆదాయ ఆవశ్యకత, రిటైల్ సరఫరా ప్రతిపాదనలపై ఈ విచారణ జరగ్గా సీఎండీ, జేఎండీ శ్రీనివాస్ లు హాజరైనట్లు తెలుస్తుంది. కాగా విద్యుత్ ఛార్జీల పెంపుపై ఎటువంటి ప్రతిపాదనలు చేయడం లేదని గురువారం ఎస్పీడీసీఎల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా విద్యుత్ సంస్థల నిర్ణయంతో ఈ ఏడాది విద్యుత్ ఛార్జీల్లో పెరుగుదల లేకపోవడం సామాన్య ప్రజలపై భారం తగ్గించనుంది. వేసవి కాలం ప్రారంభం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎండలు దంచి కొడుతుండటంతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిపోయింది. దీంతో హైదరాబాద్ నగరంతో పాటు, రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిపోయింది. అయితే గత కొద్ది రోజులుగా విద్యుత్ ఛార్జీలు పెంపుదలకు విద్యుత్ సంస్థలు నిర్ణయం తీసుకున్నాయని, త్వరలోనే ఈ ప్రతిపాదనలను సీఎం కు ముందు ఉంచుతాయని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ వార్తలపై టిజిఎస్పీడీసిఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ స్పందించారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

2026 మార్చ్ కల్లా దేశంలో మావోయిస్టుల జాడే లేకుండా చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' ను ప్రవేశపెట్టింది. పోయిన సంవత్సరం నుండి ఈ ఆపరేషన్ జోరుగా సాగుతుంది.మూడు దశాబ్దాల ముందు వరకు దాదాపుగా పద్నాలుగు రాష్ట్రాల్లో బలంగా ఉన్న మావోయిస్టులు ఇప్పుడు కేవలం ఛత్తీస్ గడ్ కే పరిమితం అయ్యారు. ఇక ఈ సంవత్సరం లెక్కలు చూసుకుంటూ జనవరిలో 48 మంది, ఫిబ్రవరిలో 40 మంది, ఇక తాజాగా మార్చ్ 20 న జరిగిన ఎన్ కౌంటర్లలో 30 మంది, అంతకుముందు ఇద్దరుబీ మొత్తం మీద కేవలం ఈ 2025 లో ఇప్పటివరకు ఎన్ కౌంటర్లలో మరణించిన మావోయిస్టుల లెక్క ఇది. ఫిబ్రవరి 9 న జరిగిన ఎన్ కౌంటర్ ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్ను "పెద్ద విజయం"గా అభివర్ణించారు.

భారత ప్రభుత్వం మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనుకోవడానికి ప్రధాన కారణం దేశంలోని అంతర్గత భద్రతను దెబ్బతీసే విధంగా వారి కార్యకలాపాలు సాగడం. మావోయిస్టులు లేదా నక్సలైట్లు "భూమిపై సాయుధ విప్లవం" అనే సిద్ధాంతాన్ని నమ్మి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ, దేశ అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారుతున్నారు. మావోయిస్టులు భారతదేశంలోని కేంద్రభాగాలు, ముఖ్యంగా ఛత్తీస్గఢ్, జార ండ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భద్రతా దళాలపై దాడులు చేస్తుంటారు. ప్రజలు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని ఎన్కౌంటర్లు,

## మావోయిస్టుల శకం ఇక ముగిసిపోయినట్టేనా?

పేలుళ్లు, దాడులు నిర్వహిస్తారు. మావోయిస్టుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయి. రహదారులు, విద్యుత్ సరఫరా, దవాఖానాలు లాంటి ప్రాథమిక సదుపాయాలు అందని పరిస్థితి ఏర్పడింది. వారు స్కూల్స్, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ భవనాలను పేల్చివేయడం ద్వారా ప్రజలకు నష్టం కలిగిస్తున్నారు.నిరుద్యోగ యువతను కూడా వారి మార్గంలో ఈ మావోయిస్టులు నడిపించే అవకాశం ఉంది. పేద ఆదివాసీ యువతకు తప్పుడు ప్రచారం చేసి వారిని తుపాకీ పట్టించడమే మావోయిస్టుల ప్రధాన వ్యూహం. వారి సమూహంలో చేరిన యువత చదువు, ఉద్యోగం వదిలేసి హింసాత్మక మార్గంలో జీవితం నడిపించుకోవాల్సి వస్తుంది. మావోయిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీగా గనులు, ప్రాజెక్టులు, రైల్వే మార్గాలను ధ్వంసం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లుతోంది.

ఆపరేషన్ కాగర్' అనేది కేంద్ర ప్రభుత్వం మరియు భద్రతా దళాలు మావోయిస్టుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో, ముఖ్యంగా ఛత్తీస్గఢ్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో, మావోయిస్టు కార్యకలాపాలను అణచివేయడానికి కేంద్రం చేపట్టిన విస్తృత స్థాయి ఆపరేషన్. ఈ ఆపరేషన్లో కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సి ఆర్ పి ఎఫ్), రాష్ట్ర పోలీస్ బలగాలు, ఇతర భద్రతా దళాలు కలిసి పనిచేస్తున్నాయి. మావోయిస్టుల ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ భద్రతా దళాలను ఏర్పాటు చేయడంబీమావోయిస్టు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం లేదా నిర్వీర్యం చేయడం, మావోయిస్టుల ద్వారా నియంత్రించబడుతున్న ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా స్థానిక ప్రజల విశ్వాసాన్ని పొందడం అన్నవి 'ఆపరేషన్ కాగర్' ప్రధాన లక్ష్యాలు. ఈ ఆపరేషన్లో భాగంగా, భద్రతా దళాలు మావోయిస్టుల ప్రభావం ఉన్న అటవీ ప్రాంతాలలో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. అదేవిధంగా, అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వివరాలను సేకరిస్తున్నారు. ఉదాహరణకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టులు బంద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో భద్రతా దళాలు అప్రమత్తంగా ఉండి, సరిహద్దు గ్రామాలలో కూంబింగ్ నిర్వహించాయి. భద్రతా దళాలు, ప్రభుత్వం ఈ ఆపరేషన్ను మావోయిస్టు ప్రభావాన్ని తగ్గించడంలో కీలకంగా భావిస్తున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఈ ఆపరేషన్లో భాగంగా చేపట్టి, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఆపరేషన్ కాగర్' వల్ల దేశ భద్రత మెరుగవుతుంది. దేశంలోని భద్రతా దళాలు మావోయిస్టుల బెదిరింపులు లేకుండా మరింత సమర్థంగా పనిచేయగలవు. ప్రాంతాల్లో శాంతి, సుస్థిరత ఏర్పడుతుంది.అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుంది. రహదారులు, ఆసుపత్రులు, స్కూళ్లు, ఇతర ప్రభుత్వ ప్రాజెక్టులు నిరాటంకంగా నిర్మించబడతాయి. స్థానిక ఆదివాసీలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మావోయిస్టుల ప్రభావం వల్ల కొన్ని గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు అందకపోవడం వంటి సమస్యలు ఉండేవి. మావోయిస్టుల నిర్మూలన తర్వాత ప్రభుత్వ పథకాలు సరిగ్గా అమలవుతాయి. విదేశీ, దేశీయ పెట్టుబడిదారులు భయపడకుండా మావోయిస్టు ప్రభావం ఉన్న రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టగలరు. కొత్త కంపెనీలు వస్తే ఉద్యోగాలు పెరుగుతాయి, ఆదాయ వనరులు మెరుగవుతాయి.

మావోయిస్టులు ఆదివాసీల సమస్యలను ప్రస్తావిస్తూ "సామాజిక సమానత్వం లేకపోవడం", "భూమి హక్కుల కోసం పోరాటం" వంటి నినాదాలతో ముందుకు వచ్చారు. వారి నిర్మూలనతో ఈ సమస్యలు పూర్తిగా తీరిపోతాయని చెప్పలేము. ప్రభుత్వం నిజమైన పరిష్కారాలు అందించాల్సి ఉంటుంది. మావోయిస్టు ప్రభావం ఉన్న గ్రామాల్లో భద్రతా దళాలు కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహించడం వల్ల అమాయక ప్రజలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయి. అప్పటివరకు మావోయిస్టుల ప్రక్షాళనలో ఉన్న గిరిజనులు కొత్త జీవనోపాధి దొరకక ఇబ్బంది పడవచ్చు. మావోయిస్టులను అణిచివేసే ప్రయత్నంలో హింసాత్మక చర్యలు మరింత ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. ఇది కొన్నిసార్లు భద్రతా దళాల మరియు మావోయిస్టుల మధ్య మరిన్ని ఎన్కౌంటర్లకు దారి తీస్తుంది.

భారత ప్రభుత్వం మావోయిస్టుల వల్ల సమాజానికి మరియు దేశానికి జరిగే హానిని అరికట్టడానికి ప్రయత్నిస్తోంది. ఇప్పటి జోరుతో సాగితే త్వరలోనే మావోయిస్టుల జాడలు కనిపించకుండా పోయినా ఆశ్చర్యం లేదు. వారి హింసాత్మక మార్గాన్ని అణచివేయడం తప్పనిసరి అయినప్పటికీ, ఆదివాసీల అసలు సమస్యలను పరిష్కరించకుండా కేవలం హింసాత్మకంగా అణచివేయడం సరైన పరిష్కారం కాదు.మావోయిస్టుల నిర్మూలన పక్కనే, ఆ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగంగా అమలు చేసి, ప్రజలకు సరైన అవగాహన కల్పించడమే దీర్ఘకాలిక పరిష్కారం.

# క్రికెట్ ను మార్చిన ఐపీఎల్

- మెగావేలంలో అమ్ముడు పోయిన ఆటగాళ్లు
- ఐపిఎల్ కప్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఫ్రాంచైజ్ లు
- ఎంత ఖర్చుకైనా వెనుకాడని తీరు సుస్పష్టం
- గెలుపు ధీమాలో ఎవరికి వారే అనే పంథా
- మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్లు క్రీడాభిమానులకు కనుల పంట

తేజస్వి
హైదరాబాద్

ఈ రోజు (మార్చ్ 22)న ప్రారంభం కానున్న ఐపి ఎల్ కోసం దేశం అంతా ఆసక్తితో ఎదురుచూస్తుంది. ప్రారంభ మ్యాచ్ కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్లో జరుగుతుంది. ఈ సీజన్లో 10 జట్లు పాల్గొంటున్నాయి. ఈ సారి ఫ్రాంచైజ్ లు ఐపిఎల్ మెగావేలంలో భారీగా ఖర్చు పెట్టి మరి కెప్టెన్ లను దక్కించుకున్నాయి. ఇక జట్టుల కెప్టెన్ ల వివరాల్లోకి వెళ్తే, కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) – అజింక్య రహానే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) – రజత్ పటిదార్,ముంబై ఇండియన్స్ (ఎంఐ) – రోహిత్ శర్మ, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) – మహేంద్ర సింగ్ ధోనీ, సన్రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్హెచ్) – కేన్ విలియమ్సన్, రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) – సంజు సామ్సన్, పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్) – శ్రేయాస్ అయ్యర్, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) – రిషభ్ పంత్, గుజరాత్ టైటాన్స్ (జీటీ) – జోస్ బట్లర్, ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) – అక్షర్ పటేల్ లు కెప్టెన్ లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్ మార్చి 22 నుం డి మే 25 వరకు కొనసాగుతుంది, మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్లు నిర్వహించబడతాయి. ఫైనల్ మ్యాచ్ మే 25న కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్లో జరుగుతుంది. హైదరాబాద్లో ని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో మే 20 మరియు 21 తేదీల్లో క్వాలిఫయర్ 1 మరియు ఎలిమినేటర్ మ్యాచ్లు నిర్వహించ బడ తాయి. ఈ సీజన్లో గువాహటి, ధర్మశాల వంటి కొత్త వేదికలు కూడా చేరాయి, రాజస్థాన్ రాయల్స్ ,పంజాబ్ కింగ్స్ తమ కొన్ని హోం మ్యాచ్లను ఇక్కడ నిర్వహించనున్నాయి. మొత్తం 10 జట్లు 14 మ్యాచ్లు ఆడతాయి, అందులో 7 హోం మరియు 7 అవే మ్యాచ్లు ఉంటాయి. గ్రూప్ దశలో టాప్ 4 జట్లు ప్లేఆఫ్స్కు అర్హత సాధిస్తాయి.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2008లో ప్రారంభమైంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ( బిసిసి ఐ ) ఐపీఎల్ను స్థాపించింది, ముఖ్యంగా లలిత్ మోదీ ఈ లీగ్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించాడు. ఐపీఎల్ను ప్రారంభించడానికి ప్రధాన కారణం క్రికెట్కు గ్లామర్, వినోదం, వ్యాపార విలువను జోడించడం. 2007లో టీ20 వరల్డ్ కప్లో భారత జట్టు విజయం సాధించడంతో టీ20 క్రికెట్పై ఆసక్తి పెరిగింది. దానికి తోడు, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లీగ్లను అనుసరించి భారతదేశంలో ఒక టీ20 లీగ్ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. బి సి సి ఐ ప్రకటించిన వెంటనే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆటగాళ్లు, బిజినెస్ టైకూన్స్, బాలీవుడ్ స్టార్స్ ఐపీఎల్లో భాగం అయ్యారు.

2008లో ఐపీఎల్ తొలి సీజన్ ఏప్రిల్ 18న ప్రారంభమైంది. మెత్తం 8 జట్లు ఈ టోర్నమెంట్లో పోటీపడ్డాయి: చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ డేర్డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్), కోల్కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, డెక్కన్ చార్జర్స్ (ప్రస్తుత సన్రైజర్స్ హైదరాబాద్), కింగ్స్ XI పంజాబ్ (ప్రస్తుత పంజాబ్ కింగ్స్). రాజస్థాన్ రాయల్స్, షేన్ వార్న్ నాయకత్వంలో, మొదటి ఐపీఎల్ ఛాంపియన్గా నిలిచింది. 2009 లో ఐపీఎల్ దక్షిణాఫ్రికాకు మారింది. 2009లో భారత దేశంలో జరిగిన సాధారణ ఎన్నికల కారణంగా, ఐపీఎల్ దక్షిణాఫ్రికాలో నిర్వహించారు. డెక్కన్ చార్జర్స్, ఆదం గిల్క్రిస్ట్ కెప్టెన్సీలో విజేతగా నిలిచింది.

2010 లో చెన్నై సూపర్ కింగ్స్ తొలి టైటిల్ దక్కింది. మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ తొలిసారి ఛాంపియన్గా నిలిచింది. ఈ ఏడాదిలోనే ఛాంపియన్స్ లీగ్ టీ20లో సి ఎస్ కె విజయం సాధించింది. 2011 లో పుణె వారియర్స్ ఇండియా ,కోచి టస్కర్స్ కేరళ, ఐపీఎల్లో కొత్తగా చేరాయి. ఈ ఏడాది నుండి ఐపీఎల్ను 10 జట్లు ఆడాయి. సి ఎస్ కె మళ్లీ టైటిల్ గెలుచుకుంది .20 12 లో గౌతమ్ గంభీర్ నాయకత్వంలోని కోల్కతా నైట్ రైడర్స్ (కేకే ఆర్ ) ఐపీఎల్లో మొదటి టైటిల్ను గెలుచుకుంది.




2013 లో ఐపీఎల్లో స్పాట్ ఫిక్సింగ్ స్కాండల్ బయటపడింది. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్పై అవినీతి ఆరోపణలు వచ్చాయి. ముంబై ఇండియన్స్ తొలిసారి టైటిల్ గెలుచుకుంది. భారత ఎన్నికల కారణంగా ఐపీఎల్ 2014 తొలిభాగం యూఏఈలో జరిగింది. ఈ ఏడాది మళ్లీ కేకే ఆర్ విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్పై స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలతో రెండేళ్ల నిషేధం విధించారు. 2015 లో ముంబై ఇండియన్స్ మళ్లీ టైటిల్ గెలుచుకుంది. 2016 లో పూణే సూపర్ జయంట్స్,గుజరాత్ లయన్స్ కొత్తగా చేరాయి.ఇందులో సన్రైజర్స్ హైదరాబాద్ తొలిసారి ఐపీఎల్ గెలిచింది. 2017 లో ముంబై ఇండియన్స్ మూడోసారి టైటిల్ గెలిచింది. 2018 లో చెన్నై సూపర్ కింగ్స్ రెండు సంవత్సరాల నిషేధం తర్వాత తిరిగి వచ్చి ఐపీఎల్ గెలిచింది. 2019 లో చెన్నై సూపర్ కింగ్స్ రెండు సంవత్సరాల నిషేధం తర్వాత తిరిగి వచ్చి ఐపీఎల్ గెలిచింది. 2020 లో కోవిడ్–19 కారణంగా యు ఏ ఈ లో నిర్వహించారు. ముంబై ఇండియన్స్ ఐదో టైటిల్ గెలుచుకుంది. కోవిడ్ కారణంగా ఐపి ఎల్ 2021ను రెండు విడతలుగా నిర్వహించారు.సి ఎస్ కె మళ్లీ విజయం సాధించింది. 2022 లో కొత్తగా వచ్చిన గుజరాత్ టైటాన్స్ మొదటి సీజన్లోనే టైటిల్ గెలుచుకుంది. 2023 లో ధోనీ నాయకత్వంలోని సి ఎస్ కె ఐదోసారి టైటిల్ గెలుచుకుంది. 20 24 లో కోల్కతా నైట్ రైడర్స్ గెలిచింది.

ఈ క్రమంలో ఈ ఐపిఎల్ 2025 పై అంచనాలు కూడా పెరిగాయి. ఇప్పటికే ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన టీ20 లీగ్గా ఐపీఎల్ నిలిచింది. ప్రతీ సంవత్సరం వేలంలో భారీ ధరలకు ఆటగాళ్ల ను కొనుగోలు చేస్తున్నారు. టీమ్స్ లో గ్లోబల్ క్రికెటర్లతో పాటు యువ భారతీయ ఆటగాళ్లకు అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది వీక్షకులు ఉంటారు. 2008లో ప్రారంభమైన ఐపీఎల్, ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ను పూర్తిగా మార్చేసింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు, అద్భుత ఆటగాళ్లు, ఆఖరి బంతి వరకూ ఉత్కంఠగా సాగే మ్యాచ్లు ఈ లీగ్కు అసలైన ఆకర్షణ. 2025 ఐపీఎల్ లో ఎవరూ రికార్డులు సృష్టిస్తారో వేచి చూడాల్సిందే.

# నేర - ధన రాజకీయాలకు అడ్డు కట్ట పడేదెప్పటికి?

- ఎన్నికలలో ధన ప్రవాహాన్ని నిలువరించాల్సిన వారే ప్రోత్సహిస్తున్నారు
- దీంతో రాజకీయాలు కొందరి చేతుల్లో బంధీగా మారుతున్న వైనం
- నేరస్తులతో కలగలసి ప్రజాస్వామ్య వ్యవస్థనే పడగొడుతున్నాయి
- దేశ వ్యాప్తంగా 4,123 మంది శాసన సభ్యులలో 45 శాతం పై క్రిమినల్ కేసులు
- అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక వాస్తవిక పరిస్థితికి అద్దం

జె.జె.సి.పి. బాబూరావు
94933 19690

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ 'ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాల'తో కొట్టుమిట్టాడుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించని పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రకంగా నేడు దేశంలో నీతివంతమైన రాజకీయాలకు ఏమాత్రం చోటు లేకుండా పోవడం నిజంగా విచారకరం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా స్పష్టంగా నిర్వచించారు. కాని నేటి ప్రజాస్వామ్య భారతం అంతా మాఫియా మరియు మనీ విషపు కోరల్లో బంధీగా మారి అప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. నేడు దేశంలో ప్రజాస్వామిక రాజకీయాలు కనుమరుగుతూ క్రమంగా నేర రాజకీయాలు మరియు ధన రాజకీయాలుగా చలామణి కావడం తద్వారా ప్రజాస్వామ్య మనుగడకు అంతులేని నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి.

ఎన్నికలు – ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనం ప్రకారం 28 రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత అసెంబ్లీలలోని 4,123 మంది శాసన సభ్యుల లో 4,092 మంది శాసన సభ్యుల అఫిడవిట్లను పరిశీలించి అనేక విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ రిపోర్ట్ ప్రకారం మెత్తం శాసన సభ్యులలో 45 శాతం అంటే 1,861 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లుగా వెల్లడి కావడం నేర రాజకీయాల పరాకాష్టను చాలా స్పష్టంగా ఎత్తి చూపుతుంది. ఏకంగా 45 శాతం మంది నేర చరిత్రని కలిగి ఉండడం విస్మయానికి గురిచేయడమే కాకుండా ఆంతిమంగా 'ప్రజాస్వామ్య పరాభావాన్ని చాలా స్పష్టంగా ఎత్తి చూపింది' అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ విధంగా 45 శాతం మంది సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయిననూ వారు నిస్సిగ్గుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగడం 'ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ'గా మిగిలిపోతుంది అని ఖచ్చితంగా చెప్పవచ్చు.

అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) తన నివేదికని రాష్ట్రాల పరిశీలిస్తే సాధారణ కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు 70 శాతం నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 174 మంది శాసన సభ్యులలో మొత్తం 138 మంది క్రిమి నల్ కేసులను ఎదుర్కొంటున్నారు అని చాలా స్పష్టంగా అవగతమవుతుంది. కేరళలో 69 శాతం, తెలంగాణలో 69 శాతం, బీహార్ లో 66 శాతం, మహారాష్ట్రలో 65 శాతం, తమిళనాడులో 59 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ( 56 శాతం) అగ్రస్థానంలో ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ (50 శాతం), బీహార్ (49 శాతం), ఒడిషా (45 శాతం), జారండ్ (45 శాతం) మరియు మహారాష్ట్ర (41 శాతం) తదితర రాష్ట్రాలు ఉండడాన్ని గమనించవచ్చు.




ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీలో అత్యధికంగా ఉండడాన్ని గమనించవచ్చు. ఆ పార్టీకి చెందిన 134 మంది శాసన సభ్యులలో 115 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు కావడం తద్వారా క్రిమినల్ కేసులలో దేశంలోనే తెలుగుదేశం పార్టీ 86 శాతంతో టాప్లో ఉండడమే కాకుండా 61 శాతం (82 మంది) శాసన సభ్యులు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటుందడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు.

ఇక మిగతా ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే ద్రవిడ మున్నేట్ర కజగం శాసన సభ్యులలో 74 శాతం మంది శాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీ శాసన సభ్యులలో 62 శాతం మంది శాసన సభ్యులు, ఆప్ శాసన సభ్యులలో 56 శాతం మంది శాసన సభ్యులు, కాంగ్రెస్ శాసన సభ్యులలో 52 శాతం మంది శాసన సభ్యులు, తృణమూల్ కాంగ్రెస్ శాసన సభ్యులలో 41 శాతం మంది శాసన సభ్యులు మరియు బి.జె.పి.కి చెందిన శాసన సభ్యులలో 39 శాతం మంది శాసన సభ్యులు ఆయా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.

అలాగే ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీకి చెందిన శాసన సభ్యులలో 31 శాతం మంది శాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీకి చెందిన 44 శాతం మంది శాసన సభ్యులు, ఆప్కి చెందిన శాసన సభ్యులలో 28 శాతం మంది శాసన సభ్యులు, కాంగ్రెస్కు చెందిన 30 శాతం శాసన సభ్యులు, పశ్చిమ బెంగాల్ను పాలిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ శాసన సభ్యులలో 34 శాతం మంది శాసన సభ్యులు మరియు బి.జె. పి. కి చెందిన శాసన సభ్యులలో 26 శాతం మంది శాసన సభ్యులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ రకంగా ఆయా జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలకు చెందిన శాసన సభ్యులు క్రిమినల్ కేసులు మరియు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు.

అదేవిధంగా దేశవ్యాప్తంగా 54 మంది శాసన సభ్యులు హత్యా నేరాలను ఎదుర్కొంటుండగా 226 మంది శాసన సభ్యులు హత్యాయత్నానికి పాల్పడ్డ నేరాలను ఎదుర్కొంటున్నారు. అలాగే 127 మంది శాసన సభ్యులపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉండగా వారిలో 13 మంది శాసన సభ్యులపై అత్యాచారం అభియోగాలు మోపబడి ఉండడం గమనార్హం. మహిళలపై నేరాలకు పాల్పడిన అత్యాచార నిందితులు శాసనసభ సభ్యులుగా కొనసాగుతూ ఉండడం ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చయగా నిలుస్తుంది. ఈ రకంగా ప్రజాప్రతినిధులు ఆయా క్రిమినల్ కేసులు మరియు తీవ్రమైన నేరారోపణలతో పాటు హత్యా నేరాలలోనూ ఆరితేరడం సిగ్గుచేటు.

అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో సగటున శాసన సభ్యుల ఆస్తుల విలువ రూ.17.92 కోట్లు కాగా కేవలం నేరారోపణలు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల సగటు ఆస్తులు రూ.20.97 కోట్లుగా ఉండడాన్ని కూడా ఈ ఎ.డి.ఆర్ నివేదిక చాలా స్పష్టంగా వెలుగులోకి తీసుకురావడాన్ని సైతం గమనించవచ్చు. మొత్తంగా ఈ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక అనేక నేరమయ నీచ రాజకీయాలను బహిర్గతపరిచింది. నేడు దేశ రాజకీయాలలో ప్రజాప్రతినిధుల నేరాలు రోజురోజుకు పెరుగుతుండడం కడు విచారకరం. అందువల్ల ప్రజాస్వామ్యంలో నేరమయ రాజకీయాలకు ఏమాత్రం స్థానం కల్పించరాదు. నేరాలను నిలువరించే దిశలో ప్రభుత్వాలు తగిన విధంగా వ్యవహరించడం లేదు విమర్శలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి.

నేడు భారతదేశ రాజకీయాలు ఓట్లు, నోట్లు, సీట్లు అనే విధంగా మారడం అసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కివేశాయి. చెమట చుక్కలు చిందించకుండా ప్రజల సొమ్ముని దోచుకుని రాత్రికిరాత్రే కోటీశ్వరులుగా ఎదిగే అవకాశాలు భారత దేశ రాజకీయాలు కల్పించడం కడు విచారకరం. ఈ నివేదికను చాలా సునిశితంగా పరిశీలిస్తే ఆయా పార్టీలు అన్ని కూడా నేర మరియు ధన రాజకీయాలలో పాలుపంచుకుంటూ ప్రజాస్వామ్య పునాదులను సైతం పెకిలిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈరోజుల్లో కనీసం గ్రామ పంచాయితీ సర్పంచ్ గాను గెలవడానికి కూడా కోటి రూపాయల దాకా కూడా ఖర్చు చేస్తున్న హెచ్చు ఘటన లు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీరా ఎన్నికల్లో గెలిచాకా 'దోచుకోవడం మరియు దాచుకోవడం' తప్పితే వారు ప్రజలకు ఒరగబెట్టేది ఏమి ఉండదు. డబ్బులు ఉన్నవారే నేడు రాజకీయాలలో రాణిస్తున్నారు తప్ప సామాన్యులకు రాజకీయాలలో రాణించే అవకాశాలు కనుచూపుమేరలో కూడా కనబడడం లేదు. ఎన్నికలను సజావుగా అవినీతి మరియు అన్యాయాలకు తావు ఎన్నికలను నిర్వహించడంలో ఎన్నికల కమీషన్లు సైతం విఫలం కావడం కూడా నేర మరియు ధన రాజకీయాలు మరింతగా పెట్రేగిపోవడానికి దోహదం చేస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువల్ల ఎన్నికల కమీషన్ నిద్రావస్థ నుండి మేల్కొని నేర మరియు ధన రాజకీయాలను పూర్తిగా నిలువరించే దిశగా ప్రక్షాళన గావించే విధంగా తగిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

# టిటిడి పై తెలంగాణ సీఎం వ్యాఖ్యలు సరికాదు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం పై చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రేరేపించబడినవి. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడానికి, హిందూ మనోభావాలను కలుషితం చేయడానికి జరుగుతున్న ఈ ప్రయత్నం పూర్తిగా తప్పుడు సమాచారం ఆధారంగా సాగుతోంది. టీటీడీ భక్తులకు అందిస్తున్న సేవలను తుంచిపెట్టి, అవాస్తవ ప్రచారం చేయాలనే ఉద్దేశంతోనే ఈ వ్యాఖ్యలు వచ్చాయి.

తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల మధ్య ఎటువంటి ప్రాంతీయ భేదాభిప్రాయాలకు ఆస్కారం లేకుండా సేవలను అందిస్తోంది. భక్తుల కోసం పరిపూర్ణ నిబద్ధతతో పని చేసే ఈ సంస్థ, రాష్ట్రాల మధ్య తారతమ్యాన్ని కట్టిపెట్టే ప్రసక్తే లేదు.

ప్రత్యేక ప్రవేశ దర్శనం (₹300 టికెట్లు) మరియు విఐపీ దర్శనాలను పూర్తిగా పారదర్శకంగా ఆన్లైన్ ద్వారా అందిస్తున్న నేపథ్యంలో, ఎవరైనా సమాన హక్కులతో స్వామివారి దర్శనం పొందవచ్చు. వేలాది మంది తెలంగాణ భక్తులు ప్రతిరోజూ స్వయంగా టికెట్లు బుక్ చేసుకుని దర్శనం చేసుకుంటున్నారు.

ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు విఐపి బ్రేక్ దర్శనానికి మాత్రమే పరిగణనలోకి తీసుకోబడతాయి. వీటికి కూడ పరిమితి ఉండడంతో, ప్రతి సిఫారసును మంజూరు చేయడం సాధ్యపడదు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను టీటీడీ తిరస్కరించిందన్న ఆరోపణ పూర్తిగా అవాస్తవం. మార్చి 24, 2025 నుంచి తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసులను పరిగణనలోకి తీసుకుంటామని టీటీడీ ఇప్పటికే స్పష్టంగా తెలిపింది. అయినప్పటికీ, రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ వ్యవహారాన్ని ఆందోళనపరిచేలా చూపించే ప్రయత్నం జరుగుతోంది.

తిరుమల తిరుపతి దేవస్థానం ఏపీ ప్రభుత్వానికి చెందినదన్న ప్రచారం అసత్యం. టీటీడీ హిందూ ధార్మిక సంస్థగా మాత్రమే పనిచేస్తుంది. పాలకమండలి తీసుకునే ప్రతి నిర్ణయం భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జరుగుతుంది. ఏ రాష్ట్రానికీ ప్రాధాన్యత ఇవ్వకుండా, ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా, నిష్పాక్షికంగా భక్తులకు సేవలందించడం దీని ధర్మం. తెలంగాణ భక్తులను చిన్నచూపు చూస్తున్నారన్న విమర్శలు పూర్తిగా నిరాధారమైనవి.

ఎందుకంటే తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల భక్తులు ఒకే విధంగా సేవలను పొందుతున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు రాలేదు.

రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక మాత్రమే ఈ విమర్శలు రావడం అనుమానాస్పదంగా ఉంది. తిరుమలపై తప్పుడు ఆరోపణలు చేయడం ద్వారా భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్న ఈ ప్రయత్నం తగదు. టీటీడీ భక్తులకు ఎప్పుడూ నిష్పాక్షికమైన సేవలను అందిస్తూ, పారదర్శకంగా నిర్వహణ సాగిస్తూ ఉంది. హిందూ భక్తుల మనోభావాలతో రాజకీయం చేయడం అనవసరం. భక్తుల విశ్వాసాన్ని కలతపెట్టే తప్పుడు ఆరోపణలు వ్యాప్తి చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.టీటీడీ ధార్మిక విధేయతతో పనిచేస్తూ, ప్రతి భక్తుడికి సమాన న్యాయం చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇది హిందూ భక్తుల విశ్వాసానికి నిలయంగా కొనసాగుతూనే ఉంటుంది. రాజకీయం కోసం టీటీడీపై అసత్య ఆరోపణలు చేయడం భక్తుల మనసులను కలతకు గురిచేయడం తప్ప మరేమీ చేయదు..

అప్పన్న గొనప
9440733620

# విధి నిర్వహణలో నైపుణ్యాలు అవసరం: లింక్డ్‌ఇన్ స్కిల్స్ ఆన్ ది రైజ్ 2025

హైదరాబాద్, 20 మార్చి 2025: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్ వర్క్ అయిన లింక్డ్‌ఇన్, 'స్కిల్స్ ఆన్ ది రైజ్ 2025' జాబితాను విడుదల చేసింది, నిపుణులు తమ ఉద్యోగ విధులలో ముందుండటానికి పెట్టుబడి పెట్టవలసిన 15 నైపుణ్యాలను ఇది వెల్లడించింది. భారతదేశంలో కంపెనీలు నియమించుకుంటున్న టాప్5 వేగంగా అభివృద్ధి చెందుతున్న నైపుణ్యాలలో సృజనాత్మకత మరియు ఆవిష్కరణ (#1), కోడ్ సమీక్ష (#2), సమస్య పరిష్కారం(#3), ప్రీ-స్క్రీనింగ్ (#4), మరియు వ్యూహాత్మక ఆలోచన(#5) ఉన్నాయి. భారతదేశంలో 2030నాటికి చాలా ఉద్యోగాలలో ప్రస్తుతం ఉపయోగించే 64% నైపుణ్యాలు మారుతాయని అంచనా వేయబడినందున, లింక్డ్‌ఇన్ పరిశోధన ప్రకారం 25% మంది నిపుణులు భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలు లేవని ఆందోళన చెందుతున్నారు. లింక్డ్ కెరీర్ ఎక్స్ పర్ట్ మరియు ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరాజిత బెనర్జీ మాట్లాడుతూ, "ఇండియా ఇంక్. ప్రాథమిక నైపుణ్యాల పునఃస్థాపనను ఎదుర్కొంటోంది. ఏఐ మనం పనిచేసేవిధానాన్ని మారుస్తున్నందున, సృజనాత్మకత, సమస్య పరిష్కారం, వ్యూహాత్మక ఆలోచన వంటి సాఫ్ట్ స్కిల్స్ ఇకపై 'కలిగి ఉండటం అనేది మంచిది' మాత్రమే కాదు అవి వ్యాపారానికి కీలకమైనవి. అదే సమయంలో, అన్ని ఉద్యోగ విధుల లో ఏఐ అక్షరాస్యత ఒక ప్రాథమిక అంచనాగా మారుతోంది. యజమానులు కస్టమర్ ఎంగేజ్మెంట్, స్టేక్ హోల్డర్ నిర్వహణను కూడా రెట్టింపు చేస్తున్నారు, వ్యాపార చతురతను గతంలో కంటే మరింత విలువైనదిగా మారుస్తున్నారు. ఈ సంవత్సరం "స్కిల్స్ ఆన్ ది రైజ్" జాబితా అనేది 2025లో కంపెనీలు నియమించు కుంటున్న నైపుణ్యాలను గుర్తించడానికి మరియు నేర్చుకోవడానికి నిపుణులకు తప్పనిసరిగా ఉండవలసిన వనరు" అని అన్నారు.




## మచ్లీపట్నంలో రాంరాజ్ షోరూమ్ ప్రారంభం



దక్షిణాదిన తెల్లటి దుస్తుల అమ్మకాలలో మంచి పురోగతిని సాధించిన రాంరాజ్ కాటన్ కంపెనీ అన్ని ముఖ్యమైన కేంద్రాలలో తన షోరూమ్స్‌ను ప్రారంభిస్తోంది. ఇప్పటికే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయుల కోసం, ఇ ఆన్‌లైన్ అమ్మకాలను ప్రారంభించడంతో పాటు శ్రీలంక, సింగపూర్, మలేషియా మరియు ఇతర దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. రామరాజ్ కాటన్ కంపెనీ తన తదుపరి కొత్త షోరూమ్ను ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నంలో మార్చి 20, 2025న 7/475, 7/476, గొడుగుపేట, బ్యూడా వన్ టాకీస్ ఎదురుగా, మచ్లిపట్నం - 521001 వద్ద ప్రారంభించింది. ఏపి గనులు మరియు భూగర్భ శాస్త్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర షోరూమ్‌ను ప్రారంభించగా సీనియర్ టిడిపి నాయకుడు, & ఎపి గ్రంథాలయల మాజీ ఛైర్మన్,గొర్రెపాటి గోపి చంద్ దీపప్రజ్వలన చేసారు. పువ్వాడ రామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులు మొదటి కొనుగోలు చేసారు. రామ్‌రాజ్ షోరూమ్ సిబ్బంది, అతిధులకు ఆత్మీయ స్వాగతం పలికారు.

## మధుమేహ చికిత్స కోసం జెనియా




టైప్ 2 మధుమేహం ఉన్నవారిలో గ్లైసెమిక్ నియంత్రణ, గుండె వైఫల్యం మరియు దీర్ఘకాలిక మూత్రపిండ సంరక్షణ కోసం సుప్రసిద్ధ ఎస్‌జిఎల్‌టి 2 ఇన్హిబిటార్ అయిన జెనియా (ఎంపాగ్లిఫ్లోజిన్ మరియు దాని కలయికలు)ను భారతీయ బహుళజాతి ఆరోగ్య సంరక్షణ సంస్థ USV విడుదల చేసింది. ఈ విడుదల రూ. 1,100 కోట్ల ఎస్‌జిఎల్‌టి 2ఐ మార్కెట్లో యుఎస్‌వి ఉనికిని మరింతగా బలోపేతం చేస్తుంది. నోటి ద్వారా తీసుకునే మధుమేహ చికిత్స ఔషధాలలో దాని నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది. జెనియా (ఎంపాగ్లి ఫ్లోజిన్ 10ఎంజి & 25 ఎంజి), జెనియా ఎం (ఎంపాగ్లిఫ్లోజిన్12.5 ఎంజి + మెటాఫార్మిన్ 500 ఎంజి ఐఆర్ R / 1000 ఎంజి ఈఆర్), మరియు జెనియా ఎస్‌టి (ఎంపాగ్లిఫ్లోజిన్ 25 ఎంజి + సిటాగ్లిప్టిన్ 100 ఎంజి)ను యుఎస్‌వి పరిచయం చేసింది. ఈ ఆవిష్కరణ గురించి యుఎస్వి మేనేజింగ్ డైరెక్టర్ప్రశాంత్ తివారీ మాట్లాడు తూ "భారతదేశంలో 101 మిలియన్లకు పైగా టైప్2 డయాబెటిస్, 136 మిలియన్ల మంది ప్రీడయాబెటిస్ సమస్యలతో బాధపడుతున్నారు. జెనియాతో, మేము ఈ విభాగంలో మా నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ ఆధునిక డయాబెటిస్ సంరక్షణకు అవకాశాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మెరుగైన రోగి ఫలితాల కోసం సరసమైన, అధిక-నాణ్యత చికిత్సలను అందించడానికి యుఎస్‌వి కట్టుబడి ఉంది" అని అన్నారు.

### బ్రేక్ ఫాస్ట్ సెరియల్ పోర్ట్ ఫోలియోను విస్తరించిన నెస్లే




నెస్లే ఇండియా తన తాజా ఆఫర్‌ను అల్పాహార తృణధా న్యాల కేటగిరీలో ఆవిష్కరించ డానికి ఉత్సాహంగా ఉంది - మంచ్ చోకో ఫిల్స్, ఇప్పుడు భారతదేశం అంతటా అందు బాటులో ఉంది. ఈ తృణధా న్యం ఒక కరకరలాడే ఔటర్‌షెల్ మరియు చాక్లెట్ ఫిల్లింగ్‌తో కూడిన అద్భుతమైన కలయికతో అల్పాహారాన్ని ఉత్తేజపరిచేలా సెట్ చేయబడింది, ఇది అనుభూతి-గుడ్ మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ అనుభూతిని కోరుకునే వారికి ఇది సరైనది. రిచ్ మిల్క్ చాక్లెట్ ఫిల్లింగ్‌తో, నెస్లే మంచ్ చోకోఫిల్స్ ప్రతి కాటులోనూ ఆనందాన్ని కలిగిస్తాయి. ప్రారంభోత్సవం గురించి నెస్లే ఇండియా, బ్రేక్ ఫాస్ట్ సెరియల్స్ డైరెక్టర్ వరుణ్ సేతురామన్ మాట్లాడుతూ, "నెస్లేలో, మేము భారతదేశం అంతటా అల్పాహారం పట్టికలలో ఉత్సాహం మరియు ఆవిష్కర ణలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. మంచ్ చోకోఫిల్స్ వారి రోజును నవ్వుతూ, నవ్వుతూ ప్రారంభించాలని కోరుకునే వినియోగదారుల కోసం మరియు వినియోగదారుల ఉదయానికి వైవిధ్యం." అన్నారు.

### నిఫ్టీ 1డి రేట్ లిక్విడ్ ఇటిఎఫ్ ప్రారంభించిన ఏంజెల్ వన్

ముంబై : ఏంజెల్ వన్ అసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ లిమిటెడ్, ప్రముఖ ఫిన్‌టెక్ ప్లేయర్ ఏంజెల్ వన్ లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ - ఏంజెల్ వన్ నిఫ్టీ 1డి రేట్ లిక్విడ్ ఇటిఎఫ్ - గ్రోత్, ఓపెన్-ఎండ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్ 1డి నిఫ్టీ ఇన్డెక్స్. కొత్త ఫండ్ ఆఫర్ 20 మార్చి 2025 నుండి 24 మార్చి 2025 వరకు సబ్ స్క్రిప్షన్ కోసం తెరవబ డుతుంది. ప్రారంభోత్సవంలో ఏంజెల్‌వన్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & సీఈఓ హేమెన్ భాటియా మాట్లాడుతూ, "ఏంజెల్ వన్ నిఫ్టీ 1డి రేట్ లిక్విడ్ ఇటిఎఫ్ - గ్రోత్ అనేది పెట్టుబడిదారులకు వారి నిష్క్రియ నిధులపై రాబడిని ఆప్టిమైజ్ చేయడానికి స్మార్ట్ మరియు సమర్థవంతమైన మార్గాన్ని అందించడానికి రూపొందించబడింది అన్ని రకాల పెట్టుబడిదారుల కోసం సాధనం."ఇది అన్నారు.

### సరికొత్త డీల్స్‌తో క్లియర్ ట్రిప్ 'క్లియర్ చాయిస్'




వేసవి ప్రయాణ సీజన్ వేగంగా సమీపిస్తుండటంతో , ఫ్లిప్‌కార్ట్ కంపెనీ అయిన క్లియర్ ట్రిప్, దాని అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న #నేషన్ ఆన్ వెకేషన్ సేల్ యొక్క మూడవ ఎడిషన్‌తో తిరిగి వచ్చింది. మార్చి 20న ప్రారంభమయ్యే ఈ 9 రోజుల ప్రయాణ మహోత్సవం, విమానాలు, హోటళ్ళు మరియు ఇతర ప్యాకేజీలలో అతిపెద్ద డిస్కౌంట్లను తీసుకువస్తుంది, వినియోగదారులు తమ కలల సెలవులను సాటిలేని ధరలకు బుక్ చేసుకునే అవకాశం దీని వలన లభిస్తుంది. మింత్రా మరియు ఫ్లిప్ కార్ట్ లాయల్టీ సభ్యులు క్లియర్ ట్రిప్ మరియు ఫ్లిప్‌కార్ట్ ట్రావెల్ ప్లాట్ ఫామ్‌లపై ప్రత్యేకమైన డిస్కౌంట్‌లు మరియు ఆఫర్లను కూడా పొందుతారు. ఈ ప్రారంభం గురించి క్లియర్‌ట్రిప్ చీఫ్ గ్రోత్ & బిజినెస్ ఆఫీసర్ అనుజ్ రాఠీ మాట్లాడుతూ "ప్రయాణధరల నమూనాలలో ఆవిష్కరణలను తీసుకురావటానికి క్లియర్‌ట్రిప్ కట్టుబడి ఉంది.రాబోయే నెలల్లో విమాన ఛార్జీల ధరలు గణనీయంగా పెరుగుతాయని అంచనావేయబడినందున,ఈ ఎడిషన్ ప్రయాణికులు ముందుండటానికి సహాయప డేందుకు మాదైన మార్గం. ముందుగానే ప్రణాళిక చేసుకోవడం ద్వారా, కస్టమర్‌లు ధరల హెచ్చుతగ్గుల యొక్క అనిశ్చితిని నివారించుకోవచ్చు. ప్రయాణాన్ని ఇబ్బంది లేని, సరసమైన మరియు ఉత్తేజకరమైన విధంగా ఆస్వాదించవచ్చు" అని అన్నారు.

# వరుసగా ఐదో రోజూ లాభాలే

### 77 వేలు దాటిన సెన్సెక్స్




హెవీ వెయిట్ షేర్లతో పాటు మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయిస్తున్నాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి.

భారీ నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు రికవరీ బాట పట్టాయి. ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ సూచీలు లాభాలను ఆర్జిస్తున్నాయి. వరుసగా ఐదో రోజు కూడా లాభాలతోనే ముగిశాయి. ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లతో పాటు మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయిస్తున్నాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి.

గురువారం ముగింపు (76,348)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం 200 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల బాట పట్టింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా ఎనర్జీ, ఫైనాన్సియల్, ఆటో స్టాక్స్ బాగా లాభపడ్డాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 77 వేలను కూడా దాటింది. చివరకు సెన్సెక్స్ 557 పాయింట్ల లాభంతో 76, 905 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 159 పాయింట్ల లాభంతో 23, 350 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్‌లో మనప్పురం ఫైనాన్స్, బీఎస్ఈ లిమిటెడ్, హింద్ పెట్రో, టిటాగర్ షేర్లు లాభాలను ఆర్జించాయి. జిందాల్ స్టెయిన్‌లెస్, వోల్టాస్, నాల్కో, సీజీ పవర్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 706 పాయింట్లు ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 530 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.97గా ఉంది.

# క్రిస్ప్‌ను ఆవిష్కరించిన ఫోన్ పే వెల్త్

మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్‌లో తెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడే ప్రత్యేక టూల్ అయిన CRISPను లాంచ్ చేశామని ఫోన్ పే వెల్త్ నేడు ప్రకటించింది. మ్యూచువల్ ఫండ్‌ను ఇన్వెస్టర్ ఎంపిక చేసేటప్పుడు, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించి, సరైన నిర్ణయం తీసుకోవడంలో ఈ టూల్ ఉపయోగపడుతుందని ఫోన్‌పే వెల్త్ తెలిపింది. భారతదేశంలో డిసెంబర్ 31, 2019 నాటికి 2 కోట్ల మంది మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లు ఉండగా, డిసెంబర్ 31, 2024 నాటికి వారి సంఖ్య 5.3 కోట్లకు చేరింది, అయితే సరైన ఫండ్‌లను ఎంచుకోవడమనేది ఇప్పటికీ చాలా మంది ఇన్వెస్టర్లకు ఒక ముఖ్యమైన సవాలుగా నిలుస్తోంది. ఈ తరుణంలో వచ్చిన ఈ స్పెషల్ టూల్ ఇన్వెస్టర్ల సమస్యకు పరిష్కారం చూపనుంది.

కన్సిస్టెన్సీ (స్థిరత్వం), రిస్క్ (ఆర్థిక నష్టం), ఇన్వెస్ట్‌మెంట్ స్టైల్ (ఇన్వెస్ట్ చేసే విధానం) ఆఫ్ ది పోర్ట్‌ఫోలియో) టూల్ అనేది, ఏదైనా ఫండ్ను ఎంపిక చేసేటప్పుడు, ఆ ఫండ్ గతంలో ఇచ్చిన రాబడిపై మాత్రమే ఇన్వెస్టర్లు ఆధారపడకుండా, అంతకు మించిన పూర్తి సమాచారాన్ని ఇస్తూ, క్లిష్టమైన సమస్యకు సమగ్రమైన పరిష్కారాన్ని అందించి వారికి సహాయపడుతుంది. రిటైల్ ఇన్వెస్టర్లు, ముఖ్యంగా వెల్త్‌టెక్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఇన్వెస్ట్ చేసే వారు, తాము ఇన్వెస్ట్ చేయాలనుకున్న ఫండ్‌ను ఎంచుకునేటప్పుడు, అది నిర్దిష్ట కాలవ్యవధిలో ఎంత బాగా పెర్ఫామ్ చేసిందన్న దానిపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఇది ఇన్వెస్టర్లు తరచుగా ఇన్వెస్ట్‌మెంట్ ఎంపికలో తప్పులు చేసేందుకు కారణమవుతోంది.

"మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడంపై ఆ ఇండస్ట్రీ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో పాటు వెల్త్‌టెక్ ప్లాట్‌ఫామ్‌ల రూపంలో మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ ప్రజలందరికీ సమానంగా అందుబాటులోకి రావడం వల్ల మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. ఫోన్ పే వెల్త్‌లో వినూత్న టూల్స్ను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా,మా ప్లాటఫామ్‌లోఇన్వెస్ట్ చేస్తున్నవాళ్లకు సహకారం అందించడంపై మేము దృష్టి పెడుతున్నాము. ఇన్వెస్టర్లు ప్రధాన పెట్టుబడి సూత్రాలను తెలుసుకుని, పాటించడానికి, అలాగే వారి సంపద సృష్టి ప్రయాణాన్ని సరైన ఆలోచనతో ముందుకు కొనసాగించడానికి సహాయపడే పరిశోధన, టెక్నాలజీ ఆధారిత సొల్యూషన్లను డెవలప్ చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని షేర్.మార్కెట్ (ఫోన్‌పే వెల్త్) ఇన్వెస్ట్మెంట్ ప్రోడక్ట్‌ల అధిపతి నీలేష్ డి నాయక్ అన్నారు.

# ఐఎన్ 10లో చున్నీ హంతకుడు కథ




చున్నీ(దుపట్టా)తో హత్యలు చేసే హంతకుడు చివరకు పట్టుబడ్డాడు. డాక్యుబే తాజా వాస్తవిక డాక్యుమెంటరీ భారతదేశంలోనే అత్యంత కలత పెట్టే ఘోరమైన వరుస నేరాలను కళ్ల ముందు చూపుతుంది.

గోవాకు చెందిన సీరియల్ కిల్లర్ మహానంద్ నాయక్ పతనమైన కథ లోతులను వివరిస్తుంది. 16 మంది మహిళలను హత్య చేసిన ఆరోపణలను ఎదుర్కొని రెండు నేరాల్లో మాత్రమే శిక్ష పడిన మహానంద్ నాయక్ కథ ఇది. ఇప్పటికీ అతడికి విడుదలయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో., ఈ డాక్యుమెంటరీ న్యాయ వ్యవస్థలోని లొసుగులను ఎలా దుర్వినియోగం చేస్తున్నారో ఎత్తి చూపుతుంది. అలాగే బాధితుల కథలు, సంవత్సరాలుగా చట్టాన్ని తప్పించుకుని తిరుగుతున్న హంతకుడి భయానక మనస్తత్వాన్ని చూపిస్తుంది.

జగ్గర్నాట్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో, సమర్‌ఖాన్ నిర్మాణంలో పాట్రిక్ గ్రాహమ్ దర్శకత్వం వహించిన ది దుపట్టా కిల్లర్, గతంలో ఎప్పుడూ చూడని లోతైన విశ్లేషణను అందిస్తుంది. డాక్యుమెంటరీ చూసిన తర్వాత కూడా ఆ ప్రత్యక్ష కథనాలు మనల్ని వెంటాడతాయి. ఇలాంటి దారుణమైన కేసులతో మన దేశంలో ఏర్పడిన అనిశ్చిత వాతావరణాన్ని మార్చాలనే ప్రయత్నానికి, ఈ డాక్యుమెంటరీ ఒక మేల్కొలుపులా పనిచేస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది అత్యావశ్యకం.

ఐఎన్10 మీడియా నెట్ వర్క్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్య పిట్టీ ఏమంటారంటే, "డాక్యుబేలో, మేము కేవలం సమాచారం ఇవ్వాలనుకోవట్లేదు. నాటకీయతతో కూడిన మరిన్ని కథలను ప్రదర్శించాలనే తపనతో ఉన్నాము. అవి ఆసక్తిని రేకెత్తించడంతో పాటు మార్పు దిశగా నడిపిస్తాయి. దుపట్టా కిల్లర్ అనేది మన న్యాయవ్యవస్థలోని క్లిష్టమైన అంశాలు, సమాజంపై నేరం ఎలా ప్రభావం చూపిస్తుందో వివరిస్తుంది. వ్యవస్థలో జవాబుదారీతనం, సంస్కరణల అవసరాన్ని ఆకాంక్షించేవారంతా ఈ డాక్యుమెంటరీ తప్పనిసరిగా చూడాలని కోరుతున్నాం." అన్నారు. అలాగే దర్శకత్వం గురించి మాట్లాడుతూ "ఈ డాక్యుమెంటరీకి దర్శకత్వం వహించడం ఒక అనూహ్య అనుభూతినే కాదు, దిగ్భ్రాంతికరమైన చేదు అనుభవాన్నీ మిగిల్చింద'ని చెప్పారు. 'నిజ జీవిత కథలను ఎంచుకున్నప్పుడు, వాటిని చూపించడంలో, పాత్రధారుల జీవితాలను ప్రభావితం చేసే అంశాల్లో సమతుల్యతను పాటించాలని నేను నమ్ముతాను. మేము జరిగిన భీభత్సాన్ని సంచలనాత్మకంగా మార్చాలనుకోలేదు, వ్యవస్థలోని లోతైన సమస్యలను వెలుగులోకి తేవాలనుకున్నాం. ఈ నేరాలకు దారితీసిన పరిణామాలు, మూగబోయిన గొంతులను వినిపించాలనుకున్నాం .ది దుపట్టా కిల్లర్ కేవలం గతం గురించి మాత్రమే కాదు, జరుగుతున్న ప్రస్తుతం గురించి, ఇంకా భవిష్యత్తు ఎలా మారాల్సిన అవసరం ఉందో కూడా." అని వివరించారు.

# ఐకానిక్ వైట్ విస్కీ అమ్మకాల జోరు




ముంబై, మార్చ్ 2025: భారతదేశములో 3వ అతిపెద్ద స్పిరిట్స్ కంపెనీ మరియు ఐకానిక్ వైట్ విస్కీఇంటర్నేషనల్ గ్రెయిన్ విస్కీ తయారీదారు అయిన అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ (ఏబిడి), ఆర్థిక సంవత్సరములో ఇంకా మూడు వారాలు మిగిలి ఉండగా, తన ప్రధాన బ్రాండ్ ఎఫ్‌వై 24-25లో 50 లక్షల లేదా 5 మిలియన్ల కేసుల అమ్మకాలను దాటి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు తెలిపి, ప్రపంచ వ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్స్‌లో ఒకటిగా తన స్థానాన్ని బలపరచుకుంది. సెప్టెంబరు 2023లో తన ప్రారంభము నుండి, ఐకానిక్ వైట్ విస్కీ తన సమకాలీన ఉత్పత్తి డిజైన్ మరియుధృఢమైన వినియోగదారు డిమాండ్ ఆధారంగా ప్రెస్టీజ్ & అబౌ విభాగములో వేగాన్ని పుంజుకుంది.

ఐకానిక్ వైట్ విస్కీ ప్రవేశపెట్టబడినప్పుడు తూర్పు మరియు ఉత్తర భారతములో ఎఫ్‌వై22-23 లో 302 లక్షల కేసుల అమ్మకాలను రికార్డ్ చేసింది. ఎఫ్‌వై 23-24లో అమ్మకాలు 22.7 లక్షల కేసులకు పెరిగాయి, దీనితో డ్రింక్స్ ఇంటర్నేషనల్'స్ మిలియనీర్'స్ క్లబ్ రిపోర్ట్ 2024 ప్రకారం దీనికి 2023 కొరకు ప్రపంచవ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందిన స్పిరిట్స్ బ్రాండ్ గా గుర్తింపు పొందింది. తన విశేషమైన పురోగతిని కొనసాగిస్తూ, ఈ బ్రాండ్ ఎఫ్ ?వై24-25లో 50 లక్షలు లేదా 5 మిలియన్ కేసులను అధిగమించింది.

ఐకానిక్ వైట్ విస్కీ మైలురాయి గురించి ఆలోక్ గుప్త, మేనేజింగ్ డైరెక్టర్, అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్, మాట్లాడుతూ "తన అధునాతన బ్లెండ్ మరియు స్టైలిష్ ప్యాకేజింగ్ కొరకు యువతలో ప్రాచుర్యంలో ఉన్న విస్కీగా ఐకానిక్ వైట్ విస్కీ దేశములోనే మొదటి స్థానములో నిలిచి ఎఫ్‌వై 25 లో కేవలం 344 రోజులలో 50లక్షల కేసులను దాటడం అనేది ఏబిడికి ఒక నిర్వచించే క్షణము. ఈ బ్రాండ్ ఎల్‌డిఏ బ్రాకెట్‌లోకి ప్రవేశిస్తున్న వయసుకు వచ్చిన వినియోగదారుల ఊహలను తెలుసుకోగలుగుతున్న విధానానికి, అలాగే ప్రతిష్ఠాత్మక ప్రపంచవ్యాప్త విస్తరణ ప్రణాళికలతో 5 దేశాలలో అంతర్జాతీయ గుర్తింపు పొందినందుకు మేమెంతో గర్విస్తున్నాము. ఈ మైలురాయి దేశీయంగా మరియు ప్రపంచవ్యాప్తంగా మా ఏకీకృత తయారీ మరియు పంపిణి బలాలను పెంచుతూ, అధిక-మార్జిన్ ప్రెస్టీజ్ అండ్ అబౌ విభాగములో మా ఉనికిని పెంచడముపై మా వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుంది." అన్నారు.

# ఉగాది ఆఫర్‌లు ప్రకటించిన సామ్సంగ్




గురుగ్రామ్ : భారతదేశంలో అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, గుడి పడ్వా మరియు ఉగాదిని వేడుక జరుపుకోవడానికి తమ ప్రత్యేకమైన ఫెస్టివ్ క్యాంపెయిన్ను ప్రీమియం ఏఐ పెద్ద స్క్రీన్ టీవీలపై ప్రారంభించింది, మార్చి 31, 2025 వరకు జరిగే ఈ ప్రచారం వినియోగదారులకు వారి గృహ వినోద అనుభవాన్ని ఆధునీకరించటానికి సాటిలేని ఆఫర్‌లను అందిస్తుంది.

గృహ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్తూ , సామ్ సంగ్ యొక్క ప్రీమియం శ్రేణి టీవీలు ఏఐ -ఆధారిత చిత్ర నాణ్యత, లీనమయ్యే ధ్వని మరియు సొగసైన డిజైన్ లను అందిస్తాయి. వినియోగదారులు ఎంపిక చేసిన కొనుగోళ్లపై రూ. 2,04,990 వరకు విలువైన ఉచిత టీవీని లేదా రూ. 90,990 వరకు విలువైన ఉచిత సౌండ్బార్ను కూడా పొందవచ్చు

"సామ్సంగ్ వద్ద, మేము అత్యాధునిక సాంకేతికతను ఆకర్షణీయమైన డీల్లతో కలిపి అందించడం ద్వారా, అత్యుత్తమ సాంకేతికతను వారి ఇళ్లలోకి తీసుకు వచ్చి వినియోగదారుల వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తుంటాము.

మా ప్రీమియం ఏఐ -శక్తితో కూడిన టీవీలు వినోదాన్ని పునర్నిర్వచించాయి, అసమానమైన చిత్ర నాణ్యత, లీనమయ్యే శబ్దం మరియు సజావుగా కనెక్టివిటీని అందిస్తున్నాయి. మేము ఆసమ్ ఇండియాతో పండుగల మాసాన్ని జరుపుకుంటున్నప్పుడు, సామ్ సంగ్ యొక్క ఏఐ - శక్తితో కూడిన టీవీల శ్రేణిపై ప్రత్యేకమైన డీల్‌లను అందించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ఉత్తేజకరమైన పండుగ ఆఫర్‌ల ద్వారా, వినియోగదారులు తమ వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచుకోవడానికి, తమ ప్రియమైనవారితో సాధ్యమైనంత లీనమయ్యే విధంగా వేడుక జరుపుకోవడానికి వీలు కల్పించడం ద్వారా ప్రీమియం హోమ్ ఎంటర్ టైన్ మెంట్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము," అని సామ్సంగ్ ఇండియా విజువల్ డిస్ ప్లే బిజినెస్ సీనియర్ డైరెక్టర్ విప్లవేష్ డాంగ్ అన్నారు.

## వాణిజ్య వాహనాలకు పూనావాలా ఫిన్‌కార్ప్ రుణాలు




ముంబై: కన్స్యూమర్& ఎంఎస్ఎంఈ రుణాలపై దృష్టి సారించిన, సైరస్ పూనావాలా గ్రూప్ ప్రమోట్ చేసిన ఎన్‌బిఎఫ్‌సి పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్, తమ వాణిజ్య వాహన సెక్యూర్డ్ లోన్ వ్యాపారాన్ని ప్రారంభించడంతో దాని ఉత్పత్తి శ్రేణిని విస్తరించింది. సివీ ఆపరేటర్లకు రవాణా సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా అవసరమైన లాజిస్టిక్స్ మరియు సరఫరా చైన్ రంగాలను బలోపేతం చేయడం ఈ కొత్త ఆఫర్ లక్ష్యం. ఈ ఆవిష్కరణలో భాగంగా, పూనావాలా ఫిన్‌కార్ప్ దాని రిస్క్-ఫస్ట్ విధానంతో అనుసంధానించబడిన సాంకేతిక పరిష్కా రాన్ని కూడా పరిచయం చేసింది. ఇది కస్టమర్లకు డాక్యుమెంటేషన్ ప్రక్రియను తగ్గించడంతో పాటుగా వేగవంతమైన టర్నరౌండ్ సమయం, సౌకర్యవంతమైన ఆన్బోర్డింగ్ అనుభవా న్ని అనుమతిస్తుంది. పూనావాలా ఫిన్‌కార్ప్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ అరవింద్ కపిల్ మాట్లాడుతూ,"వాణిజ్యరవాణా రంగం మన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతోంది. మా కొత్త వాణిజ్య వాహన రుణం క్రమబద్ధీకరించబడిన ప్రక్రియలు, ఇబ్బంది లేని డాక్యుమెం టేషన్తో రవాణాదారుల ఆర్థిక అవసరాలను తీర్చటం సులభతరం చేస్తుంది" అని అన్నారు.

## భారతీయ ప్రకటనల పరిశ్రమలోకి ఏఐ




ముంబై : ముంబైలో జరిగిన ఐసీఏఎస్ గ్లోబల్ డైలాగ్స్ సమ్మిట్ సందర్భంగా జరిగిన గ్లోబల్ అడ్డా కార్యక్రమంలో తన తాజా నివేదిక 'యాడ్ నెక్స్ట్: ది ఏఐ ఎడిషన్' విడుదల చేసినట్లు అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ) అకాడమీ ప్రకటించిం ది. ఇది ప్రకటనల పరిశ్రమపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావంపై లోతైన అన్వేషణ. ముఖ్యంగా డైనమిక్ భారతీయ మార్కెట్పై దృష్టి సారిస్తుంది. బ్రాండ్లు వినియోగదారులతో అనుసంధానం కావడాన్ని, ప్రచారాలను గరిష్ఠ ప్రయోజనం పొందేలా చేయడం, అనుభవాలను వ్యక్తిగతీకరించడం లాంటి వాటిని ఏఐ ప్రాథమికంగా పునర్నిర్మిస్తున్నందున ఈ నివేదిక ఒక కీలకమైన దశలో వెలువడినట్లయింది. ఈ అధ్యయనాన్ని డిజైన్ టెక్ సంస్థ పారలల్ హెచ్‌క్యూ నిర్వహించింది. గూగుల్, గేమ్స్ 24X7 మద్దతుతో జరిగిన ఈ అధ్యయనం ఏఎస్సీఐ అకాడమీలో ఆలోచనా నాయకత్వ పనిలో భాగం. దీనికి డియాజియో, హిందుస్థాన్ యూనిలీవర్ మోండెలెజ్, నెస్లే, సిప్లా హెల్త్, కోకా-కోలా, కోల్గేట్, పెప్సికో, పి&జి, కెన్వ్యూ, బజాజ్ ఆటో, డ్రీమ్ స్పోర్ట్స్ మద్దతు ఇస్తున్నాయి. డిజిటల్ పర్యావరణ వ్యవస్థలోని బ్రాండ్లు, ఏజెన్సీలు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, నియంత్రణ సంస్థలు, సాంకేతిక ఆవిష్కర్తలతో సహా 27 మందికి పైగా భారతీయ ప్రముఖులు, ఆలోచనా నాయకుల దృక్పథాలను ఈ నివేదిక ఒకచోట చేర్చింది. ప్రాథమిక అధ్యయనం, ఫోకస్ గ్రూపులు, ముఖాముఖి ఇంటర్వ్యూలు, ద్వితీయ అధ్యయనం, అభిప్రాయ కథనాల కలయిక ద్వారా, ఈ నివేదిక, ప్రకటనలలో ఏఐ అందించే అవకాశాలు, సవాళ్ల గురించి సూక్ష్మస్థాయి అవగాహనను అందిస్తుంది.

## సిగ్నేచర్ గ్లోబల్ షేర్లకు నువామా సిఫార్స్

సిగ్నేచర్ గ్లోబల్ (ఇండియా) లిమిటెడ్ షేర్లను కొనుగోలు చేయాలని బ్రోకరేజ్ సంస్థ నువామా సిఫార్సు చేసింది, ప్రస్తుత మార్కెట్ ధర కంటే 35% ఎక్కువ, రూ. 1,436 లక్ష్య ధరను ఇది నిర్ణయించింది. మార్చి 17, 2025న మార్కెట్ ముగింపు నాటికి, ఈ స్టాక్ ఒక్కో షేరుకు రూ.1,062.95 వద్ద ట్రేడవుతోంది. సిగ్నేచర్ గ్లోబల్ రాబోయే ప్రాజెక్టుల కోసం 21 మిలియన్ చదరపు అడుగులకు పైగా గణనీయమైన ల్యాండ్ బ్యాంక్ను నిర్మించింది, దీని అమ్మకాల సామర్థ్యం రూ. 350 బిలియన్లకు మించి ఉంటుందని అంచనా. కంపెనీ వ్యూహాత్మకంగా సదరన్ పెరిఫెరల్ రోడ్, ద్వారకా ఎక్స్ప్రెస్వే మరియు సోహ్నా వంటి అధిక-వృద్ధి చెందుతున్న సూక్ష్మ-మార్కెట్లలో భూమిని కొనుగోలు చేసింది. గురుగ్రామ్లోని అగ్రశ్రేణి డెవలపర్లు, సిగ్నేచర్ గ్లోబల్ వంటి వారు తమ ప్రాజెక్టులను త్వరగా అమ్మేస్తున్నారు. కస్టమర్ ప్రాధాన్యత నుండి ప్రయోజనం పొందుతున్నారు. నగదు సేకరణలు పెరగడం, లాభదాయకత మెరుగుపడటంతో, నగదు ప్రవాహం పెరుగుతూనే ఉంటుందని భావిస్తున్నారు. సిగ్నేచర్ గ్లోబల్ 2027 నాటికి నికర-నగదు స్థితిని సాధించే మార్గంలో ఉందని, దాని ఆర్థిక స్థిరత్వం, దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని నువామా విశ్వసిస్తోంది.

## నోటి దుర్వాసనలకు చెక్ లిస్టరీన్ మౌత్ వాష్




ప్రపంచ ఓరల్ హెల్త్ డే సందర్భంగా లిస్టరీన్, #1 ప్రపంచంలో మొదటి మౌత్ వాష్ బ్రాండ్‌ని మొదలుపెట్టింది [1] మరియు ఆఆ అగ్ర మౌత్ వాష్ పరిశ్రమ ఈ రోజు'లిస్టిన్ లాబ్స్"ని మొదలుపెట్టింది. అది ఒక చక్కని కార్యక్రమం. అది రోజూ మౌత్ వాష్‌ని ఉపయోగించడం ద్వారా చక్కని ఓరల్ కేర్ యొక్క ప్రాముఖ్యత ని హైలెట్ చేసింది మరియు అది లిస్టరిన్ యొక్క పారంపర్యాన్ని మౌత్ వాష్ రీసర్చ్ మరియు పురోగతి విభాగం లో గత 145 సంవత్సరాలుగా కొనసాగిస్తూనే ఉంది. లిస్టరిన్ ల్యాబ్స్ ఈవెంట్‌లో నోటి సంరక్షణకు సంబంధించిన అనేక ఇంటరాక్టివ్ డెమోలు మరియు సైంటిఫిక్ ఇమ్మర్షన్ లు ఉన్నాయి, ఇందులో 'బ్రష్ చేసిన తర్వాత కూడా మీ నోటిలో ఏమి మిగిలి ఉంటుంది, 'మౌత్‌వాష్ కస్టమైజేషన్' స్టేషన్ అలాగే 99.9% జెర్మ్‌లను తొలగించడంలో సహాయపడే బ్రాండ్ యొక్క అధునాతన ఉత్పత్తుల ఆవిష్కరణలను ప్రదర్శించింది. ఎనామెల్ను బలోపేతం చేయడం మరియు ఫలకాన్ని తగ్గించడం ద్వారా కావిటీస్నుండి రక్షించడంలో సహాయపడుతుంది, తద్వారా సైన్స్-ఆధారిత సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ ప్రయోగాత్మక కార్యక్రమంలో ప్రముఖ ఆరోగ్య ప్రభావశీలులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన ఐడిఏ అధికారిక ఆఫీసర్ డాక్టర్ అశోక్ ధోబ్లే, గౌరవనీయులైన ఐడిఏ అధికారిక ఆఫీసర్ డాక్టర్ దీపక్ ముచ్చాల గౌరవనీయులైన ఐడిఏ జాయింట్ సెక్రటరీ డాక్టర్ సంజయ్ జోషి మరియు కెన్వ్యు ఆర్&డి బృందంతో సహా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యులతో చర్చనీయాంశమైంది.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

**నిట్ నెం.29/SE/SLPZ/GHMC/2024-25,** **తేది: 21-03-2025**

**పని పేరు:** సర్కిల్-20 & సర్కిల్-21, శేరిలింగంపల్లి జోన్, GHMC లో CC రోడ్ల కళాత్మక పెయింటింగ్ మరియు వేయడం. (5 ఐటంలు). **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 402.00 లక్షలు.** **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం :** 23-03-2025 మ॥ 1.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 28-03-2025 మ॥ 1.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** SE, SLPZ, GHMC, సెల్: 7331186858.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి జోన్, GHMC

**DIPR.RO.No.11949-PP/CL/Advt/1/2024-25 , Dt: 21-03-2025**

సూర్య
హైదరాబాద్
శనివారం
22 మార్చి 2025



## కశ్మీర్‌లో ఇప్పుడు సినిమాహాళ్లు నిండుతున్నాయి

● ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారు ● కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ఢిల్లీ: ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటున్నారని తెలిపారు. సినిమా హాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం రాజ్యసభలో మాట్లాడారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు.
"జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటున్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టుబడులు పెరిగాయి"
"ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్తాన్ కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్ను సీజ్ చేశాం" అని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.



# బొగ్గు నిల్వలతో ఆర్థిక వృద్ధి

● 1-బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడమై పిఎం అభినందనలు ● బొగ్గు దొంగతనాలను నిలువరించడం వల్లే ఉత్పత్తి పెరిగింది ● కోల్ ఇండియా నిరంతర కృషి బహు ప్రశంసనీయం ● సమాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: చరిత్రలో ఒక మైలురాయిని సృష్టిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారతదేశం రికార్డు స్థాయిలో 1-బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని దాటిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం 10 రోజులు మాత్రమే మిగిలి ఉందని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అయితే, బొగ్గు దొంగతనానికి వ్యతిరేకంగా ప్రభుత్వం పదేపదే చేసిన ప్రయత్నాల కారణంగా ఈ మైలురాయిని సాధించినట్లు తెలిసింది మరియు ఇప్పటికే ఉన్న గనుల నుండి అధిక ఉత్పత్తి, ముఖ్యంగా ఛత్తీస్గఢ్లోని గెవ్రా మరియు కుస్ముండా గనులు, ఇవి ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద బొగ్గు గనులలో ఒకటిగా ఉన్నాయి. అభివృద్ధితో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దీనిని స్వాగతించారు, ఇది భారతదేశానికి గర్వించదగిన క్షణం అని అన్నారు. "1-బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్మారక మైలురాయిని దాటడం ఒక గొప్ప విజయం, ఇంధన భద్రత, ఆర్థిక వృద్ధి మరియు స్వావలంబనపై మా నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈ ఫీట్ ఈ రంగానికి సంబంధించిన వారందరి అంకితభావం మరియు కృషిని ప్రతిబింబిస్తుంది" అని ఆయన ఒక పోస్ట్లో బదులిచ్చారు. ఇది కూడా చదవండి -అత్యాధునిక సాంకేతికతలు మరియు సమర్థవంతమైన పద్ధతులతో హోలీ మరియు రంజాన్ ప్రార్థనల సమయంలో ముస్లింలు సంయమనం పాటించాలని అజ్మీ కోరారు. భారతదేశం ఉత్పత్తిని పెంచడమే కాకుండా స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన మైనింగ్ను కూడా నిర్ధారిస్తుంది అని మంత్రి అన్నారు. "ఈ విజయం మా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్లకు ఆజ్యం పోస్తుంది, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు ప్రతి భారతీయుడికి ఉజ్వల భవిష్యత్తును నిర్ధారిస్తుంది. ప్రధాని నరేంద్రమోడీ యొక్క దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, భారతదేశం ప్రపంచ ఇంధన అగ్రగామిగా అవతరించే మార్గంలో ఉంది," అని రెడ్డి చెప్పారు. ఇది ప్రధానంగా అనేక పరిశ్రమలలో విద్యుత్ మరియు ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించబడుతుంది, ఇది ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన శక్తి వనరు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో రెండవ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారుగా ఉంది మరియు చైనా మినహా, వార్షిక బొగ్గు ఉత్పత్తిలో 1 బిలియన్ టన్నుల మార్కును దాటిన ఏకైక దేశం అవుతుంది. వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ను తీర్చడానికి దేశం బొగ్గును దిగుమతి చేసుకోవడం కొనసాగిస్తున్నప్పటికీ, దేశీయ ఉత్పత్తిని పెంచడం మరియు పునరుత్పాదక వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తిని విస్తరించడం ద్వారా 2026 నాటికి బొగ్గులో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్థిక సర్వే ఇండియా బొగ్గు ఉత్పత్తి 2023-24లో రికార్డు స్థాయిలో 997.83 మిలియన్ టన్నులకి చేరుకుంది, కోల్ఇండియా లిమిటెడ్ మరియు దాని అనుబంధ సంస్థలు 70.203 ఉత్పత్తి చేస్తున్నాయి. అయినప్పటికీ, మంత్రిత్వ శాఖ యొక్క బొగ్గు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం సుమారు 1,080 మిలియన్ టన్నులను లక్ష్యంగా చేసుకుంది. వేసవి ప్రారంభంతో, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో విద్యుత్ డిమాండ్ పెరగడం




ప్రారంభించింది మరియు ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. భారతదేశంలో బొగ్గు ఉత్పత్తిలో జార?ండ్, ఒడిశా, ఛత్తీస్గఢ్, పశ్చిమ బెంగాల్, మరియు మధ్యప్రదేశ్ వంటి కీలకమైన బొగ్గు రాష్ట్రాలు ఉన్నాయి, ఇవి దేశంలో బొగ్గు ఉత్పత్తిలో అత్యధికంగా దోహదపడతాయి. అన్ని రకాల బొగ్గులలో, బిటుమినస్ బొగ్గు భారతదేశంలో విద్యుత్ ఉత్పత్తికి అత్యంత సాధారణంగా ఉపయోగించే రకంగా పరిగణించబడుతుంది మరియు ఇది జార?ండ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్గఢ్ మరియు మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కనిపిస్తుంది.

## గాజాలో మరింత భూభాగం ఆక్రమించండి

ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఆదేశాలు



గాజా : గాజాలోని మరింత భూభాగాన్ని ఆక్రమించాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్)ను దేశ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఆదేశించారు. మరింత మంది బంధీలను విడుదల చేసేందుకు హమాస్ నిరాకరించడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది. గాజా పట్టీలోని అదనపు ప్రదేశాలను ఆక్రమించాలని కాట్జ్ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఇప్పటికే పాలస్తీనా పౌరులు ఉన్న ప్రదేశాలను ఖాళీ చేయాలని ఐడీఎఫ్ బలగాలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. "ఐడీఎఫ్ బలగాలు, ఇజ్రాయెల్ ప్రజలను రక్షించేందుకు గాజాలో సెక్యూరిటీ జోన్లను విస్తరించండి. బందీలను విడుదల చేసేందుకు హమాస్ జాప్యం చేసేకొద్దీ.. మరింత భూమిని కోల్పోతుంటుంది. దానిని ఇజ్రాయెల్లో విలీనం చేసుకొంటుంది" అని కాట్జ్ ఆదేశాల్లో పేర్కొన్నారు. బుధవారం రాత్రి నుంచి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 85 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. 133 మందికి గాయాలయ్యాయి.

**రష్యాలోని ఉక్రెయిన్ పౌరులకు పుతిన్ అల్టిమేటం**

గాజాలో సైనిక చర్య కొనసాగించేందుకు ఆయన గురువారం ఆమోదముద్ర వేశారు. బందీలు విడుదలయ్యే వరకూ గాజాపై సైన్యంఒత్తిడి పెంచాలన్నారు. ఇక అక్కడి ప్రధాన ప్రదేశాల్లో నాలుగు దళాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఐడీఎఫ్ నిన్న ప్రకటించింది. కాల్పుల విరమణ తర్వాత తొలిసారి బుధవారం ట్యాంకులు, పదాతి దళాలు ఆక్రమణకు దిగాయి. నెట్జారిమ్ కారిడార్లో ఈ సైనిక చర్య జరిగింది. రెండు వైపుల నుంచి ఉత్తర, దక్షిణ గాజాలను వేరు చేసేలా ఈ ఆపరేషన్ జరిగింది. గాజాలోని తుర్కిష్ ఆసుపత్రిని ఐడీఎఫ్ దళాలు పేల్చేశాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు ఇంటర్నెట్లో వైరల్గా మారాయి. గతంలో ఐడీఎఫ్ గాజాలో ప్రవేశించినప్పుడు తుర్కిష్-పాలస్తీనియన్ వైద్యశాలనే తమ ఆపరేషనల్ బేస్గా మార్చుకొన్నాయి. దీని కింద హమాస్ సొరంగాల నెట్వర్క్ ఉన్నట్లు గతేడాది ఐడీఎఫ్ ప్రకటించింది.

**గాజాలో తీవ్ర ఇంధన కొరత..**

గాజాలో తీవ్ర స్థాయిలో ఇంధన కొరత నెలకొంది. ఫలితంగా రెడ్ క్రిసెంట్ ఎమర్జెన్సీ వాహనాల్లో సగానికి పైగా నిరుపయోగంగా మారాయి. ఈ విషయాన్ని రెడ్ క్రాస్ ధ్రువీకరించింది. ఇక్కడ మొత్తం 53 వాహనాలు ఉండగా.. 23 మాత్రమే సాయానికి సంబంధించిన సరఫరాలు చేస్తున్నాయి.



బెంగళూరు కర్ణాటకలో 18 మంది ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడింది. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. సభా కార్యక్రమాలను అడ్డుకున్నందుకు, అధ్యక్ష స్థానాన్ని కించపరిచినందుకే వారిని సస్పెండ్ చేసినట్లు స్పీకర్ తెలిపారు.

## 'హనీ ట్రాప్' ఇష్యూ పై కర్ణాటక అసెంబ్లీలో రగడ

● 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు! ● అధ్యక్ష పీఠాన్ని కించపరిచినందుకేనన్న సర్కారు

**ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదు!**

మంత్రులు సహా అనేక మంది 'హనీ ట్రాప్'లో ఇరుక్కుపోవడం కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీజేపీ నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. సీబీఐ దర్యాప్తు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ, స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. బీజేపీ నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై, దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు తేలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని, చట్టప్రకారం దోషులకు తప్పకుండా శిక్ష పడుతుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ, అసెంబ్లీలో బీజేపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. రాష్ట్రానికి చెందిన అనేక మంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో చెప్పడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంత వరకు కనీసం 48 మంది ఇందులో ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయని అన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదని స్పష్టం చేశారు. అధికార పక్షం సహా విపక్షానికి చెందినవారు కూడా వీరిలో ఉన్నారని స్పష్టం చేశారు. అంతకు ముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ, ఒక మంత్రిపై రెండుసార్లు హనీట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనని తెలిపారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంత మంది వీటిని వాడుకుంటున్నారని చెప్పారు.

# గ్రీన్ కార్డ్ ఉన్నా వెళ్ళిపోవాల్సిందే..!

ట్రంప్ మాస్టర్ స్ట్రోక్

వాషంగ్టన్: అమెరికాలో గ్రీన్‌కార్డ్ వచ్చిందంటే చాలు.. జీవితంలో ఇక సాధించాల్సింది ఏదీ లేదు అనేంతగా ఆనందిస్తారు చాలా మంది. ఒక విధంగా అది నిజం కూడా. గ్రీన్‌కార్డ్ అంటే అమెరికాలో పర్మినెంట్ రెసిడెంట్ అయినట్లే లెక్క. ఉద్యోగం ఉన్నా లేకపోయినా అమెరికాలో హాయిగా జీవించడానికి వీళ్లు అర్హులు. అయితే, ఇప్పుడు వీళ్లను కూడా కలవరానికి గురిచేస్తోంది ట్రంప్ ప్రభుత్వం. గ్రీన్‌కార్డ్ హోల్డర్లను పరిశీలన పేరుతో కంగారు పెడుతున్నారు యూఎస్ అధికారులు. చిన్ని పొరపాట్లు ఉన్నా తరిమేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కొందరినైతే బలవం తంగా సంతకాలు చేయించుకుంటున్నారని సమాచారం. ఇంతకీ, అమెరికా లో ఏం జరుగుతోంది..? గ్రీన్ కార్డ్ హోల్డర్లు టార్గెట్ గా ట్రంప్ ప్రభుత్వం ఎలాంటి చర్యలకు దిగుతోంది..? గ్రీన్ కార్డ్ హోల్డర్లు సేఫేనా..?

**గ్రీన్ కార్డ్ హోల్డర్లే లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం బెదిరింపులు**

అమెరికాలో భారతీయులకు డొనాల్డ్ ట్రంప్ టెన్షన్ పట్టుకుంది. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదంతో భారీ మెజారిటీతో ట్రంప్ రెండోసారి దిగ్విజయం సాధించిన తర్వాత.. వలసదారుల్ని టార్గెట్ చేసింది ట్రంప్ ప్రభుత్వం. మొదటి స్టెప్‌లో.. అక్రమంగా అమెరికాలో ఉంటున్న విదేశీయుల్నీ వారి వారి దేశాలకు పంపించేస్తామనే పేరుతో.. సంకెళ్లు వేసి మరీ తరిమేశారు. ఇప్పుడు, ట్రంప్ ప్లాన్ లో ఎవ్వరూ ఊహించని రెండో దశ ప్రారంభం అయినట్లుంది. అయితే, ఇది మరింత దారుణంగా అమెరికా చట్టాలను కూడా వ్యతిరేకించడం విశేషం. అమెరికాలో గ్రీన్ కార్డ్ హోల్డర్లే లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది.

**భారతీయులుపై ఈ ప్రభావం అధికం**

అమెరికాలో గ్రీన్ కార్డ్ వచ్చిందంటే అక్కడ శాస్వత నివాసానికి అనుమతి దక్కినట్లే..! అమెరికా పౌరులకున్న హక్కులే దాదాపు వీరికీ వర్తిస్తాయి. నిజానికి, అమెరికన్ డ్రీమ్లో గ్రీన్‌కార్డ్ సాధించడమే తుది విజయమని అనుకుంటారు చాలా మంది వలసదారులు. అయితే, ఇప్పుడు ఆ కల మొత్తానికి ట్రంప్ ఎసరుపెడుతున్నారు.ట్రంప్ వలస విధానం వల్ల గ్రీన్‌కార్డ్ హోల్డర్లు అమెరికాలో బట్టలువిప్పి తనిఖీ చేయించుకోవాల్సి వస్తోంది. కొన్ని నెలలు సొంత దేశంలో ఉండి, తిరిగి అమెరికా వెళ్తుంటే.. తీవ్రమైన విచారణను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎయిర్ పోర్ట్లోనే కఠినమైన పరిశీలనకు గురౌతున్నారు. ముఖ్యంగా, అమెరికా వలసదారుల్లో అధికంగా ఉన్న భారతీయు లుపై ఈ ప్రభావం అధికంగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

**దశల వారీగా తనిఖీల సంఖ్యను పెంచుతూ ఇబ్బందులు**

ఇటీవల, బయట నుండి యుఎస్కు తిరిగి వెళ్తున్న గ్రీన్ కార్డ్ హోల్డర్లలో కొంతమందిని, యుఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారించినట్లు పలు మీడియా నివేదికలు వెల్లడించాయి. భారతీయులతో సహా గ్రీన్‌కార్డ్ హోల్డర్లను ఎయిర్ పోర్టుల్లో రాత్రిపూట నిర్బంధిస్తున్నారనీ.. దశల వారీగా తనిఖీల సంఖ్యను పెంచుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆందోళనలు వస్తున్నాయి. దీనికి తోడు.. ఇటీవల, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సహా అమెరికాలోని అగ్ర రాజకీయ నాయకులు కొందరు.. గ్రీన్ కార్డ్ హోల్డర్లకు యుఎస్‌లో ఉండటానికి నిరవధిక హక్కు లేదంటూ సంచలన కామెంట్లు చేశారు.

**యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ర్ప కారం..**

అమెరికా ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే వారిని బహిష్కరించే హక్కు ఉందని కూడా హెచ్చరించారు. ఈ మాటను కేవలం వైస్ ప్రెసిడెంట్ వాన్స్ మాత్రమే కాదు.. ఆయన భార్య, భారతీయ-అమెరికన్ అయిన ఉషాబాలా చిలుకూరి వాన్స్ కూడా చెప్పడం విశేషం. నిజానికి, గ్రీన్‌కార్డ్‌ని అధికారికంగా శాశ్వత నివాసానికి అర్హతగా చెబుతారు. యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్- ప్రకారం.. ఒక వ్యక్తి యునైటెడ్ స్టేట్స్‌లో శాశ్వతంగా నివసించడానికి, పని చేయడానికి ఈ కార్డ్ అనుమతి ఇస్తుంది. అయినప్పటికీ.. గ్రీన్ కార్డ్ హోల్డర్లపై ఎందుకు ఎక్కువ పరిశీలన జరుగుతోందనేది ఇప్పుడు ఆందోళనకు కారణం అవుతోంది.

**భారతీయ గ్రీన్ కార్డ్ హోల్డర్లలో ఎక్కువ ఆందోళన**

ప్రస్తుతం, అమెరికాలో ఎవరెవరికి గ్రీన్ కార్డ్ ఉందీ అనే దానిపై యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఇది ముఖ్యంగా భారతీయ గ్రీన్‌కార్డ్ హోల్డర్లను ఎక్కువ ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.. ఇటీవల, ఒక గ్రీన్‌కార్డ్ హోల్డర్‌ను ఎయిర్‌పోర్టులోనే బట్టలు ఊడదీసి, నిర్బంధించారనే వార్త వైరల్ అయ్యింది. ఈ క్రమంలో, "సెకండరీ తనిఖీలు", "హింసాత్మక విచారణలు" జరుగుతున్నాయని, మీడియా నివేదికలు రావడంతో భయం ప్రారంభమైంది. ఇలాంటి ఒక కేసు ఇటీవల సంచలనంగా మారింది. ఫాబియన్ ష్మిత్ అనే ఒక జర్మనీ జాతియుడు 2023లో చట్టబద్ధంగా తన గ్రీన్‌కార్డ్‌ను రెన్యూవల్ చేయించుకున్నారు.

**ష్మిత్ పై మాదక ద్రవ్యాల ఆరోపణలున్నాయన్న అధికారులు**

అయితే, అతని గ్రీన్‌కార్డ్ స్టేటస్‌ను.. ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించలేదు. ఎక్కడికో వెళ్లి అమెరికా తిరిగొచ్చిన అతన్ని ఎయిర్ పోర్ట్ లోనే నిర్బంధించారు. అతని తల్లి చెప్పిన వివరాలకు మేరకు.. ష్మిత్‌ని నగ్నంగా మార్చి, హింసాత్మకంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అతడు మందులు తీసుకోడానికి కూడా అధికారులు నిరాకరించారు. పైగా, ఐస్ వాటర్ తో స్నానం చేయించి మళ్లొకసారి విచారించారని ష్మిత్ తల్లి ఆస్ట్రిడ్ సీనియర్ మీడియాకు వెల్లడించారు. అయితే, ష్మిత్ గ్రీన్‌కార్డ్‌ను ఎందుకు నిరాకరిం చారనే విషయం యూఎస్ కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు ఇంకా స్పష్టం చేయలేదు. అయితే, ష్మిత్‌పై మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నట్లు సీబీపీ అధికారులు చెబుతున్నారు. దీని కారణంగా, ష్మిత్ గ్రీన్ కార్డ్ ను రద్దు చేస్తున్నారనే వాదనలు ఉన్నాయి.

**ఒక వృద్ధ భారతీయుల జంటను ఇలాగే కఠిన పరిశీలన**

ఇక, మరో సందర్భంలో.. గ్రీన్ కార్డులు ఉన్న సీనియర్ సిటిజన్లను కూడా అమెరికా అధికారులు టార్గెట్ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. అమెరికా ఎయిర్ పోర్ట్ లో ఒక వృద్ధ భారతీయుల జంటను ఇలాగే పరిశీలన పేరుతో బాగా ఇబ్బంది పెట్టారనే వార్తలు వచ్చాయి. వీళ్లకు కూడా యుఎస్ నుండి ఇండియాకు వచ్చి, కొన్ని నెలల తర్వాత అమెరికా వెళ్లగా ఎయిర్ పోర్ట్ లో చేదు అనుభవం ఎదురయ్యింది. తరచుగా భారతదేశాన్ని సందర్శించే ఇలాంటి వారిని సీబిపి అధికారులు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు సమాచారం ఉంది. ఇలాంటి వారిని, స్వచ్ఛందంగా వారి శాశ్వత నివాసాన్ని కోల్పోవడానికి ఫారమ్ I-407పై సంతకం చేయమని బలవంతం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**వారు అమెరికాలో నివాసాన్ని 'వదిలివేసినట్లు' ఆరోపణ**

అయితే గ్రీన్ కార్డ్ లు ఉన్న భారత సంతతికి చెందిన సీనియర్ సిటిజన్లు.. సాధారణంగా శీతాకాలంలో చలి ఎక్కువగా ఉండదని భారతదేశానికి వస్తుంటారు. అమెరికాలో చలి తగ్గిన తర్వాత తిరిగి వెళ్తుంటారు. అయితే, ఇప్పుడు అలా వెళ్లిన వారిని స్క్రూటినీ పేరుతో ఇబ్బందిపెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకే, భారతదేశానికి చెందిన ఇమ్మిగ్రేషన్ న్యాయవాదులు.. ఒత్తిడిలో కూడా తమ గ్రీన్‌కార్డ్‌లను అప్పగించవద్దని హెచ్చరిస్తున్నారు. "ఒక వ్యక్తి 'స్వచ్ఛందంగా' ఫారం I-407లో సంతకం చేయకపోతే సరిహద్దులో అధికారులు గ్రీన్ కార్డ్ ను రద్దు చేయలేరు. నిజానికి, అమెరికా బయట 365 రోజులకు పైగా ఉంటే, వారు అమెరికాలో నివాసాన్ని 'వదిలివేసినట్లు' ఆరోపణలు రావచ్చు. కానీ, ఇలాంటి పరిస్థితిలో వాళ్లు కోర్టును ఆశ్రయించవచ్చు. కాదని, ఎయిర్ పోర్టులో లొంగిపోతే, వాళ్లకు గ్రీన్‌కార్డ్ రద్దు అవుతుంది.

**"పబ్లిక్ ఛార్జ్" అనే విధానం కఠినంగా అమలు**

నిజానికి, ట్రంప్ ప్రభుత్వం "అమెరికన్లు ఫస్ట్" అనే నినాదాన్ని బలంగా అమలు చేయడానికి కంకణం కట్టకుంది. అందుకే, గ్రీన్‌కార్డ్ హోల్డర్లపై కఠిన చర్యలు కూడా ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానంలో భాగంగానే చూడాలి. ట్రంప్ మొదటి సారి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు.. వలసదారులు పర్మినెంట్ రెసిడెన్స్ అర్హత సాధించడాన్ని కష్టతరం చేయడానికి "పబ్లిక్ ఛార్జ్" అనే విధానాన్ని కఠినంగా అమలు చేశారు. కాగా, ప్రస్తుత పాలనలో సీబిపి అధికారులు దీని అమలుపై మరింత దూకుడుగా వ్యవహరించడానికి అధికారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

**గ్రీన్ కార్డ్ రద్దు అనేది ఒక చట్టపరమైన ప్రక్రియ**

అందుకే, ఈసారి, గ్రీన్‌కార్డ్ హోల్డర్లలో భయం మరింత పెరిగింది. వాస్తవానికి, గ్రీన్‌కార్డ్ రద్దు అనేది ఒక చట్టపరమైన ప్రక్రియ. గ్రీన్ కార్డు ఉన్న ఒక వ్యక్తి వలస చట్టాలను ఉల్లంఘించాడని అమెరికా ప్రభుత్వం నిర్ధారించినప్పుడు.. చట్టపరంగా దాన్ని రద్దు చేయొచ్చు. అయితే, ఇప్పుడు నడుస్తున్న ప్రక్రియ దానికి విరుద్ధంగా.. నిరంకుశంగా మారిందన్నది అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్న అంశం.

**అసలు గ్రీన్ కార్డ్ను ఏయే సందర్భాల్లో రద్దు చేయొచ్చు..?**

అమెరికాలో ఎంతో మంది వలసదారులు ఉంటే భారతీయులకు మాత్రమే ఇంత ఆందోళన ఎందుకు..? అనేది ఇక్కడ పెద్ద ప్రశ్న. అలాగే గ్రీన్ కార్డ్ అనేది ఒక హక్కు కదా.. దాన్ని అధికారులు ఎలా రద్దు చేస్తారనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. అయితే, ఇది అమెరికా ఫస్ట్ అనే ట్రంప్ పాలన.ఇక్కడ చిన్న అవకాశం దొరికినా..తరిమేయడానికి ట్రంప్ ప్రభుత్వం రెడీగా ఉంది. అందులోనూ.. అమెరికాలోని వలసదారుల మొత్తంలో భారతీయులు రెండో స్థానంలో అత్యధికంగా ఉన్నారు. అందుకే, ట్రంప్ కన్ను భారతీయులపై పడింది. అయితే, రాత్రికి రాత్రే వీళ్ల గ్రీన్ కార్డులు రద్దు చేయడం అంత సులువా..? అసలు గ్రీన్ కార్డ్ను ఏయే సందర్భాల్లో రద్దు చేయొచ్చు..? అలా రద్దు కాకుండా ఉండాలంటే.. ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలి..?

**వలస చట్టాలను ఉల్లంఘిస్తేనే గ్రీన్ కార్డు రద్దు**

యునైటెడ్ స్టేట్స్ ఇమ్మిగ్రేషన్ చట్టం ప్రకారం.. గ్రీన్‌కార్డ్ హోల్డర్లు అనేక కారణాల వల్ల వారి చట్టబద్ధమైన పర్మినెంట్ రెసిడెంట్ హోదాను కోల్పోయే అవకాశం ఉంది. అయితే, గ్రీన్‌కార్డ్ రద్దు అనేది అమెరికా ప్రభుత్వం వలస చట్టాల ఉల్లంఘనను నిర్ధారించినప్పుడు మాత్రమే జరిగే చట్టపరమైన ప్రక్రియ. ఇది సాధారంగా జరిగే తనిఖీలు, చట్ట అమలులో భాగంగా చేసే దర్యాప్తులు, విజిల్ బ్లోయర్‌ల ద్వారా జరుగుతుంది. ఉదాహరణకు.. యూఎస్ గ్రీన్‌కార్డ్ హోల్డర్లు ఆరునెలలకు పైగా విదేశాల్లో ఉంటే.. వాళ్లు తిరిగి అమెరికాకు వచ్చినప్పుడు వాళ్లను ప్రశ్నించవచ్చు.

**తరచుగా ఎక్కువ కాలం అమెరికా బయట ఉంటే హెచ్చరికలు**

అయితే, రీ-ఎంట్రీ పర్మిట్ లేకుండా ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం బయట ఉంటే.. వాళ్లు, INA 101(a)(13)(C) కింద ఆటోమేటిక్‌గా వారి హోదాను కోల్పోయే అవకాశం ఉంది. ఇక, రీ-ఎంట్రీ పర్మిట్ ఉన్నప్పటికీ, తరచుగా ఎక్కువ కాలం అమెరికా బయట ఉన్నా కూడా అధికారులు హెచ్చరికలు జారీ చేయొచ్చు. సరిగ్గా, ఇదే పాయింట్‌ని ప్రస్తుతం అమెరికన్ అధికారులు అవకాశంగా మార్చుకున్నారు. స్వదేశాల్లో ఎక్కువ కాలం గడిపే చాలా మంది వృద్ధుల గ్రీన్ కార్డ్ లను లక్ష్యంగా చేసుకుని ఎయిర్ పోర్టుల్లోనే వారి పర్మినెంట్ రెసిడెంట్ కార్డును అప్పగించమని ఒత్తిడి చేస్తున్నారు.

**జాతీయ భద్రతా సమస్యలను కారణంగా చూపి గ్రీన్ కార్డ్ రద్దు**

ఇక, మరొక ప్రధాన ప్రమాద అంశం పరిశీలించాలి. ఒక వేళ గ్రీన్ కార్డును రద్దు చేయాల్సి వస్తే.. జాతీయ భద్రతా సమస్యలను కారణంగా చూపి కూడా అధికారులు అలా చేయొచ్చు. INA 237(a)(4)(B) కింద, ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నారనో.. లేదంటే, పాల్గొనే అవకాశం ఉందనే ఆరోపణలు ఉంటే.. గ్రీన్‌కార్డ్ హోల్డర్లు బహిష్కరణకు గురవుతారు. ఇలాంటి సందర్భంలో.. వారి క్రైమ్ రికార్డులు, మోసపూరిత ఇమ్మిగ్రేషన్ వ్యవహారాలు కూడా చాలా మందిని ప్రమాదంలో పడేస్తాయి.

**తీవ్రమైన నేరాలు, గృహ హింసకు సంబంధించిన నేరాలు**

అలాగే, నైతికత లేకపోవడం, మాదకద్రవ్యాల నేరాలు, తీవ్రమైన నేరాలు, గృహ హింసకు సంబంధించిన నేరాలకు పాల్పడిన వారి హోదా కూడా INA 237(a)(2) ప్రకారం తొలగించవచ్చే. అయితే, ఈ ఇలాంటి పరిస్థితుల్లో.. చట్టాన్ని దాటి ఏ చిన్న ఉల్లంఘన బయటపడినా..అమెరికాలో వారి నివాసాన్ని రద్దు చేస్తారనే భయంలో గ్రీన్‌కార్డ్ హోల్డర్లు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది.

**గ్రీన్‌కార్డులు ఉన్న విదేశీయుల్లో భారతీయులే ఎక్కువ**

అయితే, గ్రీన్ కార్డ్ రద్దు గురించి భారతీయులు ఎందుకు ఆందోళన చెందుతున్నారంటే.. అమెరికాలో గ్రీన్ కార్డులు ఉన్న విదేశీయుల్లో భారతీయులే ఎక్కువగా ఉన్నారు. పర్మినెంట్ నివావం ఉన్న రెండవ అతిపెద్ద సమూహం భారతీయులే. ఉపాధిపై ఆధారపడిన వర్గాల్లో పది లక్షల కంటే ఎక్కువ మంది భారతీయులు ప్రస్తుతం అమెరికా గ్రీన్ కార్డ్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో.. గ్రీన్ కార్డుకు సంబంధించిన ఇంత తీవ్రమైన స్క్రూటినీ జరిగితే.. ఇంత భారీ సంఖ్యలో ఉన్న వారిలో చాలా మందిని బహిష్కరించే అవకాశం ఉంది.

**గ్రీన్ కార్డులు ఎప్పుడైనా రద్దు చేయవచ్చనే భయాలు**

అందుకే, ప్రస్తుత పరిస్థితుల్లో.. చట్టబద్ధమైన శాశ్వత నివాసం చాలామంది ఊహించినంత సురక్షితం కాదనే అభిప్రాయాలు పెరుగుతున్నాయి. సోషల్ మీడియాలో ప్రస్తుతం దీనికి సంబంధిచి తీవ్రమైన చర్చలు కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా, సిటిజన్ షిప్ కాకుండా గ్రీన్ కార్డులను ఎలా రద్దు చేస్తారనే దానిపై సూచనలు, సలహాలు విపరీతంగా పెరిగాయి. ఎందుకంటే, ప్రస్తుతం, NRIలకు పెద్దగా ఇబ్బంది లేకపోయినప్పటికీ.. గ్రీన్ కార్డులను అమెరికా విదేశాంగ శాఖ ఏ కారణం చూపి అయినా, ఎప్పుడైనా రద్దు చేయవచ్చనే భయాలు పెరిగాయి.

**అమెరికాలో 20,80,000 మంది భారతీయులకు గ్రీన్‌కార్డులు**



ప్రస్తుతం అమెరికాలో 20 లక్షల 80 వేల మంది భారతీయులకు గ్రీన్ కార్డులు ఉన్నాయి. ఒక్క 2024లోనే 50 వేల మంది భారతీయులకి గ్రీన్‌కార్డులు మంజూరయ్యాయి. ఆ ఏడాది వచ్చిన గ్రీన్‌కార్డుల్లో ఇది 6 శాతానికి పైగానే ఉంది. ఇక, గ్రీన్‌కార్డు పొందడం కోసం అమెరికాలో పుట్టిన వాళ్లలో పది దేశాల నుండి 54 శాతం మంది ఉండగా వారిలో... 7 శాతం వాటా భారత్‌కు ఉంది. 15 శాతం వాటాతో ఇందులో మెక్సికో ముందుండగా.. 7 శాతంతో క్యూబా, భారత్‌లు తర్వాతి స్థానంలో ఉన్నాయి. అలాగే, అమెరికా గ్రీన్ కార్డుల్లో 2023 సంవత్సరానికి మొత్తం 10 లక్షల 20 వేల గ్రీన్ కార్డులు ఇవ్వగా... అందులో, 7శాతం భారతీయుల వాటా ఉంది.

**ఐదు దేశాలకు చెందిన శరణార్థులు 53 శాతం ఉంటే...**

ఇక, 2020 నుండి 2023 వరకూ అమెరికాలో చదువుతున్న కాలేజ్ గ్రాడ్యుయేట్ లలో 87 శాతం మంది భారతీయ విద్యార్థులే ఉన్నారు. ప్రస్తుతం, అమెరికా వీసా కోసం ఎదురుచూస్తున్నవారిలోనూ 2 లక్షల 91 వేల మందితో భారతీయులు రెండో స్థానంలో ఉన్నారు. అంతేకాదు.. అమెరికాలో శరణార్థులుగా ఉండటం కోసం దరకాస్తు చేసుకున్న వారిలో.. భారత్ ఐదవ స్థానంలో ఉంది. ఐదు దేశాలకు చెందిన శరణార్థులు 53 శాతం ఉంటే అందులో భారత్ వాటా 5 శాతం ఉంది. ఇప్పుడు, వీళ్లలో చాలా మంది గ్రీన్ కార్డులు వస్తాయని ఆశపడుతుంటే.. గ్రీన్ కార్డులు ఉన్నవాళ్లు పౌరసత్వం కోసం ఎదురుచూస్తున్నారు. అయితే, ప్రస్తుత ఆందోళనల మధ్య గ్రీన్ కార్డుకు ఎక్కడ రెడ్ సిగ్నల్ పడుతుందనే భయం అందిరిలోనూ నెలకొంది.

**రాత్రికి రాత్రే గ్రీన్‌కార్డ్ రద్దు అంత సులువు కాదు**

అయితే, అమెరికాలో గ్రీన్ కార్డు హోల్డర్ల అందరికీ థ్రెట్ ఉందా అంటే.. కచ్చితంగా కాదు. రాత్రికి రాత్రే గ్రీన్ కార్డ్ను రద్దు చేయడం కూడా అంత సులువేమీ కాదు. ఎందుకంటే, ముందుగా చెప్పుకున్నట్లు గ్రీన్ కార్డ్ రద్దు చేయాలంటే.. దానికి చట్టబద్ధమైన ప్రక్రియ ఒకటి ఉంది. ట్రంప్తో సహా ఏ అధ్యక్షుడు కూడా చట్టపరమైన చర్య లేకుండా ఒకరి గ్రీన్ కార్డ్ను తొలగించలేరు. డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ అండ్ ఇమ్మిగ్రేషన్ కోర్టులు ఈ విషయాలను పర్యవేక్షిస్తాయి.

**హక్కు కోసం ఇమ్మిగ్రేషన్ న్యాయవాదితో మాట్లాడటం మంచిది**

అలాగే, గ్రీన్ కార్డ్ హోల్డర్లకు.. ఇమ్మిగ్రేషన్ జడ్జి ముందు తమను తాము సమర్థించుకునే హక్కు ఉంటుంది. గ్రీన్ కార్డు ఉన్నవారు, తమ రెసిడెన్సీని సరిగ్గా నిర్వహించుకుని, చట్టాన్ని సక్రమంగా పాటిస్తే.. వారి గ్రీన్ కార్డ్ హోదాకు ఎలాంటి ప్రమాదం లేదు. కానీ, గతంలో ఎలాంటి సమస్యలున్నా.. లేదంటే, వారి ప్రయాణాల గురించి ఖచ్చితమైన సమాచారం తెలియకపోతే.. అలాంటి వారు.. వారి హక్కు కోసం ఇమ్మిగ్రేషన్ న్యాయవాదితో మాట్లాడటం మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు.

**గ్రీన్ కార్డు హోల్డర్లు పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి**

ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఈ పరిణామాల నేపథ్యంలో.. భారత సంతతికి చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్లు.. వారి హోదాను కాపాడుకోడానికి కొన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ కార్డు ఉన్న వాళ్లు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా.. పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి. అర్హత ఉంటే, వెంటనే న్యాట్రలైజ్ ప్రాసెస్ని ప్రారంభించాలి. అలాగే, చట్ట ప్రకారం.. స్పష్టమైన రికార్డులు ఉంచుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. అవి, యూఎస్ చట్టాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి.

**అమెరికా నుండి ఎక్కువ రోజులు బయట ఉండొద్దు**

ఇక, అమెరికా నుండి ఎక్కువ రోజులు బయట ఉండటం మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇంకా ఏవైనా ఇబ్బందుల ఉంటే.. వెంటనే ఇమ్మి గ్రేషన్ న్యాయవాదిని సంప్రదించాలని సూచిస్తున్నారు. అలాగే, అమెరికాలో అనూహ్యంగా మారుతున్న పాలసీలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ.. జరిగే మార్పులగురించి అప్రమత్తంగా ఉండాలని నిపుణులు కోరుతున్నారు.



# ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని రద్దు చేసిన సీఎం

● తిరుపతిలోని భక్తుల నుంచి హర్షం ● హోటల్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళనలు ● స్పందించిన సీఎం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతిలోని అలిపిరి వద్ద ఏర్పాటు చేసే ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతి రద్దు చేశారు.
ఈ నిర్ణయంపై భక్తులు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అనేక హిందూ సంస్థలు ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. హిందువుల మనోభావాలను అర్థం చేసుకున్న సీఎం చంద్రబాబు ఈరోజు అలిపిరి వద్ద ఉన్న 35 ఎకరాల స్థలాన్ని టీటీడీకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద చంద్రబాబుకు హిందూ సంస్థల ప్రతినిధులు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. కొబ్బరికాయలు కొట్టి హిందూ సంఘాల ప్రతినిధులు మొక్కులు తీర్చుకున్నారు. నడిచి వెళ్తున్న భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు తన మనవడి పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చారు. తిరుమల పర్యటన సందర్భంగా ఈ జీవో రద్దు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కు కూడా హిందూ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమలలో హిందువులకే ఉద్యోగాలు : సీఎం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీటీడీ అధికారులను ఆదేశించారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించడానికి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. తిరుమలలో శ్రీవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న అనంతరం చంద్రబాబు స్థానిక పద్మావతి అతిథి గృహంలో తిరుమలపై సమీక్ష చేపట్టారు. తిరుమల అభివృద్ధిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతర అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని ఎన్నికల వేళ చెప్పానని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ఆ మేరకు చర్యలు తీసుకున్నానని వివరించారు. అప్పట్లో ఏడు కొండలను ఆనుకుని ముంతాజ్ హోటల్కు అనుమతి ఇచ్చారని, ఆ హోటల్ కు 20ఎకరాలు కేటాయించారని విమర్శించారు.

దీనిపై తాము చర్యలు తీసుకున్నామని, మరో 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు భూ కేటాయింపులను కూడా రద్దు చేశామని తెలిపారు. ఏడు కొండలను ఆనుకుని వాణిజ్యపరమైన అంశాలకు అనుమతించేది లేదని ఉద్ఘాటించారు. వ్యక్తిగత ప్రయోజనాలకు చోటులేదని స్పష్టంగా చెప్పామని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ ఏడుకొండలు ఆయనకే స్వంతం..

తిరుమలకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని, అన్నదానానికి చాలామంది విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. భక్తులకు అన్నప్రసాదాలు స్వయంగా వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదన్నారు. ప్రతిఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలని సూచించారు. ఏడు కొండలు వెంకటేశ్వరస్వామి సొంతమని స్పష్టం చేశారు. ఏడుకొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగరాదన్నారు.

రాష్ట్ర రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు..

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆయా రాష్ట్రాల సీఎంలు కూడా ముందుకొస్తే త్వరితగతిన ఆలయ నిర్మాణాలు చేపడతామని చెప్పారు. అంతేకాకుండా, ప్రపంచ వ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్నచోట ఆలయాలు నిర్మిస్తామన్నారు. శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఇక అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవ సేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు.













### అతి త్వరలో విజయవాడ, విశాఖ
# రెండు నగరాల్లో మెట్రో



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ ఏడున్నర నెలల పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అలాగే పరిశ్రమలు తీసుకువచ్చేందుకు, యువతకు ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించటంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం తో పాటు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గట్టిగా కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు.

విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి పనుల పై విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారుల నియమాకం అంటే పొలిటికల్ ఉద్యోగాలు ఇచ్చేందుకు అన్నట్లుగా వుండేదన్నారు. ఎపి కి ఏరోస్పేస్, డిఫెన్స్ తో పాటు ఇతర పరిశ్రమలు తెచ్చేలా, హస్త కళలు ప్రోత్సహించేలా, డెయిరీ అభివృద్ధి కోసం ఇలా వివిధ రంగాలకు చెందిన బయోటెక్ సంస్థ కో ఫౌండర్ సుచిత్ర ఎల్ల, డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ ,రక్షణ రంగ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్ రెడ్డి, ఫోరెన్సిక్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ కెపిసి గాంధీ, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వంటి నిపుణులను ప్రభుత్వ సలహాదారులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎపి అభివృద్ధి ఈ నలుగురు సలహాలు సూచనలు ఎంతో అవసరమన్నారు.ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిల్ గేట్స్ ను కలిసి రాష్ట్రంలో విద్య, వైద్యం పారిశ్రామిక వంటి రంగాల్లో వారి కోరగా...బిల్ గేట్స్ రాష్ట్రానికి సహాయం అందించటానికి ముందువచ్చారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి పలుమార్లు రావటమే వల్ల విజయవాడకి ఫ్లై ఓవర్, అమరావతి రైల్వే లైన్ రావటం జరిగిందన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ కి నిధులు మంజూరుకి కూడా సీఎం చంద్రబాబు కృషి కారణమని తెలిపారు..పలుమార్లు కేంద్ర మంత్రుల దగ్గర కి వచ్చి ఎన్నో పథకాలకు సంబంధించిన నిధులు రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు చర్చలు జరిపారన్నారు.

అలాగే మార్చి 31లోపల నిధులు వినియోగించని కారణంగా కేంద్రం తీసుకునే నిధులను తిరిగి తీసుకువచ్చేవిధంగా కృషి చేయబోతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపిలను, సెక్రటరీలను కో ఆర్డినేషన్ చేసి అన్ని మంత్రిత్వ శాఖలో ఎక్కడైతే నిధులు బ్యాక్ కి వచ్చాయో...ఆ నిధులు రాష్ట్రానికి తిరిగి వచ్చే విధంగా బాధ్యతలు అప్పగించారు. తనకి అదనంగా అర్బన్ అండ్ జలశక్తి ఈ రెండు శాఖలను పరిశీలించాల్సిన బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.

సమగ్రాభివృద్ధి కోసం 295 విలేజ్ ఛాంపియన్స్

విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని 295 గ్రామాల్లో సమగ్ర గ్రామాభివృద్ధి జరిగే విధంగా కేశినేని ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో హైదరాబాద్ లోని ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. మొదటి విడతగా 50 మంది, రెండో విడతగా 50 మందిని పంపించి పది రోజులు శిక్షణ ఇప్పించి గ్రామీణ వికాసం విలేజ్ ఛాంపియన్స్ గా వారికి శిక్షణ ఇప్పించటం జరిగిందన్నారు. కలెక్టర్ లక్ష్మీశ ఆద్వర్యంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా 24 గ్రామాలను దత్తత తీసుకుని ఆ గ్రామాల్లో శిక్షణ ఇప్పించిన విలేజ్ ఛాంపియన్స్ ను నియమించినట్లు తెలిపారు. త్వరలోనే 295 గ్రామాల్లో 295 మంది విలేజ్ ఛాంపియన్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ విలేజ్ ఛాంపియన్స్ కి ఆరు నెలల పాటు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఉపకారవేతనంగా ఇస్తున్నట్లు తెలిపారు.

గ్రామసభలు ఏ విధంగా నిర్వహించుకోవాలి, స్వయం ఉపాధి రంగాల్లో కొత్త టెక్నాలజీ లను ఏ విధంగా ఉపయోగించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకాలు అమలు చేస్తున్నాయి...ప్రజలకు ఎడ్యుకేట్ చేసే విధంగా విలేజ్ ఛాంపియన్స్ కి శిక్షణ ఇప్పించటం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నాలుగు రూరల్ నియోజకవర్గాల్లో సుమారు 32 మంది యువకులు విలేజ్ చాంపియన్స్ గా పనిచేస్తూ గ్రామీణావికాసం కోసం కృషి చేస్తున్నారు. అలాగే ఎన్.ఐ.ఆర్.డిలో నాటు కోళ్ల పెంపకం, తేనే తయారీ వంటి 39 కుటీర పరిశ్రమలపై శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. వీటి ద్వారా వ్యవసాయ పనులు , కూలీ పనులు చేసుకుంటూనే ఎంటర్ ప్రెన్యూర్ గా మారి నెలకి 30 నంచి 40 వేల రూపాయలు ఏ విధంగా సంపాదించుకునే అవకాశం గురించి విలేజ్ ఛాంపియన్స్ గ్రామ ప్రజలకు వివరిస్తారని తెలిపారు.

నాలుగైదు నెలల్లో 700 క్రికెట్ కిట్స్ పంపిణీ

గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా యువత మత్తుకి బానిస కావటంతో పాటు, సోషల్ మీడియాకి బాగా అలవాటు పడి సమయాన్ని వృద్ధా చేస్తున్నారు. అందుకే ప్రతి ఊరిలో క్రీడలు ప్రోత్సహించి యువతలో ప్రతిభను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గాడి తప్పిన యువతను గాడిలో పెట్టాలంటే క్రీడలు ఒక్కటే మార్గం అన్నారు.

# మార్కెట్ లోకి కొత్త మద్యం బ్రాండ్లు

### క్వార్టర్పై రూ.10 నుంచి రూ.20 వరకు పెరిగే అవకాశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మార్కెట్ లోకి కొత్త మద్యం బ్రాండ్లు వచ్చేస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు కొత్త మద్యం బ్రాండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కీలక దశకు చేరింది. ఇందు కోసం దరఖాస్తులను ఆహ్వానించిన అధికారులు తాజాగా గడువు పొడిగించారు. ఇప్పటికే మద్యం ధరల పెంపు ప్రతిపాద నలను ప్రభుత్వానికి సమర్పించిన అధికారులు.. ఏప్రిల్ తొలి వారంలో కొత్త బ్రాండ్ల మద్యం ను అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే మద్యం ధరల పైన ఒక అంచనా కు వచ్చినట్లు తెలుస్తోంది. తాజా నిర్ణయంతో తెలంగాణ ప్రభుత్వం మద్యం ధరల పెంపు పైన అధికారుల ప్రతిపాదనల పైన తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇదే సమయంలో నూతన మద్యం బ్రాండ్ల కు సంబంధించిన దరఖాస్తులను సమర్పించేందుకు మార్చి 15 వరకు గడువు ఇవ్వగా.. తాజాగా గడువును ఏప్రిల్ 2 వరకు పొడిగి స్తూ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీరు కంపెనీలు తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరుపుకునేందుకు వీలుగా.. టీజీబీసీఎల్కు 39 కంపెనీలు దరఖాస్తులు చేసుకున్నాయి.

టీజీబీసీఎల్లో రిజిస్టర్ కాని కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరువు న్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరువుతున్నట్లుగా.. మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవనే నిర్ధారణ సర్టిఫికేషన్ పత్రం దరఖాస్తుతో జత పరచాలని టీజీబీసీఎల్ స్పష్టం చేసింది. కొత్త బ్రాండ్ల అమ్మకాలతో టీజీబీసీఎల్ కోరిన విధంగా సర్టిఫికెట్లను జతచేయడానికి సమయం పడుతుండటంతో.. దరఖాస్తు లకు గడువు పెంచాలనే అభ్యర్ధనలు వచ్చాయి. దీంతో, కంపెనీల అభ్యర్ధన మేరకు ఈ గడువును పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక.. తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో గతంలో ఏపీ వాసులు ప్రముఖ బ్రాండెడ్ మద్యం కొనుగోలు చేసేవారు.

తాజాగా ఏపీలో రూ 99 కే మద్యం అందుబాటులో కి రావటంతో ఈ తరహా అమ్మకాలు తగ్గిపోయాయి. ఏపీతో పాటుగా పలు రాష్ట్రాల్లో రూ 99 కే మద్యం అందుబాటులోకి రావటంతో పెరిగిన అమ్మకాలు.. ఆదాయం పైన తెలంగాణ ఎక్సైజ్ శాఖలోనూ చర్చ జరుగుతోంది. ఈ సమయంలోనే మద్యం ధరల పెంపు కోసం అధికారులు ప్రభుత్వ అనుమతి కోసం వేచి చూస్తున్నారు. కొత్త బ్రాండ్లు అందుబాటులోకి వచ్చిన తరువాత కొత్త ధరల తో అమ్మకాలు చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

ధరల పై కసరత్తు ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో తగ్గిన అమ్మకాల కారణంగా రాష్ట్ర మద్యం ఆదాయం దాదావు రూ 1000 కోట్ల మేర తగ్గినట్లు చెబుతున్నారు. ఇక, తెలంగాణ కంటే ఏపీ రాష్ట్రంలో మద్యం ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రాయల్ చాలెంజ్ క్వార్టర్ రూ.210, ఫుల్ బాటిల్ రూ.840 ఉంటే, ఏపీలో క్వార్టర్ రూ.230, ఫుల్ బాటిల్ రూ.920గా ఉంది. క్వార్టర్పై రూ.20, ఫుల్ బాటిల్పై రూ.80 అదనపు ధర ఉంది. త్వరలోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. క్వార్టర్పై రూ.20, బీరుపై రూ.10 ధర పెంచే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏ బ్రాండ్ మద్యం ధర ఏ మేర పెంచాలనే అంశం పైన వివరాలు సమర్పించారు. ఈ ధరల విషయంలో ప్రభుత్వం ఏ మేర పెంచేందుకు అనుమతి ఇస్తుందనేది స్పష్టత రావాల్సి ఉంది.

# ఉద్యోగుల బకాయిలు చెల్లింపులపై సీఎంకు ధన్యవాదాలు -ఎన్ జి. ఓ నేతలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ మరియు పెన్షనర్లకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిల చెల్లింపుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళిన తక్షణమే స్పందించి రూ.6,200 కోట్లు నిధులను విడుదల చేయడానికి ఆదేశాలు ఇచ్చి నేడు చెల్లింపులను జరువుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్కి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్కి ఇతర ఉన్నత అధికారులకు ఉద్యోగులు, ఉపాధ్యాయ పెన్షనర్ల పక్షాన ఏపిఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ ప్రత్యేక దన్యవాదాలు తెలువుతున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ్యుల సమస్యలపై దృష్టి సారించి ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పిఆర్సి చైర్మన్ నియమించాలని, పెండింగ్ లో ఉన్న డిఏలను మంజూరు చేయాలని గురువారం ఏపి జెఎసి నేతలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఉద్యోగులకు చెల్లించాల్సిన సుమారు 25 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా కాలయాపన చేసి ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల మీద అవగాహనతో కొంత కాలం ఓపిక పట్టడం జరిగిందన్నారు. ఉద్యోగుల పడుతున్న ఇబ్బందులను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి బకాయిలను చెల్లించడం ద్వారా సమస్యలను పరిష్కరించాలని జెఏసి నేతలు కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వం జెఏసి నేతల విన్నపాన్ని పరిగణంలోకి తీసుకుని తక్షణం 6,200 కోట్ల రూపాయలను నిధులను విడుదల చేసి ఉద్యోగుల బకాయిలు చెల్లించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి , రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్ గారికి, ఇతర ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలువుతున్నామని త్వరలో పిఆర్సి చెర్మన్ నియామకం డిఏ చెల్లింపులపై



ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే ఆశాభవాన్ని వ్యక్తం చేస్తున్నట్లు కె.వి. శివరెడ్డి, ఎ.విద్యాసాగర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### వృద్ధుల కోసం టైం బ్యాంక్ ఇండియా
# వినూత్న సేవలు

### ఏపీలోను సేవలు అందించేందుకు కృషి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వయో వృద్ధుల కోసం టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినూత్న రీతిలో సేవలు అందిస్తున్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా 2019లో సిక్కింలో ఈ పద్ధతిని అమలు చేశారు. ప్రస్తుతం రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాల్లోను టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉచితంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఈ సంస్థ మన రాష్ట్రంలోను తమ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. రాజస్థాన్ కు చెందిన పి.సి.జైన్ బృందం రాష్ట్ర ప్రభుత్వంతో నేడు భేటీ అయ్యింది. రాష్ట్రాన్ని సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తున్న విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలన్న ఆకాంక్ష ఉందని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ఏపీలోని వృద్ధులకు అండగా నిలిచేందుకు తమ సంస్థ అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని అన్నారు.

ఉమ్మడి కుటుంబాలు కనుమరుగువుతున్న నేపథ్యంలో వృద్ధులకు చేదోడుగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతినిధులకు స్పష్టం చేసింది. వృద్ధులకు ఒంటరితనం తగ్గి సామాజిక అండ లభించాలన్న సీఎం గారి ఆలోచనలను టైం బ్యాంక్ ఇండియా ద్వారా నెరవేరుతుందని ఆకాంక్షించారు. వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుంది. ఈ క్రమంలో ఈ సంస్థ సహకారం అందిస్తుందని ముందుకు రావడం సంతోషకరం. ఇప్పటికే విశాఖను పైలట్ జిల్లాగా టైమ్స్ ఆఫ్ ఇండియా తమ సేవలు ప్రారంభించింది. అక్కడ పరిస్థితులు తదుపరి చర్యల మీద అవగాహనకు వచ్చిన తరువాత మరింత ముందుకు వెళ్లేందుకు ప్రణాళికను రచిస్తున్నారు. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండటం వలన వృద్ధులకు ఒంటరితనం ఉండేది కాదు. కానీ కాలక్రమేణా పరిస్థితులు మారిపోయి వారు ఒంటరిగా మారుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదావు 10.38 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు ఉండగా.. 2047 నాటికి ఈ సంఖ్య 30 కోట్లకు చేరుకుంటుందని అంచనా. కాబట్టి భవిష్యత్ లో రాష్ట్రంలోని వృద్ధులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేందుకు టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం - 2007, దత్తత, పోషణ చట్టం- 1956 ప్రకారం వృద్ధులకు అండగా నిలుస్తుంది. అంతే కాకుండా గిఫ్టిడ్ కింద ఆస్తులను రాసిచ్చాక.. తల్లిదండ్రుల సంరక్షణను విస్మరించి, వారి బాగోగులు చూడని బిడ్డల నుంచి ఆ ఆస్తులను తిరిగి పొందే హక్కు ఉందని కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు ఆనందాయకంగా ఉన్నప్పుడే హ్యాపీ, హెల్తీ, వెల్తీ సాధ్యమవుందని సీఎం చంద్రబాబు ఆకాంక్ష. ఆ దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 2047 నాటికి 85 ఏళ్ల ఆయు ప్రమాణం పెంచే దిశగా స్వర్ణాంధ్ర -2047 విజన్ ప్రణాళికలు సిద్ధం చేసింది.

# రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ

● 100 బృందాలతో తనిఖీలు ● మందుల షాపులు, మందుల ఏజెన్సీలపై దాడులు
● ఆకే రవి కృష్ణ, ఐజీ, ఈగల్ విభాగాధిపతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నిర్దేశానుసారం ఈగల్ టీమ్ ఐజీ మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్, స్థానిక పోలీసు లు, డ్రగ్స్ డిపార్ట్ మెంట్ ల ఆధ్వర్యంలో టీమ్ గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి డ్రగ్స్ దుర్వినియోగంపై మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీల పై దాడులు నిర్వహించామని ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఐజీ ఆకే రవి కృష్ణ, తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ ఆదేశాలతో, హోం మంత్రి వంగలపూడి అనిత సూచనలకు అనుగుణంగా ఆపరేషన్ గరుడ ను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర డిజిపి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలపడమే లక్ష్యం పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గుణదలలో మందుల షాపు వద్ద పాత్రికేయులతో ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ ఈ తనిఖీలకు ఆపరేషన్ గరుడ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ ను నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ గరుడ లో భాగంగా శుక్రవారం ఉదయం గుణదలలో గల ముందుల షావులో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. మెడికల్ షాప్స్ లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని అటువంటి మందుల అమ్మకం జరుగుతుందేమో పరిశీలిస్తున్నామన్నారు. ట్రా వంటి కొన్ని మత్తు ఇచ్చే టాబ్లెట్స్ ఇంజక్షన్స్ ను కొనుగోలు చేసి యువత బానిసలుగా మారుతున్నారు.. గంజాయిని కట్టడి చేస్తున్న నేపథ్యంలో యువత ఈవిధమైన నిబంధనలకు విరుద్ధంగా మందులను కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గతంలో కంటే కట్టుదిట్టంగా ఎన్ డి



పి ఎస్ యాక్ట్ ను అమలు చేస్తామన్నారు. యువత ఇలాంటి మత్తు టాబ్లెట్ లకు బానిసలు కాకుండా ఉండాలని వారికి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు జరిపి ఇటువంటి అమ్మకాలు జరువుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ తెలిపారు. డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షావులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మందులకు సరిగా బిల్లులు ఇవ్వని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షావులో విక్రయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మందులు అమ్మే మెడికల్ షావులపై చర్యలు తీసుకుంటామన్నారు.



# ఆనందకర దేశాలు

## 8వ సారి అగ్రదేశంగా నిలచిన ఫిన్లాండ్ - అమెరికా 24 స్థానం, భారత్ 118 వ స్థానం

**ఈమధ్యకాలంలో ప్రతీఒక్కరి జీవితాల్లో ఆందోళన, ఒత్తిడి అనేవి పెరిగిపోతున్నాయి. మనస్ఫూర్తిగా నవ్వుకునే పరిస్థితులు కూడా చాలామందిలో దూరమైపోయాయి. అయితే ఓ దేశం మాత్రం సంతోషకరమైన జీవితం గడపడంలో ఎప్పటికీ ముందుంటోంది. వరుసగా ఎనిమిదోసారి కూడా ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా మొదటిస్థానంలో నిలిచింది. ఇంతకీ ఆ దేశం ఏంటి అని ఆలోచిస్తున్నారా ? అదే ఫిన్లాండ్. అంతర్జాతీయ ఆనంద దినోత్సవం సందర్భంగా ఆక్స్ఫర్ట్ యూనివర్సిటీలోని వెల్బీయింగ్ రీసర్చ్ సెంటర్ ఆనందకర దేశాల జాబితాను రిలీజ్ చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.**




నేటి బిజీ బిజీ జీవితాల్లో ఆందోళన, ఒత్తిడి, అసంతృప్తి వంటివి సమాజంలో నానాటికీ పెరుగుతున్నాయి. దీంతో మనస్ఫూర్తిగా నవ్వుకోవడం కూడా అరుదైపోయింది. అలాంటిది ఆ దేశంలో మాత్రం ఆనందం ఎప్పటిలాగే వెల్లివిరుస్తోంది. జీవితం చాలా చిన్నది. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవ్వరికీ తెలీదు. ఉన్న కొద్దిపాటి జీవితాన్ని ఆనందంగా అనుభవించాలని చెబుతారు. కానీ, ఎంతమంది దీన్ని పాటిస్తున్నారు. ఆనందంగా ఉండడానికి వారుంటున్న ప్రదేశాలు ఎంతవరకు సపోర్టు చేస్తున్నాయి? ఈ ప్రపంచంలో అత్యంత ఆనందంగా ఉండే ప్రాంతాలు ఏవి? ఏయే దేశాల ప్రజలు అందరికంటే ఆనందంగా ఉంటున్నారు? ఆనందంగా జీవించడంలో భారతదేశ స్థానం ఎంత అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

అందుకే వరుసగా ఎనిమిదో సారి ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా ఫిన్లాండ్ అగ్రస్థానంలో నిలిచింది. అదే ఫిన్లాండ్. అంతర్జాతీయ ఆనంద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్బీయింగ్ రీసర్చ్ సెంటర్ ఆనందకర దేశాల జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో మరోసారి ఫిన్లాండ్ సంతోషకరమైన దేశంగా అగ్రస్థానంలో నిలిచింది. రెండోస్థానంలో డెన్మార్క్, మూడో స్థానంలో ఐస్లాండ్, నాలుగో స్థానంలో స్వీడన్ దేశాలు నిలిచాయి. ఇక భారత్కు ఈసారి 118వ ర్యాంక్ వచ్చింది. గతేడాది మనదేశం 126వ స్థానం దక్కించుగా.. ఈసారి కాస్త ముందుకెళ్లింది. ఇక చైనా 68వ స్థానంలో, పాకిస్థాన్ 109వ స్థానంలో చోటు సంపాదించి మనకన్నా మెరుగైన స్థితిలో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. 2012 నుంచి ఐరాసకు చెందిన 'సస్టైయినబుల్ డెవలప్మెంట్ సొల్యూషన్స్ నెట్వర్క్' ఏటా ప్రపంచ ఆనంద నివేదికను వెల్లడిస్తూ వస్తోంది.

అమెరికాకు ఈ జాబితాలో 24వ స్థానం దక్కింది. పన్నెండేళ్ల క్రితం అగ్రరాజ్యం 11వ స్థానంలో ఉండేది. అప్పటినుంచి ప్రతీఏడాది దీని ర్యాంక్ పడిపోతూ వస్తున్నట్లు రిపోర్టు తెలిపింది. సంపద, వృద్ధితో పాటు ఆత్మ సంతృప్తి, సంబంధాలు, మనుషుల మధ్య విశ్వాసం, స్వేచ్ఛ, జీవనకాలం, అవినీతి వంటి అంశాల ఆధారంగా ఈ జాబితాను తయారుచేశారు.

**ఫిన్ లాండ్ :** ప్రపంచంలో అత్యంత ఆనందంగా ఉండే దేశాల్లో ఫిన్లాండ్ మొదటి స్థానంలో ఉంటుంది. ఒకరిపై ఒకరికి నమ్మకం, భద్రత మొదలగునవన్నీ ఫిన్లాండ్ లో ప్రజలు అనుభవిస్తున్నారు.

**డెన్మార్క్ :** ప్రపంచంలోని అన్ని దేశాల వారం మొత్తం పనిగంటల్లో అతి తక్కువ పనిగంటలు కలిగిన దేశం ఇదే. కేవలం 33గంటల పనిగంటలు మాత్రమే అక్కడ పనిచేయాలి. వర్క్ లైఫ్ బ్యాలన్స్ మెయింటైన్ చేయడంలో డెన్మార్క్ చూపుతున్న నిబద్ధత కారణంగా ప్రపంచంలోని అత్యంత ఆనందకర దేశాల్లో స్థానంలో నిలిచింది.

**స్విట్జర్ లాండ్ :** స్విట్జర్ లాండ్ ప్రజల మధ్య సంబంధాలు వారిని సంతోషంగా ఉంచుతున్నాయి. ఒకరిపై ఒకరికి ఉండే ప్రేమ, అనురాగం వారి జీవితాలను సంతోషంగా మారుస్తున్నాయి.

**ఐస్ లాండ్ :** కొన్ని తరాల నుండి అక్కడి ప్రజలు ఆనందంగా ఉంటున్నారు. వర్క్ లైఫ్ బ్యాలన్స్ తో పాటు అక్కడ ఉండే సుందర ప్రకృతి దృశ్యాలు వారిలో ఆనందాన్ని పెంచుతున్నాయి.

**నెదర్లాండ్ :** సంతోష్ సూచీలో వేగంగా ఎదుగుతూ ఎంతో అభివృద్ధి అందుకున్న దేశం నెదర్లాండ్. 2005నుండి 2020వరకు సంతోష సూచీలో ఎగబాకుతూనే ఉంది.

**నార్వే ని** సూర్యుడు అస్తమించని దేశంగా చెప్పుకునే ఈ ప్రదేశంలో అక్కడి ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను ఆనందంగా ఉంచుతున్నాయి.

**స్వీడన్ :** వర్క్ లైఫ్ బ్యాలన్స్, సమానత్వం, తలసరి ఆదాయం ఎక్కువగా ఉండడం మొదలగునవన్నీ స్వీడన్ ని సంతోషకర దేశాల్లో ఉండేలా చేసింది.

**విద్య వెంకట్ – 9391618181**



## తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్న దేశాలు

సంతోషానికి **కనుచూపు మేరలో కూడా లేకుండా తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్న దేశాలు కూడా ఉన్నాయి. ఆ దేశాల జాబితా, అందుకు గల కారణాలు తోపాటు భారత్ ఏ స్థానంలో ఉందో చూద్దామా..ప్రపంచవ్యాప్తంగా ఆనంద స్థాయిలలో వైవిధ్యాలను నిర్ణయించడానికి ఆరు కీలక అంశాలను పరిగణలోనికి తీసుకుంటుంది ప్రపంచ సంతోష నివేదిక. ఈ అంశాల్లో సామాజిక మద్దతు, ఆరోగ్యం, ఆదాయం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతి లేకపోవడం తదితరాల ఆధారంగా జాబితాను అందిస్తుంది. వాటన్నింటిలో వెనుకబడి ఉండి అత్యల్ప సంతోషకరమైన దేశాలుగా నిలిచిన దేశాలేవంటే..**

**అఫ్ఘనిస్తాన్..** ప్రపంచ సంతోష సూచికలో 137 దేశాలలో అట్టడుగున ఉన్న ఆఫ్ఘనిస్తాన్తో తక్కువ ఆయుర్దాయం తోపాటు మహమ్మారికి ముందు నుంచి ఉన్న వివిధ నిరంతర సమస్యల సవాలును ఎదుర్కొంటుంది. దీనికి గొప్ప సాంస్కృతిక చరిత్ర ఉన్నప్పటికీ, పోరాటాలు, పౌరుల శ్రేయస్సును గణనీయంగా ప్రభావితం చేశాయి.

**లెబనాన్..** అఫ్ఘనిస్తాన్ తర్వాత, లెబనాన్ రెండవ అత్యల్ప సంతోషకరమైన దేశంగా దురదృష్టకర ఘనతను కలిగి ఉంది. ఈ దేశంలో అత్యంత సంతోషకరమైన దేశాల కంటే ఆయుర్దాయం ఎక్కువగా ఉన్నప్పటికీ సామాజిక–రాజకీయ సవాళ్లు, ఆర్థిక అస్థిరతతో సతమతమవుతోంది.

**సియెర్రా లియోన్..** ప్రపంచంలో మూడవ అత్యలప్ప సంతోషకరమైన దేశంగా ఆఫ్రికాలోని సియెర్రా లియోన్ నిలిచింది. తక్కువ సంతోష సూచికకు దోహదపడే ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. ఆర్థిక అసమానతలు, రాజకీయ అస్థిరత, సామాజిక అశాంతి తీవ్రంగా ఉన్నాయి

**జింబాబ్వే..** ప్రపంచ సంతోష నివేదికలో నాల్గవ స్థానంలో ఉంది. యుద్ధంతో దెబ్బతిన్న అఫ్ఘనిస్తాన్, లెబనాన్, సియెర్రా లియోన్లతో పోలిస్తే జింబాబ్వే కొంచెం అనుకూలమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. దేశం అల్లకల్లోల చరిత్ర, కొనసాగుతున్న సవాళ్లతో పోరాడుతోం. ఇది ఆ దేశలోని మొత్తం జనాభా శ్రేయస్సును తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.

**డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో..** ఈ దేశం ఐదవ స్థానాన్ని దక్కించుకుంది. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సుదీర్ఘ చరిత్ర సంఘర్షణ, రాజకీయ తిరుగుబాటు, నిరంకుశ పాలన,



బలవంతంగా స్థానభ్రంశం తదితర సవాళ్లను ఎదుర్కొంటుంది. ఈ అంశాలన్ని అత్యల్ప సంతోషానికి సూచిక.

**బోట్స్వానా..** బోట్స్వానా అఫ్ఘనిస్తాన్, లెబనాన్ వంటి దేశాల కంటే కొంచెం ముందుంది. ఇక్కడ సాపేక్ష స్థిరత్వం ఉన్నప్పటికీ, సామాజిక శ్రేయస్సులో వెనుబడి ఉండటంతో అత్యల్ప సంతోషకరమైన దేశాల్లో చేరింది.

**మలావి..**వేగంగా పెరుగుతున్న జనాభా, సారవంతమైన భూమి, నీటిపారుదల లేకపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది మలావి. ఈ నేపథ్యంలోనే అక్కడ పౌరులు అనందానికి ఆమడం దూరంలో ఉండి, అసంతృప్తితో బతుకీడస్తున్నారు.

**కొమొరోస్..** ఈ దేశం రాజకీయ తిరుగుబాట్లు కారణంగా కొమొరోస్ను ప్రపంచంలోని అత్యల్ప సంతోషకరమైన దేశాల జాబితాలో చేర్చింది. ఇక్కడ ఉన్న సామాజిక–రాజకీయ దృశ్యం ప్రజలపై గణనీయంగా ప్రభావితం చూపుతోంది. అందువల్లే ఈ దేశం అసంతృప్తి వాతవరణంగా తార స్థాయిలో నెలకొంది.

**టాంజానియా..** ప్రధాన సంతోష సూచికలలో తక్కువ స్కోర్ల కారణంగా దీనిని ఈ జాబితాలో చేర్చారు. దేశం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో పలు తీవ్ర సవాళ్లను ఎదుర్కుంటుంది. ఇది మొత్తం దేశం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది. అందవల్లే ఆధునిక ప్రపంచాన్ని నావిగేట్ చేయడంలో విఫలమవుతుంది. ఈ కారణాల రీత్యా అత్యల్ప సంతోషకరమైన దేశాల జాబితాలో చేరింది.

**జాంబియా** అత్యల్ప సంతోషకరమైన జాబితాలో చిట్టచివరన పదో స్థానంలో ఉన్న దేశం జాంబియా. దీన్ని సెంట్రల్ ఆఫ్రికన్ ఫెడరేషన్ అని పిలుస్తారు. ఇక్కడ ఉపాధి, రాజకీయ అనిశ్చిత, సామాజిక అసమానత తదితర సవాళ్లతో పోరాడుతోంది.

భారతదేశం ఈ జాబితాలో లేనప్పటికీ, అది చాలా వెనుకబడి లేదు. 'ప్రపంచంలోని అత్యంత తక్కువ సంతోషకరమైన దేశంగా 12వ స్థానంలో ఉంది.

## ఐపీఎల్.. రికార్డు బద్దలవుతుందా?

ఐపీఎల్ అంటే భారీ సిక్సర్లు, కళ్లు చెదిరే క్యాచ్లు, అదిరిపోయే వికెట్లు మాత్రమే కాదు.. అంతకుమించి అనిపించే రికార్డులు కూడా. 17 సీజన్ల ఐపీఎల్లో ఇప్పటివరకు చాలా రికార్డులు నమోదయ్యాయి. అలాంటివాటిలో గత కొన్నేళ్లుగా ఎవరూ టచ్ చేయని, సమీప భవిష్యత్తులో అవకాశం లేని రికార్డులు ఓ సిరీస్లో అందించే ప్రయత్నమే ఇది.ఐపీఎల్లో రికార్డులు అంటే గుర్తొచ్చే తొలి పేరు విరాట్ కోహ్లి ఈ సిరీస్ ఆయనతోనే స్టార్ట్ చేస్తున్నాం. ఐపీఎల్ పరుగుల విషయంలో ఇప్పట్లో ఎవరూ దరి చేరలేని ఎత్తులో ఉన్నాడు విరాట్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున 252 మ్యాచ్లు ఆడి 8,004 పరుగులు చేశాడు. ఈ రికార్డును ఇప్పట్లో కొట్టే ప్లేయర్ దరిదాపుల్లో ఎవరైనా ఉన్నారా? కనిపించడం లేదు. టాప్- 10 జాబితాలో రెండో స్థానంలో ఉన్న శిఖర్ ధావన్ (6769) దాదాపు ఐపీఎల్కి దూరమైనట్లే. కాబట్టి అతడికి ఆ అవకాశం లేదు. ఈ అవకాశం ఉన్న మరో వ్యక్తి రోహిత్ శర్మ (6628). అయితే హిట్ మ్యాన్ వరుస సీజన్లలో భారీ పరుగులు చేయాలి. వయసు రీత్యా అతడు ఎక్కువ సీజన్లు కొనసాగే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లి రికార్డును ఇప్పట్లో కొట్టేవాళ్లే లేరు.




## ఈసారి 50 ఫ్యాన్ పార్క్ల ఏర్పాటు




2025 ఐపీఎల్కు సర్వం సిద్ధమైంది. మార్చి 22న టోర్నీ ప్రారంభం కానుంది. 10జట్లు టోర్నీలో పాల్గొననున్నాయి. మొత్తం 13 వేదికల్లో ఈసారి మ్యాచ్లు జరగనున్నాయి. అయితే ఐపీఎల్ అంటేనే క్రికెట్ ఫ్యాన్స్లో ఫుల్ క్రేజ్ ఉంటుంది. ఎలాగైనా టిక్కెట్ కొనుగోలు చేసి తమ ఫేవరెట్ క్రికెటర్ను స్టేడియంలో చూడాలని ఫ్యాన్స్ ఆశిస్తుంటారు.కానీ, మ్యాచ్లకు ఫుల్ డిమాండ్ ఏర్పడడం, లిమిటెడ్ టికెట్స్ ఉండడం వల్ల స్టేడియంలో మ్యాచ్లు చూసే అవకాశం అందరికీ దక్కదు. దీంతో అనేక మంది క్రికెట్ అభిమానులు నిరాశ చెందుతుంటారు. అలాంటి వారి కోసం ఐపీఎల్ నిర్వాహకులు కొన్నేళ్లుగా ఫ్యాన్ పార్క్ (%ఖీaఅ ్ఖaతీస%)లు ఏర్పాటు చేస్తున్నారు. దేశంలోని పలు నగరాల్లో ఈ పార్క్లను ఏర్పాటుచేసి, అభిమానులకు స్టేడియంలో మ్యాచ్ చూసిన ఫీల్ కలిగేట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈసారి కూడా అలాంటి అరేంజ్మెంట్స్ చేస్తున్నారు. ఈ సీజన్కుగానూ 23 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం కలిపి మొత్తం 50 నగరాల్లో ఫ్యాన్ పార్క్లను ఏర్పాటు చేయనున్నట్లు శుక్రవారం సోషల్ మీడియాలో ప్రకటించారు.

**తెలుగు రాష్టాలలో ల్లో ఎక్కడంటే?** ఇందులో తెలుగు రాష్ట్రాల్లో 4 నగరాల్లో ఫ్యాన్ పార్కు ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణలో నిజామాబాద్, వరంగల్ నగరాలు ఎంపికకాగా, ఆంధ్రప్రదేశ్లో విజయవాడ, కాకినాడ సిటీల్లో ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ నగరాల్లో ఏయే మ్యాచ్లు ఉంటాయో ఇంకా క్లారిటీ ఇవ్వలేదు.

## ఉప్పల్లో 9 ఐపీఎల్ మ్యాచులు




ఐపీఎల్లో హాట్ ఫేవరెట్లలో ఒకటైన సన్రైజర్స్ జట్టు మరోమారు కప్పుపై కన్నేసింది. అరివీర భయంకర బ్యాటర్లతో కూడిన ఆరెంజ్ ఆర్మీ.. ఈసారి ట్రోఫీ వదిలేదేలే అనే పట్టుదలతో ఉంది. గతేడాది మిస్ అయిన కప్పును ఈసారి చేజిక్కించుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగా బయటి మ్యాచుల కంటే హోమ్ మ్యాచెస్ను సమర్థంగా వినియోగించుకోవాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియంలో ఎస్ఆర్హెచ్ మ్యాచులు ఎప్పుడెప్పుడు జరుగుతాయి.. టైమింగ్స్ ఏంటి.. అనే వివరాలు ఇప్పుడు చూద్దాం..

**తొలి మ్యాచ్ వాళ్లతోనే..** ఈ సీజన్లో మొత్తం 7 హోమ్ మ్యాచ్లను ఆడుతుంది ఆరెంజ్ ఆర్మీ. అన్ని మ్యాచ్లు కూడా ఉప్పల్లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలోనే జరుగుతాయి. టైమింగ్స్ విషయానికొస్తే.. సాధారణంగా రాత్రి 7:30 గంటలకు మ్యాచులు మొదలవుతాయి. కానీ మార్చి 23వ తేదీన రాజస్థాన్ రాయల్స్తో జరిగే ఓపెనింగ్ మ్యాచ్ మాత్రం మధ్యాహ్నం 3:30 గంటలకు స్టార్ట్ అవుతుంది. ఆ రోజు డబుల్ హెడర్ ఉండటంతో మ్యాచ్ మధ్యాహ్నం జరగనుంది.

**ఒక్కటి మినహా అన్నీ రాత్రే..** కమిన్స్ సేన మార్చి 23న తొలి మ్యాచ్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో పోటీపడనుంది. మార్చి 27న లక్నో సూపర్ జియాంట్స్తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు స్టార్ట్ అవుతుంది. ఇక్కడి నుంచి ఎస్ఆర్హెచ్ ఆడే అన్ని మ్యాచులు ఇదే టైమ్లో జరుగుతాయి. ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్స్, ఏప్రిల్ 12న పంజాబ్ కింగ్స్, ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్, మే 5న ఢిల్లీ క్యాపిటల్స్తో ఉప్పల్లో అమీతుమీ తేల్చుకోనుంది ఆరెంజ్ ఆర్మీ. ఆఖరుగా మే 10న కోల్కతా నైట్ రైడర్స్తో చివరి హోమ్ మ్యాచ్ ఆడనుంది సన్రైజర్స్.

# మెగా లీగ్కు అంతా రెడీ

ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్కు సర్వం సిద్ధమైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్- 18వ సీజన్ శనివారం ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్లో కోల్కతా నైట్రైడర్స్- బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్కు కోల్కతా ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది.

కాగా, మ్యాచ్కు ముందు స్టేడియంలో గ్రాండ్గా ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది. ఈ ఈవెంట్లో బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేయనున్నారు. బాలీవుడ్ సింగర్ శ్రేయా ఘోషాల్, హీరోయిన్ దిశా పటానీ ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్గా నిలవనున్నారు.అయితే ఈ ఏడాది ఐపీఎల్కు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ సీజన్ కొన్ని మార్పులతో అభిమానులను అలరించడానికి సిద్ధమైంది. ఆ మార్పులు సీజన్ను కాస్త స్పెషల్గా మార్చాయి. మరి అవేంటో తెలుసుకుందామా?



బంతికి ఉమ్మి రాయకూడదన్న నిబంధనను బీసీసీఐ ఎత్తివేసింది. కోవిడ్ కారణంగా ఈ నిబంధన అమల్లోకి రాగా ఇప్పుడు బీసీసీఐ ఎత్తివేసింది. అయితే ఈ నిబంధనను %×జజ% శాశ్వతం చేయగా, %ఞూా%లో మాత్రం జట్ల కెప్టెన్ల అభిప్రాయం మేరకు బీసీసీఐ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది.

మంచు ప్రభావాన్ని తగ్గించేందుకు కొత్త నిబంధన అమల్లోకి రానుంది. సాయంత్రం జరిగే మ్యాచ్ రెండో ఇన్నింగ్స్లో మంచు ప్రభావం చూపకుండా ఫీల్డ్ అంపైర్ల నిర్ణయం మేరకు 11వ ఓవర్ నుంచి కొత్త బంతిని బౌలర్లకు ఇవ్వనున్నారు.

ఇకపై ఎత్తు వైడ్లు, ఆఫ్స్టంప్ ఆవల వైడ్ల కోసం కూడా ఐపీఎల్లో రివ్యూ (%ణ=ూ%)ను వినియోగించనున్నారు. ఈ ప్రతిపాదనకు బీసీసీఐ ఆమోదం తెలిపింది.

స్లోఓవర్ రేట్ కారణగా కెప్టెన్లపై ఇక నిషేధం విధించకూడదని బీసీసీఐ నిర్ణయించింది. నిషేధానికి బదులు కెప్టెన్లకు డీ మెరిట్ పాయింట్లు ఇస్తారు. అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే నిషేధం ఉంటుంది. డీ మెరిట్ పాయింట్ల వల్ల ముందు ముందు నిషేధం పడొచ్చు.భారత్ జట్టు తరపున ఒక్క టీ- 20 మ్యాచ్ కూడా ఆడకుండానే రజత్ పటిదార్ ఆర్సీబీ జట్టుకు కెప్టెన్ అయ్యాడు. ఈ సీజన్లో బెంగళూరు జట్టును రజత్ నడిపించనున్నాడు.

అంతర్జాతీయ టీ- 20 మ్యాచ్లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తొలిసారి పొట్టి ఫార్మాట్లో ఆడుతున్నారు. ఈ క్రమంలో ఈ స్టార్లపైనే ప్రత్యేక దృష్టి ఉంది. ఈ ఐపీఎల్లో వీరి ప్రదర్శన ఎలా ఉంటుందోననే ఆసక్తి నెలకొంది.

ఐపీఎల్- 2025లో మొత్తం పది జట్లలో ఏడు జట్లకు కొత్త కెప్టెన్లు వచ్చారు. అయితే అందులో కొందరు కొన్ని మ్యాచ్లకే పరిమితం కానున్నారు.

**కెప్టెన్లు వీళ్లే!** దిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్గా గత సిరీస్లో రిషబ్ పంత్ ఉండగా ఈసారి ఆల్రౌండర్ అక్షర్ పటేల్ ఎంపికయ్యాడు. పంత్ లక్నవూ సూపర్జెయింట్స్ కెప్టెన్ అయ్యాడు. కోల్కతా నైట్రైడర్స్ కెప్టెన్గా ఉన్న శ్రేయస్ అయ్యర్ ఈసారి పంజాబ్ కింగ్స్ జట్టుకు మారాడు. %ఖఖ=% సారథ్య బాధ్యతలు అజింక్య రహానే చేపట్టాడు.

గాయం కారణంగా తొలి మూడు మ్యాచ్లకు రాజస్థాన్ రాయల్స్ సారథ్య బాధ్యతలను రియాన్ పరాగ్కు అప్పగించారు. గతేడాది స్లోఓవర్ రేటింగ్ కారణంగా ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యపై ఒక మ్యాచ్ వేటు పడగా ఆదివారం చెన్నై సూపర్కింగ్స్తో జరిగే మ్యాచ్లో ముంబై జట్టుకు సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహించనున్నాడు.

# ఘనంగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభోత్సవం

### వేడుకల్లో పాల్గొనున్న శ్రేయా ఘోషల్, దిశా పటానీ










ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి.

ఈ మ్యాచ్కు ముందు ఐపీఎల్ ప్రారంభో త్సవాన్ని బీసీసీఐ గ్రాండ్గా నిర్వహించనుంది. ఈ ఓపెనింగ్ సెర్మనీలో పలువురు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. అలాగే సింగర్స్ తమ గాత్రంతో ఫ్యాన్స్ను అలరించనున్నారు.

**కరణ్ ఆజ్లా :** ప్రముఖ రాపర్ కరణ్ ఆజ్లా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారని బుధవారమే ( మార్చి 19న) తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఐపీఎల్ పోస్ట్ చేసింది. ఈ క్రమంలో పోస్టర్ను సైతం షేర్ చేసింది. "గొప్ప వైబ్ చెక్ కోసం సిద్ధంగా ఉండండి" అని పోస్టు క్యాప్షన్ కూడా ఇచ్చింది.

**శ్రేయా ఘోషల్ :** పముఖ సింగర్ శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ కూడా ఐపీఎల్లో సందడి చేయనున్నారు. ఈ మేరకు ఇటీవలే ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్లో పోస్ట్ చేసింది. శ్రేయా ఘోషల్ ట్యూన్లను ఆస్వాదించడానికి సిద్ధమవ్వండని పేర్కొంది. "టాటా ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభోత్సవంలో శ్రేయా ఘోషల్ వేదికపైకి వచ్చినప్పుడు, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సింఫొనీ కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి!" అని పోస్ట్లో రాసుకొచ్చింది.

**దిశా పటానీ :** బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారు. ఈ విషయాన్ని ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'ఐపీఎల్ 18వ ఎడిషన్ ను గత సీజన్ కంటే గ్రాండ్గా జరుపుకోవాలి. వేదికను ఊపేయడానికి దిశా పటానీ కంటే మంచి వ్యక్తి ఎవరు? టాటా ఐపీఎల్ 18 ప్రారంభోత్సవ వేడుకను మిస్ అవ్వకండి.' అని రాసుకొచ్చింది.

**ఐపీఎల్ షెడ్యూల్ :** కాగా, ఐపీఎల్ మార్చి 22న ప్రారంభమై, మే 25న ముగియనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజుల పాటు జరుగనున్నాయి. తొలి మ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్కతా నైట్ రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుంది. అదే రోజు రోజు సాయంత్రం 6 గంటలకు ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది.

# ఒకప్పుడు రంజీ.. ఇప్పుడు ఐపీఎల్




ప్రస్తుతం టీమ్ ఇండియా వైట్బాల్ క్రికెట్లో తిరుగులేని జట్టుగా నిలిచింది. ముఖ్యంగా 2007 తర్వాత ఈ మార్పు స్పష్టంగా మొదలైంది. గతంలో జట్టులో స్థానం దక్కాలంటే రంజీ, దులీప్ ట్రోఫీ వంటి దేశవాళీ టోర్నీల్లో రాణించాల్సిందే. కానీ, ఐపీఎల్తో ఇప్పుడు యువ క్రికెటర్లకు జట్టులో వైల్డ్కార్డ్ ఎంట్రీ లభిస్తోంది. అంతేకాదు.. వీరిలో చాలామంది టీమ్ ఇండియాకు ఎంపికవుతున్నారు. ముఖ్యంగా బ్యాటర్లు ఇక్కడి అనుభవంతో మైదానంలో అంతర్జాతీయ స్థాయి బౌలింగ్ వేసే వారిని కూడా అలవోకగా ఎదుర్కొంటున్నారు. అలా జట్టులోకి అడుగుపెట్టి తమ స్థానాలు సుస్థిరం చేసుకొన్న ఆటగాళ్లు ఎందరో..

**స్వయం కృషితో సిరాజ్..**హైదరాబాద్కు చెందిన ఓ ఆటోడ్రైవర్ కుమారుడైన సిరాజ్ పూర్తిగా స్వయంకృషితోనే బౌలింగ్ను మెరుగుపర్చుకొన్నాడు. 2015లో తొలిసారి రంజీ ట్రోఫీ ఆడాడు. ఆ సీజన్లో 41 వికెట్లు సాధించాడు. అతడిలో సత్తాను గుర్తించిన సన్రైజర్స్ హైదరాబాద్ రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. ఆ తర్వాతి సీజన్లోనే అతడిని ఆర్సీబీ రూ.2.6 కోట్లకు సొంతం చేసుకొంది. అంతేకాదు.. టీమ్ ఇండియా పేస్ దళంలో సిరాజ్ కీలకంగా మారాడు. 2023 ఆసియాకప్ ఫైనల్స్లో శ్రీలంకను ఒంటిచేత్తో కుప్పకూల్చి భారత్కు టైటిల్ అందించాడు.



**రూ.10తో అవసరాలు తీర్చుకొన్న జడ్డూ..** ఓ ప్రైవేటు కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ కుమారుడైన రవీంద్ర జడేజా చాలా చిన్నస్థాయి నుంచి ఎదిగాడు. క్రికెట్ కెరీర్ తొలినాళ్లలో రోజుకు కేవలం రూ.10తో అవసరాలు తీర్చుకొనేవాడు. 2008 అండర్-19 ప్రపంచకప్లో అద్భుతంగా రాణించడంతో.. అతడు ఐపీఎల్ ఫ్రాంఛైజీల కళ్లల్లో పడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ అదే ఏడాది అతడిని కొనుగోలు చేసింది. ఇక కెరీర్లో జడ్డూ వెనుదిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. 2023లో చెన్నై జట్టు అతడిని రూ.16 కోట్లకు సొంతం చేసుకొంది.

**నూడుల్స్ తిని కడుపునింపుకొన్న పాండ్యా బ్రదర్స్..** మరో స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా పేద కుటుంబం నుంచి వచ్చిన ఆటగాడే. అతడి కుటుంబం బరోడాలోని ఓ చిన్న ఇంట్లో నివాసం ఉండేది. అప్పట్లో అతడి తండ్రి హార్దిక్, కృనాల్ క్రికెట్ కోచింగ్, చిన్నాచితకా పనులు చేసేవాడు. ఇద్దరు సోదరులు కొన్నాళ్లు మ్యాగీ నూడుల్స్ మాత్రమే తిని కడుపు నింపుకొన్న రోజులు ఉన్నాయి. దేశవాళీలో రాణించడంతో.. 2015లో ముంబయి ఇండియన్స్ అతడిని రూ.10 లక్షలకు కొనుగోలు చేసింది. 2022లో గుజరాత్ టైటాన్స్ రూ.15 కోట్లకు దక్కించుకొంది. అతడిని ముంబయి జట్టు భారీ ధరకు తిరిగి దక్కించుకొంది. ఐపీఎల్ అరంగేట్రంలో అడుగుపెట్టారు.. ఆగేదే లేదంటూ ప్రయాణం!

**ఫినిషర్గా ఆశాకిరణం రింకూ సింగ్..** వైట్బాల్ క్రికెట్లో టీమ్ ఇండియాలో ఫినిషర్ స్థానానికి ఆశాకిరణంగా మారిన రింకూసింగ్ ప్రతిభ ఐపీఎల్తోనే వెలుగులోకి వచ్చింది. 2014లోనే దేశవాళీ క్రికెట్లో వివిధ జట్లకు ఆడిన రింకూను 2017లో పంజాబ్ జట్టు దక్కించుకొంది. ఆ తర్వాతి సంవత్సరమే కోల్కత్తా జట్టు అతడిని తీసుకొంది. 2023 ఐపీఎల్ సీజన్లో గుజరాత్తో జరిగిన మ్యాచ్లో అతడు చివరి ఓవర్లో ఏకంగా 5 సిక్సు కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. ఆ ఇన్నింగ్స్తో ఐపీఎల్లో హాట్ ప్లేయర్గా మారాడు.

**టెంట్లో జీవించిన జైస్వాల్..**క్రికెట్ మీద ప్రేమతో యూపీ నుంచి ముంబయికి వచ్చిన కుర్రాడు యశస్వీ జైస్వాల్ . ఆర్థిక స్థోమత సహకరించకపోయినా.. మైదానంలోని టెంట్లో ఉంటూ క్రికెట్ ఆడాడు. పొట్టకూటి కోసం పానీపూరీలు కూడా విక్రయించాడు. దేశవాళీ క్రికెట్లో మెరుపులు మెరిపించాడు. 2020లో రాజస్థాన్ జట్టు అతడిని తీసుకొంది. అక్కడినుంచి అతడి బ్యాటింగ్ మెరుపులు మొదలయ్యాయి. ఇప్పటికే టీమ్ ఇండియా టీ20, టెస్ట్ జట్లలో స్థానం ఖాయం చేసుకొన్నాడు. వన్డేల్లో ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నాడు.

**గురుద్వారాలో కొన్నాళ్లు పంత్..** ఇక ఉత్తరాఖండ్లో జన్మించిన పంత్ 12వ ఏటే దిల్లీకి వచ్చేశాడు. కానీ, ఆర్థికంగా స్థితిమంతుడు కాకపోవడంతో మోతీబాగ్లోని గురుద్వారాలో కొన్నాళ్లు ఉండాల్సివచ్చింది. చివరికి సన్నెట్ హెడ్కోచ్ తారక్ సిన్హాపంత్కు ఒక రూమ్ను ఏర్పాటుచేశాడు. ఆ తర్వాత ఎయిర్ఫోర్స్ స్కూల్లో స్కాలర్షిప్ సాధించాడు. 2015-16 సీజన్ దిల్లీ తరఫున రంజీ జట్టులో స్థానం సంపాదించాడు. 2016లో దిల్లీ ఐపీఎల్ జట్టు అతడిని రూ.1.9 కోట్లు ఇచ్చి జట్టులోకి తీసుకొంది. నాటినుంచి అతడు కెరీర్లో వెనుదిరిగి చూడలేదు.

**సమ్మర్క్యాంప్ నుంచి నితీశ్ రెడ్డి** ఆరేళ్ల వయస్సులో సమ్మర్ క్యాంప్తో నితీశ్ రెడ్డి క్రికెట్ ప్రస్థానం మొదలైంది. కుమారుడు ఆటలో రాణిస్తుండటంతో తండ్రి ముత్యాలరెడ్డి ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని పూర్తికాలం అతడి వెంటే ఉన్నారు. ఒక దశలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా.. నితీశ్ శిక్షణలో లోటు రానీయలేదని తల్లి మానస ఓ సందర్భంలో చెప్పారు. 2023లో సన్రైజర్స్ అతడిని రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. ఆ సీజన్లో రెండు మ్యాచ్లోనే ఆడాడు. కానీ, 2024 సీజన్కు వచ్చేసరికి 303 పరుగులు చేసి.. ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ను దక్కించుకొన్నాడు. అదే ఏడాది అక్టోబర్లో టీమ్ ఇండియా టీ20కు ఎంపికవ్వడంతో.. అతడి అంతర్జాతీయ ప్రస్థానం ప్రారంభమైంది.

suryachitramagazine@gmail.com



# ‘కన్నప్ప’ నుంచి ‘మహదేవ శాస్త్రి’ గ్లింప్స్



డా. మంచు మోహన్ బాబు పుట్టిన రోజు (మార్చ్ 19) సందర్భంగా ‘కన్నప్ప’ నుంచి మహాదేవ శాస్త్రిని పరిచయం చేశారు. ఈ మేరకు మేకర్లు ఓ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మహాదేవ శాస్త్రి పాత్ర కోసం మోహన్ బాబు ఎలా మేకోవర్ అయ్యారు? షూటింగ్ ఎలా జరిగింది? ఆ పాత్ర కోసం పడిన కష్టం ఏంటి? అని తెలియజేసేలా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో సుద్దాల అశోక్ తేజ సాహిత్యం, శంకర్ మహదేవన్ గాత్రం, స్టీఫెన్ దేవస్సీ బాణీ అద్భుతంగా ఉంది. మహదేవ శాస్త్రి ఔనత్యాన్ని తెలియజేసేలా ఈ పాట ఉండబోతోందని అర్థం అవుతోంది. మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప సినిమాను ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్లు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అలాగే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అతి త్వరలోనే కన్నప్ప ట్రైలర్‌ను రిలీజ్ చేసి మరింతగా అంచనాలు పెంచేందుకు చిత్రయూనిట్ రెడీగా ఉంది.

# ఏప్రిల్25న ‘ఎర్రచీర’



బేబీ డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న “ఎర్రచీర – ది బిగినింగ్” చిత్రం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తుండగా, దర్శకుడు సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ అంశాలతో కూడిన ఈ చిత్రం మొదట శివరాత్రి కానుకగా విడుదల కావాల్సి ఉంది. అయితే, సాంకేతిక కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ఇప్పుడు వేసవి సీజన్‌లో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా నిర్మాతలలో ఒకరైన ఎన్ వివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, “ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్, అనేకమంది అఘోరాలతో శివుడిని అత్యద్భుతంగా చూపిస్తూ షూట్ చేసిన సీక్వెన్స్ అద్భుతంగా వచ్చిందని, కుటుంబం అంతా పిల్లలతో సహా చూసి ఆనందించదగ్గ సినిమా అని అన్నారు.

# రామ్‌చరణ్17 సంవత్సరంలో ఫినిష్



గేమ్ ఛేంజర్ తర్వాత రామ్ చరణ్ బుచ్చి బాబు డైరెక్షన్ లో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఉప్పెన తర్వాత బుచ్చి బాబు చేస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. బుచ్చి బాబు చేస్తున్న స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ కథతో గ్లోబల్ స్టార్ రాం చరణ్ ఈసారి మెగా ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇవ్వడం గ్యారెంటీ అని చెబుతున్నారు. ఆర్సీ 16 గా రాబోతున్న ఈ సినిమాలో ఇప్పటికే క్రేజీ కాంబినేషన్స్ ని సెట్ చేసి భారీ ప్లానింగ్ తో వెళ్తున్నాడు బుచ్చి బాబు. అంచనాలు భారీగా ఉన్నాయి. బుచ్చి బాబు చేస్తున్న స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ కథతో గ్లోబల్ స్టార్ రాం చరణ్ ఈసారి మెగా ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇవ్వడం గ్యారెంటీ అని చెబుతున్నారు. ఆర్సీ 16గా రాబోతున్న ఈ సినిమాలో ఇప్పటికే క్రేజీ కాంబినేషన్స్ ని సెట్ చేసి భారీ ప్లానింగ్ తో వెళ్తున్నాడు బుచ్చి బాబు. ఐతే ఆర్సీ 16 తర్వాత ఆర్సీ 17 సినిమా కూడా ఓకే అయిన విషయం తెలిసిందే. సుకుమార్ డైరెక్షన్ లో చరణ్ హీరోగా ఆ సినిమా రాబోతుంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లోనే ఈ సినిమా వస్తుంది. ఐతే బుచ్చి బాబు సినిమా పూర్తి కాగానే ఏమాత్రం ఆలస్యం చేయకుండా సుకుమార్ సినిమా చేయాలని చూస్తున్నాడు రామ్ చరణ్. ఆర్సీ 17 సినిమా విషయంలో సుకుమార్ మాస్టర్ ప్లానే వేసినట్టు తెలుస్తుంది. ఆర్సీ 16 సినిమా నెక్స్ట్ ఇయర్ దాకా పట్టేలా ఉంది. ఈలోగా కంప్లీట్ ప్రీ ప్రొడక్షన్ ని పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నాడు.

అంతేకాదు చరణ్ కి సంబందించిన పోర్షన్స్ కాకుండా మిగతా పార్ట్ ముందే షూట్ చేసేలా చూస్తున్నారు. సో అలా చేయడం వల్ల సినిమాకు ఎక్కువ టైం తీసుకునే ఛాన్స్ ఉండదు. ఆర్సీ 17 సినిమాను కేవలం చరణ్ తో ఒకే ఏడాదిలో పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నాడట సుకుమార్. 2026లో బుచ్చి బాబు సినిమా పూర్తై రిలీజ్ అయితే 2027 ఎండింగ్ కల్లా సుకుమార్ సినిమా కూడా రిలీజ్ చేసే ప్లాన్ చేస్తున్నారు. ఐతే చరణ్ సినిమా పూర్తి చేసి సుకుమార్ పుష్ప 3 సినిమా కూడా చేయాలనే ప్లాన్ లో ఉన్నాడు. మైత్రి నిర్మాత రవి శంకర్ పుష్ప 3 2028 లో ఉంటుందని సరదాగా చెప్పే ఛాన్స్ ఉండదు. ఆయనకు సుకుమార్ సినిమాల ప్లానింగ్ పై క్లారిటీ ఉంది కాబట్టే అలా చెప్పి ఉండొచ్చని అంటున్నారు.

# సమంతకు హనీ బన్నీ అవార్డ్



సమంత ఓవైపు మయోసైటిస్ కి చికిత్స పొందుతూనే, సిటాడెల్ సిరీస్ లో నటించిన సంగతి తెలిసిందే. సిటాడెల్– హనీ బన్నీలో క్లిష్టమైన స్టంట్స్ తో అదరగొట్టేసింది. అయితే ఈ శ్రమ వృధా పోలేదు. సామ్ నటన, యాక్షన్ సీన్స్ కి ప్రజల నుంచి అద్భుత స్పందన వచ్చింది. మాతృకలో ప్రియాంక చోప్రా నటన కంటే, భారతీయ వెర్షన్ రీమేక్ లో సమంత నటనకు ఎక్కువ గుర్తింపు దక్కింది. ఇప్పుడు సిటాడెల్: హనీ బన్నీలో తన నటనకు సమంత రూత్ ప్రభు ఉత్తమ నటిగా ఓటీటీ అవార్డును గెలుచుకుంది. రాజ్ డికె దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో వరుణ్ ధావన్ కూడా ప్రధాన పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. న్యూస్18 షోషా రీల్ అవార్డ్స్ 2025 ఉత్సవాల్లో పాల్గొన్న సమంత ఆనందానికి అవధుల్లేవ్. అవార్డ్ అందుకున్న సమంత కళ్లలో మెరుపులు కనిపించాయి. తన హార్డ్ వర్క్‌కి తగిన గుర్తింపు లభించిందనే ఆనందం తన కళ్లలో కనిపించింది. హీరామండి లో నటించిన మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితీరావ్ కూడా ఉత్తమ నటి అవార్డ్ కోసం పోటీపడ్డారు. కానీ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డ్ సమంతను వరించింది. కిల్లర్ సూప్‌లో నటనకు గాను కొంకణా సేన్ శర్మ కూడా నామినేషన్లలో ఉన్నారు. ప్రైమ్ వీడియో సిరీస్ భారతీయ వెర్షన్ అయిన సిటాడెల్: హనీ బన్నీ సమంతను పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ఆవిష్కరించింది. వెబ్ సిరీస్ లో సామ్ ప్రమాదకరమైన, రహస్య మిషన్‌లో ఏజెంట్‌గా నటించింది. ఆమె భర్తగా వరుణ్ ధావన్ నటించాడు. ఈ ఏడాదంతా సమంత బిజీగా ఉంది. ప్రస్తుతం నిర్మాతగా మా ఇంటి బంగారం చిత్రీకరణపైనా సామ్ దృష్టి సారించింది. రాజ్ డికే నిర్మిస్తున్న రక్త్ బ్రహ్మాండ్‌లోను కీలక పాత్రలో నటిస్తోంది. సినిమా, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రెండింటిలోనూ షోషా రీల్ అవార్డ్స్‌ని అందిస్తున్న సంగతి తెలిసిందే.

## బ్రహ్మానందంపై నిర్మాత ఎస్ కేఎన్ స్పీచ్‌కు ప్రశంసలు

అత్యధిక చిత్రాల్లో నటించి గిన్నీస్ బుక్ లో స్థానం సంపాదించుకున్న హాస్య బ్రహ్మ బ్రహ్మానందం చిరకాలం మనల్ని నవ్విస్తూనే ఉండాలని అన్నారు ప్రముఖ నిర్మాత ఎస్ కేఎన్. మహా కుంభమేళాలో 150 ఏళ్ల వయసున్న సాధువులను



చూశామని, బ్రహ్మానందం కూడా అలా తరతరాలు నవ్వులు పంచాలని ఎస్ కేఎన్ కోరారు. సప్తగిరి లీడ్ రోల్ చేసిన పెళ్లికాని ప్రసాద్ సినిమా ఈవెంట్‌లో అతిథిగా పాల్గొన్నారు ఎస్ కేఎన్. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం గురించి నిర్మాత ఎస్ కేఎన్ ఇచ్చిన స్పీచ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక దిగ్గజ హాస్య నటుడిని గౌరవిస్తూ ఎస్ కేఎన్ మాట్లాడిన మాటలు ప్రేక్షకులను కదిలిస్తున్నాయి. ఎస్ కేఎన్ స్పీచ్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలకు బ్యాక్ బోన్‌గా నిలిచారని చెప్పారు ఎస్ కేఎన్. బ్రహ్మానం దం వీడియో చూడనిదే మాకు రోజు గడవదని, ఆయన తన కామెడీతో మనకు స్ట్రెస్ బస్టర్ అయ్యారని ఎస్ కేఎన్ అన్నారు.

# ‘పెళ్లి కాని ప్రసాద్’తో 100% ఆడియన్స్‌ని నవ్విస్తాం: హీరో సప్తగిరి

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ ‘పెళ్లి కాని ప్రసాద్’. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. హీరో సప్తగిరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. బ్రహ్మానందం మాటలతో నా మనసు బరువెక్కింది. ఇది జీవితంలో మర్చిపోలేని రోజు. గురువుకి పాదాభివందనం. మారుతి అన్న నన్ను వాళ్ళ ఇంట్లో ఒక ఫ్యామిలీ మెంబర్ లాగా చూస్తారు. నా జీవితం మారుతి అన్నతోనే స్టార్ట్ అయింది. ఈ సినిమాకి అండ దండ కొండ లాగా నిలబడటం జీవితంలో మర్చిపోలేను. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన నిర్మాత ఎస్కేన్ గారికి థాంక్యూ. ఈ సినిమాని రిలీజ్ చేస్తున్న హర్షిత్ రెడ్డి గారికి థాంక్యూ. ఎస్వీసిలో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నందుకు వారికి రుణపడి ఉంటాను. దాదాపు ఏడాదిగా ఈ సినిమా కోసం కష్టపడ్డాం. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి చాలా అద్భుతంగా తీశాడు చాలా రోజుల తర్వాత నాకు మంచి కంటెంట్‌తో ఉన్న సినిమాని ఇచ్చాడు. అభిలాష్ చాలా మంచి డైరెక్టర్ అవుతాడు. ఇండస్ట్రీ నుంచి ఈ సినిమా గొప్ప సక్సెస్ అవుతుందనే బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ప్రేక్షక దేవుళ్ళు మా సినిమాని ఆదరించి గొప్ప విజయాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. సినిమా చూసే ప్రతి ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.





క్రితిక కామ్రా

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044